27-2Pg1exHMNWJQE.qxd:27-2Pg1exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital


Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-2-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 27 పేజీలు: 16 వెల: 6.50




**గెలిచేశారు**
జింబాబ్వేపై భారత్ ఘన విజయం
వివరాలు ఆటలో

- తప్పుడు ముద్ర వేసి విచారమా?
- ఉద్దేశపూర్వకంగానే చేశారు..
- రక్తం చిందింది అంటూ 'సుప్రీం' ఆగ్రహం
- వివాదాస్పద పాఠ్యపుస్తకంపై నిషేధం
- విదేశాల్లో, ఆన్‌లైన్‌లో విక్రయించడంపైనా..
- ఎన్‌సిఇఆర్‌టి బాధ్యత వహించాలి..
- మరింత లోతైన విచారణ జరగాలి
- కేసును క్లోజ్ చేయం: ధర్మాసనం
- కేంద్ర ప్రభుత్వం, ఎన్‌సిఇఆర్‌టికి నోటీసులు
- తదుపరి విచారణ మార్చి 11 వాయిదా




## న్యాయవ్యవస్థపై ఎన్‌సిఇఆర్‌టి కుట్ర

5

'ఎన్‌సిఇఆర్‌టి ప్రయోగించిన బుల్లెట్‌తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉంది. మీరు మొత్తం బోధనా సమాజానికి, విద్యార్థులకు న్యాయవ్యవస్థ అవినీతిపరుడని బోధిస్తే ఏ సందేశం వెళ్తుంది. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబోం. న్యాయవ్యవస్థ అధిపతిగా, జవాబుదారీతనం నిర్ధారించడం నా విధి. జవాబుదారీతనం వచ్చే వరకు తాను విచారణ ప్రక్రియను కొనసాగిస్తాం. దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో తాము తెలుసుకోవాలనుకుంటున్నాం'

- జస్టిస్ సూర్యకాంత్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



బాధ్యులను గుర్తించి
**చర్యలు తీసుకుంటాం**
-కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి


# ప్రతి ఎకరాకు నీరు

## తెలుగు తల్లికి జలహారతి

**విజయవాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వటమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులను పూర్తి చేసే అంశంపై త్వరలోనే బ్లూ ప్రింట్ తయారు చేస్తామని శాసనసభలో వెల్లడించారు. సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా పదిసూత్రాలను రూపొందించుకుని నీటి భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నా నీటి భద్రత అత్యంత కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది గోదావరి, మరుసటి ఏడాదిలో కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానికి వచ్చిందని అన్నారు. ప్రకృతిని, నదులు, నీటి వనరులను ఆరాధించే సంస్కృతి ఉన్న నేపథ్యంలో గోదావరి నదికి అఖండ హారతిని, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇచ్చి జలాలను అత్యంత విలువైన వనరులుగా భావించి బాధ్యతగా వ్యవహరిస్తున్నామని సిఎం అన్నారు. ప్రతీ ఏటా గోదావరి నది నుంచి సగటున 3వేల టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని అన్నారు. అందుకే రాష్ట్రంలోని వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలోని నదులను అనుసంధానిస్తే నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలోనూ గంగా కావేరి నదుల అను సంధానం జరగాలన్నది తన బలమైన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గతంలో వాజ్ పేయి ప్రభుత్వంలో గంగా కావేరీ నదుల అనుసంధాన సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయన్నారు. అందుకే రాష్ట్రంలో నదులు అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే**

2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్ల వ్యయం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గడచిన 20 నెలల్లో రూ.20 వేల కోట్లను ఈ రంగానికి వెచ్చించినట్టు తెలిపారు. 738 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువను విస్తరించి కుప్పంలో పరమసముద్రం చెరువు వరకూ నీటిని తీసుకెళ్లామని అన్నారు. మడకశిర వరకూ నీటిని తీసుకెళ్లి ఆ ప్రాంత వాసుల దాహార్తిని తీర్చామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ టిడిపి, కూటమి హయాంలో నిర్మించినవేనని సిఎం స్పష్టం చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నామని అన్నారు. ఆనాడు రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టింది ఎన్టీఆర్ అని సిఎం స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీరిచ్చి, శ్రీశైలంలో 100 టిఎంసిలను రాయలసీమకు తరలించామని, అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ పూర్తి చేసి మార్కాపురం, ప్రకాశం జిల్లా సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సిఎం స్పష్టం చేశారు. 30 ఏళ్లకు ముందు ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని, ఇప్పుడు ఈ ఏడాది జులైలోనే మొదటి దశ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని అన్నారు. ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ.2500 కోట్ల మేర వ్యయం చేయాల్సి ఉందని, బుధవారమే రూ.456 కోట్ల వ్యయంతో ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేసినట్టు వివరించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ చోరీ >>2



సాగునీటి ప్రాజెక్టులపై త్వరలో బ్లూప్రింట్
మే 15కే నారుమళ్లకు నీళ్లిచ్చేలా ప్రణాళిక
నీటి భద్రతపై ప్రభుత్వానిది దీర్ఘకాలిక విజన్
సాగునీటి రంగంపై చర్చ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
వెలిగొండకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి గత పాలకుల క్రెడిట్ చోరీ అంటూ విమర్శ

## 3 బిల్లులు ఆమోదం

అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై విస్తృత చర్చ
మండలిలో వైసిపి, అధికార సభ్యుల మధ్య మాటల యుద్ధం
ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై దాడికి విపక్ష సభ్యుల యత్నం
ఉభయసభలు నేటికి వాయిదా
వివరాలు లోపలి పేజీల్లో

## నిత్యావసరాల్లో కల్తీ చేస్తే కఠిన చర్యలు

నిరంతర నిఘా పెట్టండి, నిత్యం తనిఖీలు చేయండి
అధికారులకు సీఎం ఆదేశం
రాజమండ్రి పాల కల్తీ, శ్రీకాకుళంలో డయేరియాపై ఉన్నత సమీక్ష

**విజయవాడ, ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు నిత్యం వినియోగించే ఆహార పదార్థాలపై కల్తీ నియంత్రణ అధికారులు దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.కాలం చెల్లిన పాలు, సంబంధిత ఉత్పత్తులపై నిరంతర నిఘా అవసరమన్నారు.శ్రీకాకుళం పట్టణంలో నీటి కలుషితం కారణంగా ప్రబలిన డయేరియా, రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా పలువురు చనిపోయిన ఘటనలపై సీఎం చంద్రబాబు వర్చువల్ సమీక్ష చేశారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ సమీక్షలో మంత్రులు పి.నారాయణ, డాక్టర్ నిమ్మల రామానాయుడు ,మున్సిపల్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. రెండు ఘటనల్లో బాధితులకు అందుతున్న వైద్య సాయంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన ఘటనల్లో బాధ్యులపై కఠిన చర్యలకు ఆదేశం సీఎం ఆదేశించారు. రెండు ఘటనలకు దారి తీసిన పరిస్థితులపై కారణాలను విశ్లేషించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఘటన జరిగాక స్పందించడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదని, ముందస్తు పర్యవేక్షణ, అప్రమత్తత ద్వారా ఈ తరహా ఘటనలు జరగకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల్లోని జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడితే నివారించవచ్చని సీఎం అన్నారు. ప్రతి ప్రభుత్వ విభాగంలో కింది స్థాయి యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసేందుకు, ఆయా విభాగాల్లో పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ఒక్కో సందర్భంలో ఒక్కో శాఖపై ఆకస్మిక తనిఖీకి వెళ్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. కిందిస్థాయి అధికారులతో పాటు సంబంధిత శాఖల్లో జవాబుదారీ తనం పెరుగుతుందని...అప్పుడు ఇలాంటి ఘటనలు నివారించవచ్చని సీఎం స్పష్టం చేశారు. కలెక్టర్లు అంటే నిత్యం ప్రజల్లో ఉండాలని...అప్పుడే అనుకున్న మార్పు రాష్ట్ర స్థాయిలో చూపించగలమని సీఎం పేర్కొన్నారు. శ్రీకాకుళంలో తాగునీరు కలుషితం అయిన ఘటనలో ముందస్తు పర్యవేక్షణ, తనిఖీలు జరిగి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని సీఎం >>2



గురువారం పుష్కరాలపై మంత్రి ఉపసంఘం సమీక్షిస్తున్న దృశ్యం

మహా కుంభ మేళా తరహాలో
## గోదావరి పుష్కరాలు

అన్ని శాఖల సమన్వయంతో పనులు చేయాలి
నోడల్ అధికారులుగా జాయింట్ కలెక్టర్లు
ఇన్‌ఛార్జి మంత్రులు సమీక్షలు నిర్వహించాలి
సిఎం సమావేశానికి సర్వం సిద్ధం చేయాలి
మంత్రివర్గ ఉపసంఘం భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయం 5వ భవనంలోని సమావేశ మందిరంలో దేవాదాయ శాఖమంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అధ్యక్షతన 2027 గోదావరి పుష్కరాలపై గురువారం మంత్రి వర్గ ఉప సంఘం భేటీ అయింది. సబ్ కమిటీ భేటీలో ప్రధానంగా 5 అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ముందుగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఆయా జిల్లా కలెక్టర్లు, శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల >>2

# త్వరలో భారత్- ఇజ్రాయెల్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

అణు ఇంధనం, అంతరిక్ష రంగాల్లోనూ సహకారం,
సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తిపై కలిసి సాగుతాం
ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టీకరణ
జెరూసలెంలో నెతన్యాహుతో ద్వైపాక్షిక చర్చలు
భారతదేశ యుపిఐ వినియోగంపై ఒప్పందం
క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ భాగస్వామ్యం
రక్షణ నుంచి అంతరిక్షం వరకు మన బంధం చెక్కుచెదరనిది అని వ్యాఖ్య
ప్రపంచానికి మేలు చేసే గొప్ప శక్తులుగాభారత్- ఇజ్రాయెల్ : ప్రధాని మోడీ
ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్‌తో భేటీ, భారత పర్యటనకు రావాలని ఆహ్వానం



## ఇన్‌స్టాలో మోడీ క్రేజ్

5లో
10 కోట్లు దాటిన ఫాలోయర్లు
తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డు



నెల్లూరు మేయర్‌గా
## సుజాత

ఏకగ్రీవంగా ఎన్నిక
తెలుగుదేశం కైవసం

**నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలులో రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురువారం ప్రెసైడింగ్ ఆఫీసర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన మేయర్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశం ఉదయం 11గంటలకు ప్రారంభం కాగా డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ 53వ డివిజన్ కార్పోరేటర్ దేవరకొండ సుజాత పేరును ప్రతిపాదించగా 25వ డివిజన్ కార్పోరేటర్ బద్దెపూడి >>2



'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

లైంగిక నేరాల నివారణే లక్ష్యం
## 'ఆపరేషన్ చిన్నారి తల్లి'

60 రోజుల్లో చార్జిషీట్
కేసుల విచారణపై ప్రత్యేక పర్యవేక్షణ
డిజిపి హరీష్‌కుమార్ గుప్తా వెల్లడి



మద్యం కుంభకోణం కేసు
## అవినాష్ రెడ్డి లొంగుబాటు

విజయవాడ సిట్ కార్యాలయంలో సుదీర్ఘ విచారణ
ఆసుపత్రిలో వైద్య చికిత్సలు
కోర్టుకు తరలింపు
రిమాండ్

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాష్ రెడ్డి సిట్ ఎదుట లొంగిపోయారు. విజయవాడలోని సిట్ కార్యాలయానికి ఆయన తన న్యాయవాదితో కలిసి వచ్చారు. గతంలో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో ముప్పిడి అవినాష్ రెడ్డి పరారీలో ఉన్నారు. ఇటీవల అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం వెంటనే దర్యాప్తు అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో అవినాష్ రెడ్డి ఇవాళ సిట్ ఎదుట లొంగిపోయారు. మద్యం కుంభకోణం కేసులో ఆయన ఏ7గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో నిందితుడు, విదేశాల్లో దాక్కున్న ముప్పిడి అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడానికి ఇటీవల >>2



జారీ చేసిన గుంటూరు కోర్టు
పాట్నాలోనే ఎపి పోలీసులు మకాం
ట్రాన్సిట్ పిటిషన్‌ను తిరస్కరించిన పాట్నా కోర్టు

రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు
## సునీల్ నాయక్‌పై నాన్‌బెయిలబుల్ వారంట్

**గుంటూరు .ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయ, పోలీస్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించిన రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసు సరికొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌కు సంబంధించి గుంటూరు న్యాయస్థానం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా విచారణకు గైర్హాజరవుతున్న సునీల్ నాయక్‌పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం బీహార్‌లో ఐజీగా విధులు నిర్వర్తిస్తున్న నాయక్‌ను తీసుకొచ్చేందుకు ఏపీ పోలీసులు ఇప్పటికే పాట్నాలో పాగావేశారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ >>2

# ప్రతి ఎకరాకు నీరు

>> చేసే ప్రయత్నం గత పాలకులు చేశారని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కుప్పంలోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో నీళ్ల పోశారని అన్నారు. ఉత్త రాంధ్ర ప్రాజెక్టులపైనా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని సిఎం ఆక్షేపించారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టు లన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి, డయాఫ్రాం వాల్‌ను గోదాట్లో కలిపేశారని సిఎం వ్యాఖ్యానించారు. మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టించి పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని ఎగువ భూములకు నీరందేలా చర్యలు చేపడతామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు**

రాష్ట్రంలోని అన్ని చిన్నా పెద్ద రిజర్వాయర్లలో 1312 టిఎంసిల మేర నిల్వ చేసుకునే అవకాశం ఉందని, ప్రస్తుతం 793 టిఎంసిల మేర నీటితో రిజర్వాయర్లు కళకళ లాడుతున్నాయని సిఎం చంద్ర బాబు అన్నారు. అందుకే పంట సీజన్‌ను ముందుకు జరిపేలా మే 15 నాటికే నారుమళ్లకు నీరు ఇచ్చేలా ప్రణాళిక చేస్తున్నామన్నారు. దీనికి అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులంతా రైతులను చైతన్యవంతులను చేయాలని స్పష్టం చేశారు. 16 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్‌తో దేశంలోనే అగ్రస్థానంలో ఎపి ఉందని ముఖ్యమంత్రి వివరించారు. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ వివిధ కార్యక్రమాలను రైతులతో కూడిన నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నామని సిఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పెంపునకు కూడా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని.. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున 7.3 మీటర్ల లోతున భూగర్భజలాలు ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జల సంరక్షణా చర్యల కారణంగా సగటున 6 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయన్నారు. తద్వారా చాలా ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా విద్యుత్ వినియోగం కూడా తగ్గిందని, రూ 91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యిందని వివరించారు. నదులు పారే చివరి రాష్ట్రంగా ఎపికి ఉండే నీటి భద్రత మరే రాష్ట్రానికీ లేదన్నారు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, తిరుమలలో 89శాతం మేర పచ్చదనం ఉందన్నారు.

**పోలవరం-నల్లమల సాగర్ లింకు రెండు రాష్ట్రాలకూ లాభమే**

పోలవరం - నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని, పొరుగు రాష్ట్రం దీనిపై అభ్యంతరాలను తెలియచే యాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శాసనసభలో వ్యాఖ్యానించారు. గోదావరి నుంచి వృధాగా సముద్రం లోకి వెళ్లే వరద జలాలను మాత్రమే తరలించేలా ఈ ప్రాజెక్టు చేపట్టామని అన్నారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా, దీనికి తాము ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుతో రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందన్నారు. గత పాలనలో గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోతే వాటిని పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని, పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయినా దానిని గుర్తించలేని పరిస్థితి సిఎం ఎద్దేవా చేశారు. తాను చేయని తప్పుకు అరెస్టు చేసిన తనను 53 రోజుల పాటు జైల్లో పెట్టారని సిఎం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. నీటి భద్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకువస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికీ సాగునీరు, పరిశ్రమలకు నీరు ఇచ్చేలా సంకల్పంతో పనిచేస్తున్నామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సునీల్ నాయక్‌పై నాన్‌బెయిలబుల్ వారంట్

>> రఘురామను అరెస్ట్ చేసిన సమయంలో, కస్టడీలో ఆయనపై అమానుషంగా భౌతిక దాడి జరిగిందన్న ఆరోపణలపై నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా పోలీసులు నిన్న కోర్టులో వారెంట్ పిటిషన్ దాఖలు చేయగా, నిందితుడి సహాయ నిరాకరణను పరిగణనలోకి తీసుకున్న కోర్టు తక్షణమే అరెస్ట్ వారెంట్‌కు పచ్చజెండా ఊపింది. అయితే, బీహార్‌లో సునీల్ నాయక్‌పై అరెస్ట్ ప్రక్రియ ఉత్కంఠకు దారితీస్తోంది. ఇప్పటికే ఏపీ పోలీసు బృందం పాట్నాలో ఆయనను అదుపులోకి తీసుకుని, ఏపీకి తీసుకొచ్చేందుకు అక్కడి కోర్టులో ట్రాన్సిట్ పిటిషన్ వేయగా ఆ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. అంతేకాదు, నెల రోజుల పాటు ఆయనపై ఎలాంటి చర్యలు కూడా తీసుకోవద్దని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన ఎవరికీ అందుబాటులో లేకుండా ఉన్నట్టు సమాచారం. తాజాగా గుంటూరు కోర్టు సునీల్ నాయక్‌పై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీచేసిన నేపథ్యంలో, ఏపీ పోలీసులు మరింత పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు. ఆ ఐపీఎస్ అధి కారిని పట్టుకునేందుకుబీహార్‌పోలీస్‌యంత్రాంగం సహకారం కోరుతూ, వీలైనంత త్వరగా ఆయనను గుంటూరుకోర్టులో ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు.

# సిట్ ఎదుట అవినాష్‌రెడ్డి లొంగుబాటు

>> సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆయన వచ్చి దర్యాప్తు అధికారి ముందు లొంగిపోవాలని ఆదేశించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరించింది. మద్యం కుంభకోణంలో ఏ7గా ఉన్న తనకు ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ ఏపీ హైకోర్టు జనవరి 29న ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన వేసిన పిటిషన్‌పై విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిల నేతృతంలోని ధర్మాసనం ఈ మేరకు ఆదేశించింది. ఈ కేసులో తొలుత పిటిషనర్ అవినాష్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు.

ఈ కేసులో ఇప్పటికే పిటిషనర్ సోదరుడు జైల్లో ఉన్నారని, ఛార్జిషీట్ కూడా దాఖలైందని, విదేశాల నుంచి తిరిగి రావాలని నిర్దేశిస్తూ ఎల్వోసీ కూడా జారీ చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ అవినాష్‌రెడ్డి విదేశాలకు ఎప్పుడు వెళ్లారని ప్రశ్నించారు. 2025 ఫిబ్రవరిలో వెళ్లారని, ఛార్జిషీట్ జులై 19న దాఖలు చేశారని సిద్ధార్థ దవే చెప్పారు. 2024 ఆగస్టు నుంచి 2025 జనవరి వరకూ ఆయన దర్యాప్తునకు సహకరించారని పేర్కొన్నారు. సీజేఐ సూర్యకాంత్ స్పందిస్తూ దాదాపు ఏడాది నుంచి పరారీలో ఉన్నారు కదా? విదేశాలకు వెళ్లడానికి మీకు ఏ కోర్టు అనుమతి ఇచ్చింది? ఇప్పుడు ఏ దేశంలో ఉన్నార్థు అని ప్రశ్నించారు. పిటిషనర్ విదేశాలకు వెళ్లేటప్పటికి నిందితుడిగా లేడని, ఆయన్ను 2025 ఏప్రిల్ 22న నిందితుడిగా చేర్చారని, ప్రస్తుతం ఆయన శ్రీలంకలో ఉన్నారని దవే వెల్లడించారు. అవినాష్‌రెడ్డి కస్టోడియల్ విచారణ అవసరమన్న కారణంతో హైకోర్టు ముందస్తు బెయిల్‌కు నిరాకరించిందని, అయితే ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైనందున కస్టోడియల్ విచారణ అవసరం లేదని దవే పేర్కొన్నారు. సీజేఐ స్పందిస్తూ అవినాష్‌రెడ్డి ఇలా చట్టాన్ని ఏమార్చడానికి ప్రయత్నించినప్పుడు మేమెందుకు రక్షణ కల్పించాలి? మీ సోదరుడు ఇప్పటికే అరెస్టయిన సంగతి మీకు తెలుసు. మిమ్మల్ని కూడా నిందితుడిగా చేరుస్తారని తెలిసిన వెంటనే పారిపోయార్థు అని పేర్కొన్నారు. సిద్ధార్థ దవే స్పందిస్తూ పిటిషనర్ 26వ తేదీన విదేశాల నుంచి రావడానికి సిద్ధంగా ఉన్నారని, అందువల్ల దర్యాప్తు అధికారులు ఎల్‌ఓసీని స్తంభింపజేయాలని కోరారు. అందుకు సీజేఐ నిరాకరించారు.ఎయిర్‌పోర్టులో మీకు రెడ్ కార్పెట్ పరవడం కుదరదు, వెంటనే లొంగిపోండి అని తేల్చిచెప్పారు. పిటిషనర్‌కు లొంగిపోయేంత అవకాశం ఉండదని, ఎయిర్‌పోర్టులోనే అరెస్ట్ చేస్తారని ఆయన న్యాయవాది అన్నారు. ´అరెస్ట్ చేయనివ్వండి్థ అని సీజేఐ స్పష్టం చేశారు. పిటిషనర్ వచ్చి కోర్టు ముందు లొంగిపోతారని న్యాయవాది కోరినా సీజేఐ తిరస్కరించారు. అతనికి అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించడం లేదని స్పష్టం చేశారు. అవినాష్‌రెడ్డి భారత్‌కు తిరిగి వచ్చిన వెంటనే దర్యాప్తు అధికారి ముందు లొంగిపోవాలని ఆదేశించారు. ఆ తర్వాత అతని రెగ్యులర్/ మధ్యంతర బెయిల్‌ను చట్టప్రకారం పరిశీలిస్తామని స్పష్టం చేశారు. కేసు తదుపరి విచారణను మార్చి 12కు వాయిదా వేశారు. ఈ క్రమంలోనే మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాష్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ ఎదుట లొంగిపోయారు.

# మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

>> సలహాలు, సూచనలు తదితర అంశాలపై చర్చ నిర్వహించి నిర్ణయాలు తీసుకున్నారు. మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని మంత్రుల బృందం నిర్ణయం తీసుకున్నారు. పుష్కరాలకు ఈ సారి 10 కోట్లకు మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేశారు.

2027 జూన్ 26 నుండి జులై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలు 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 4516 మీటర్ల మేర 373 స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తూర్పు గోదావరిలో 102, పశ్చిమ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 మొత్తంగా 369 స్నాన ఘట్టాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఎపిలో మొదటి గోదావరి పుష్కర స్నాన ఘట్టం పోలవరం జిల్లాలోని గుండాల కాగా చివరిది కోనసీమ జిల్లాలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడ జిల్లాలో గోవలంక ఘాట్, పశ్చిమ గోదావరిలో నర్సాపురం ఘాట్ అని మంత్రులు తెలిపారు. పుష్కరాల ప్రధాన రోజుల్లో(తొలి, వీకెండ్, అమావాస్య) దాదాపు కోటి మంది భక్తులు వస్తారని అంచనా. పవిత్ర స్నానం రోజు 2.25 కోట్లు వస్తారని అంచనా వేశారు. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ ప్రక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని నిర్ణయంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులు రెండు, మూడు రోజులు అక్కడే ఉండేలా టెంట్ సిటీలు, హోమ్ స్టేల ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకున్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు పనులు, ఖర్చుల అంచనాలు సిద్ధం చేశామన్నారు.

మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు నిర్వహించే ఆరు జిల్లాల్లో కేవలం 3 జిల్లాలోనే 9.60 కోట్ల మంది వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందుకు తగినవిధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజమండ్రి, కొవ్వూరు ఘాట్లకు భక్తులు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని అంచనా ఉందన్నారు. తదుపరి పుష్కరాల సమీక్షను రాజమహేంద్రవరం కేంద్రంగా ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. భక్తులు పుష్కర ఘాట్‌ల వద్దకు చేరుకోవడానికి రోడ్లకు మరమత్తులు చేయడం, అవసరమైన చోట వెడల్పు చేయడం చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఆరు జిల్లాల్లోని జేసీలు నోడల్ అధికారులుగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పుష్కర ఏర్పాట్ల వివరాలను ముఖ్యమంత్రితో సమావేశానికి ముందే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో దైవదర్శనాలు చేసుకుంటారని, అందుకనే 391 ఆలయాల్లో మైనర్ రిపేర్లుతో పాటు 43 ఆలయాలను రెనోవేషన్ చేయనున్నామని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి తెలిపారు.

మంత్రి నారాయణ మాట్లాడుతూ తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పట్టణాలు, నగరాల బ్యూటిఫికేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పుష్కర ఘాట్లను హడావుడిగా తక్కువ సమయంలో చేయడం వల్ల వాటి నాణ్యత లోపిస్తుందని, కావున ఈసారి తగిన సమయం ఉన్నందున ముందుగానే ఘాట్‌ల మరమత్తులు, కొత్త నిర్మాణాలు చేయడతామని చెప్పారు. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మట్లాడుతూ 3000 కి. మీ ల రహదారులు నిర్మించాలంటే ఇప్పటి నుండే పనులు మొదలు పెట్టాల్సి ఉంటుందన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లకు బడ్జెట్‌లో రూ. 60కోట్లు కేటాయించామన్నారు. తూర్పు గోదావరిలో విజ్జేశ్వరం నుండి పశ్చిమ గోదావరిలోని సిద్ధాంతం వరకు ఉన్న రోడ్డును బాగు చేయాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పుష్కరాలకు వచ్చే బస్సు రూట్లు, ట్రాఫిక్‌కు అంతరాయము కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలు జరిగే ప్రాంతాల్లో 4800 రూమ్‌లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, ఏ ఘాట్‌లో స్నానం చేసినా ఒకటే పుణ్య ఫలం వస్తుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుతో ఈ అంశంపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.జూన్ లో గోదావరి పుష్కరాల కర్టెన్ రైజర్ ప్రోగ్రాం భారీ ఎత్తున రాజమహేంద్రవరంలో నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈసమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనగా, పుష్కరాలు జరిగే 6 జిల్లాల కలెక్టర్లు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ చిన్నారి తల్లి'

**విజయవాడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చిన్నారులపై లైంగిక దాడుల నివారణకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "ఆపరేషన్ చిన్నారి తల్లి" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. గురువారం డిజిపి కార్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను డిజిపి ఆవిష్కరించారు. 'సురక్షిత బాల్యంతోనే సుస్థిర అభివృద్ధి' ట్యాగ్ లైన్‌తో చిన్నారి - తల్లి కార్యక్రమం. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చిన్నారులు, మహిళలపై తరచూ లైంగిక నేరాలకు పాల్పడే నేరస్తులు, మాదకద్రవ్యాల బానిసలు, అనుమానాస్పదంగా సంచరించే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు హానికరమైన ప్రదేశాలలో నివసించే బాలికలను గుర్తించి.. వారి తల్లులను అనుమానాస్పద వ్యక్తులు పట్ల అప్రమత్తం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని డిజిపి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోక్సో కేసుల్లో నిందితుల అరెస్టుల్లో జీరో పెండెన్సీ సాధించడం, గత ఐదేళ్లుగా మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న నేరగాళ్లపై 'సెక్సువల్ అఫెండర్స్ షీట్స్' (ఎస్ఓఎస్) తెరవడం, పాఠశాలలు, అంగన్‌వాడీలు, హాస్టళ్లలో 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్'లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరగుతుందన్నారు. చిన్నారులు, మహిళలపై లైంగిక నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, రాత్రి గస్తీ నిర్వహించడం ద్వారా లైంగిక నేరాల అదుపునకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. చిన్నారులపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై నిర్ణీత వ్యవధిలో దర్యాప్తును పూర్తి చేసి, 60 రోజుల్లో చార్జిషీట్లు దాఖలు, స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతాన్ని పెంచేందుకు, వేగవంతంగా అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. డిజిపి నేతృత్వంలో ఐజి బి.రాజకుమారి పర్యవేక్షణలో తాడేపల్లిలో నూతన మహిళా, శిశు భద్రత కార్యాలయం ఈ కార్యక్రమ అమలును పర్యవేక్షిస్తుంది. రాష్ట్రంలోని పోలీసు కమిషనరేట్లు, జిల్లా ఎస్పీలు 48 గంటల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిందిగా డిజిపి ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 'స్పీడ్ ట్రయల్ మానిటరింగ్' కార్యక్రమం ద్వారా చిన్నారులపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు పాల్పడిన నిందితులకు కఠిన శిక్షలు అమలు, లైంగిక నేరాలను నివారించి, నేరస్తులకు కఠిన శిక్షలు పడే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడిందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజి (శాంతి భద్రతలు) ఎన్. మదుసూదన రెడ్డి, ఐజి బి. రాజకుమారి (ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్), ఎస్పీ శ్రీదేవిరావు, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యారోగ్య శాఖ పై వర్చువల్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

# నిత్యావసరాల్లో కల్తీ చేస్తే కఠిన చర్యలు

>> అభిప్రాయపడ్డారు. సీఎంతో సమీక్ష సందర్భంగా శ్రీకాకుళం జిల్లా, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖ అధికారులు రెండు ఘటనల్లోని ప్రస్తుత పరిస్థితులను వివరించారు. డయేరియా ఘటనపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..˝ఇప్పటి వరకూ 129 డయేరియా కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం 107 మందికి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నాం. ఆరోగ్యం మెరుగువ్వటంతో 20 మందిని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. డయేరియా పరిస్థితిని ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. పైపుల ద్వారా జరుగుతున్న నీటి సరఫరాను నిలుపుదల చేసి ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నాం. నాలుగు ఇంజనీరింగ్ బృందాలు వివిధ ప్రాంతాల్లో 40 లీకులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. 150 మంది సిబ్బంది, 7 జేసీబీలు, 2 బాబ్ కాట్ యంత్రాలు, 10 ట్రాక్టర్ల సాయంతో పారిశుధ్య నిర్వహణ చేపట్టాం. ఇవాళ రాత్రిలోగా విశాఖ నుంచి మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను శ్రీకాకుళానికి తరలిస్తున్నాం. ప్రభావిత ప్రాంతాల్లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నాం. పారామెడిక్స్‌ను అందుబాటులో ఉంచాం. రిమ్స్, కిమ్స్, శ్రీకాకుళం జెమ్స్‌లో ప్రత్యేక వార్డుల ద్వారా డయేరియా రోగులకు చికిత్స అందిస్తున్నాం. నెఫ్రాలజీ నిపుణులు, ఇతర వైద్య నిపుణులను కూడా ఈ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచాం. డయేరియా వ్యాప్తికి కారణం ఏమిటన్న దానిపై విచారణ చేస్తున్నాం. డోర్ టూ డోర్ సర్వే చేసి శానిటేషన్ కిట్‌ను అందజేస్తున్నాం. స్థానికులు వాటర్ ట్యాంకులు క్లీన్ చేయకపోవడం, పైప్ లైన్ల డ్రైన్లు క్రాస్ అవ్వడంతో పాటు వాటర్ ప్రెజర్ లేదని మోటార్లు పెట్టి నీటిని తీసుకోవడం వల్ల కలుషిత నీరు ఇళ్లకు చేరిందని" అధికారులు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కల్తీ పాల ఘటన, బాధితులకు అందుతోన్న వైద్య సాయంపై సీఎంకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వివరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.ఈ నెల 22 తేదీ జరిగిన కల్తీ పాల ఘటన వెలుగులోకి వచ్చింది. 20 మంది కల్తీ పాల కారణంగా అనారోగ్యం పాలయ్యారు. ఈ వ్యవహారంలో ఐదుగురు మృతి చెందారు. 15 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కల్తీ పాల సరఫరా జరిగిన చౌడేశ్వరీ నగర్, స్వరూప్ నగర్‌లో 9 వైద్య బృందాలను నియమించాం. 110 ఇళ్లను సందర్శించి 315 మంది నుంచి రక్త నమూనాలు కూడా సేకరించి విశ్లేషిస్తున్నాం. కల్తీ పాలను సేవించిన 957 మందిని ప్రతీ రోజూ పరీక్షిస్తున్నాం. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందించాం. ఈ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ వైద్య బృందాలను కూడా అందుబాటలో ఉంచాం. ఈ ఘటనలో నిందితుడైన పాల సరఫరాదారు అడ్డాల గణేశ్వరరావుపై క్రిమినల్ కేసు నమోదు చేసి కస్టడీకి తీసుకుని విచారణ చేస్తున్నాం. అసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో 8 మంది పరిస్థితి ఇప్పటికీ క్రిటికల్‌గా ఉందని...ఇతర ప్రాంతల నుంచి వైద్య పరికరాలు తెప్పించి, నిపుణులైన డాక్టర్లను తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నాం. మిగిలిన ప్రాణాలు కాపాడేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నాం" అని వివరించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా తనిఖీ చేస్తున్నారని అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు నారా యణ, కొండపల్లి శ్రీనివాస్, నిమ్మల రామానాయుడుతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. జిల్లా నుంచి ఆన్ లైన్ విధానంలో రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, శ్రీకాకుళం, రాజమండ్రి ఎమ్మెల్యేలతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

# సోషల్‌మీడియా వేదికలు కంటెంట్ సృష్టికర్తతో రాబడులు పంచుకోవాల్సిందే..

## కేంద్ర సమాచార మంత్రి అశ్వినివైష్ణవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమ ఆదాయాన్ని కంటెంట్ సృష్టించేవారితో న్యాయబద్ధంగా పంచుకోవాల్సిందేనని కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. జర్నలిస్టులు, సంప్రదాయ మీడియా సంస్థలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, విద్యావేత్తలు, పరిశోధకులు ఇలా ఎవరైనా సరే, కంటెంట్ సృష్టిస్తే వారికి ఆదాయంలో సరైన వాటా దక్కాల్సిందేనని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇతరులు అప్‌లోడ్ చేసే కంటెంట్ ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతున్నాయని, అందుకే కంటెంట్ సృష్టికర్తలకు కూడా వారి సరైన వాటా దక్కాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లోని కంటెంట్ క్రియేటర్ల నుంచి మొదలుకొని, తమ పరిశోధనలను పంచుకునే ప్రొఫెసర్ల వరకు అందరికీ ఈ న్యాయం జరగాలన్నారు. ఆదాయ పంపిణీలో న్యాయబద్ధతను తీసుకురావడం ద్వారా దేశంలో డిజిటల్ కంటెంట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల జవాబుదారీతనం, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తున్న తరుణంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గతేడాది ఐటీ రూల్స్ 2021కి కీలక సవరణలు ప్రతిపాదించింది. పెరిగిపోతున్న డీప్‌ఫేక్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా సృష్టించిన తప్పుడు సమాచారాన్ని అరికట్టడమే ఈ సవరణల లక్ష్యం. ఈ ముసాయిదా నిబంధనల ప్రకారం ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ వంటి పెద్ద సోషల్ మీడియా సంస్థలు (50 లక్షలకు పైగా వినియోగదారులు ఉన్నవి) ఏఐ ఆధారిత కంటెంట్‌ను స్పష్టంగా లేబుల్ చేయాలి. వీడియోలు లేదా చిత్రాలైతే కనీసం 10 శాతం డిస్‌ప్లేను, ఆడియో అయితే మొదటి 10 శాతం వ్యవధిని ఈ లేబుల్ కవర్ చేయాలి. ఈ కంటెంట్‌కు శాశ్వత మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్ జోడించాలని, దానిని మార్చడానికి లేదా తొలగించడానికి వీల్లేదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ ఏదైనా ప్లాట్‌ఫామ్ ఉద్దేశపూర్వకంగా లేబుల్ లేని ఏఐ కంటెంట్‌ను అనుమతిస్తే, అది ఐటీ చట్టం ప్రకారం తగిన శ్రద్ధ పాటించడంలో విఫలమైనట్లు పరిగణించబడుతుంది.

# చొరబాటుదారుల్ని దేశం నుంచి తొలగిస్తాం..

## బీహార్ నుంచే ప్రారంభిస్తామన్న అమిత్ షా



**పాట్నా, ఫిబ్రవరి 26:** చొరబాటుదారుల నుంచి విముక్తి అంటే కేవలం ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించడమే కాదని భారత నేల నుంచి ప్రతి ఒక్క చొరబాటుదారుడిని తొలగించే కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్రం నిశ్చయించుకుందని కేంద్రహోంమంత్రి అమిత్‌షా అన్నారు. బీహార్‌లోని సీమాంచల్‌లో అమిత్ షా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో సీమాంచల్ నుంచే చొరబాటుదారులను ఏరివేస్తామని వెల్లడించారు. ఈ రోజు భారత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి. వీర్ సావర్కర్ స్వాతంత్ర్య పోరాటంలో అసమాన యోధుడు మాత్రమే కాదు. అపారమైన శక్తిని ప్రదర్శించిన నిర్భయ దేశభక్తుడు కూడా. తన సాహిత్యం ద్వారా దేశవ్యాప్తంగా దేశభక్తిని రగిలించారు. ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే నాయకుడు. అంటరానితనాన్ని నిర్మూలించినా, భాషల శుద్ధి చేసినా, స్వచ్ఛమైన జాతీయవాద దృక్పథమైనా వీర్ సావర్కరే వీటన్నింటికీ అపారమైన కృషి చేశారు. తన మరణం వరకు అలాగే కొనసాగారు. ఈ రోజు మొత్తం దేశం తరఫున మన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్‌కు నివాళులు అర్పిస్తున్నాను అని అమిత్ పేర్కొన్నారు.

# నెల్లూరు మేయర్‌గా సుజాత

>> నరసింహగిరి మేయర్‌ను బలపరిచారు. ఇతర నామినేషన్‌లు రానందున ప్రెసైడింగ్ ఆఫీసర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు 53వడివిజన్ కార్పోరేటర్‌ను మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ప్రెసైడింగ్ ఆఫీసర్ నూతనంగా ఎన్నికైన మేయర్ దేవరకొండ సుజాతకు ఎన్నిక పత్రం అందజేశారు. మాజీ మేయర్ స్రవంతి ప్రత్యేక సమావేశంకు హాజరుకాగా వైఎస్ఆర్ కార్పోరేటర్లు మేయర్ ఎన్నిక సమావేశంలో పాల్గొనలేదు. అనంతరం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటి మేయర్‌లు, కమిషనర్ వైఒ.నందన్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు,కార్పోరేటర్లు ఎన్నికైన మేయర్ దేవరకొండ సుజాతను అభినందించారు.

## వారం - వర్జ్యం

27-02-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
ఏకాదశి రా.10.34
ఆరుద్ర ఉ.10.49
వర్జ్యం : రా.10.12-11.43
దు.ఉ.8.49-9.36, మ.12.45-1.32
శుభసమయం:ఉ.5.00-6.00,సా.6.00-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీరు చేయని పొరపాటుకు మిమ్ములను దోషులుగా నిర్ణయించే విషయములో తగు జాగ్రత్తలను పాటించండి.

**వృషభం:**ఆధ్యాత్మిక కార్యక్రమములకు, శుభకార్యములకు, ధనమును బాగా ఖర్చు చేస్తారు. బదిలీలు. వాహన సౌలభ్యం.

**మిథునం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన భాషలను అభ్యసించే ప్రయత్నాలు చేస్తారు. వస్త్రలాభం.

**కర్కాటకం:**వృత్తి యందు బాధ్యతలు పెరగటంతో సమయమునకు విశ్రాంతిని తీసుకోలేరు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:**వివాదాస్పద వ్యవహారములు పరిష్కారమౌతాయి. టెండర్స్ అతి కష్టము మీద మీకు అనుకూలముగా వస్తాయి.

**కన్య :**పెట్టుబడి పెట్టినవారికి ఏకకాలంలో భాగములను ఇవ్వవలసివస్తుంది. అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** వ్యాపారములో అధునాతన సాంప్రదాయములను సంస్కరణలను ప్రవేశపెడతారు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు.

**వృశ్చికం:** సమన్యాయంతో వ్యవహరిస్తారు. హక్కుల కోసం పోటీపడతారు. మనోధైర్యం కలిగి ఉంటారు.వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** చిన్ననాటి స్నేహితులను, తండ్రి సమకాలికులను కలుసుకొనుట జరుగు తుంది. కొన్ని జ్ఞాపకములు మనోవ్యథకు దారితీస్తాయి.

**మకరం:** అవకాశము ఉండి సమాచారము అందని లోపమువలన ఆత్మీయులకు సాయపడలేనందుకు విచారిస్తారు.

**కుంభం:**సహోదర వర్గముతో ఏకత్వమును సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. విహారయాత్రలు.

**మీనం:** ముఖ్యమైన కార్యక్రమముల చర్చలు, అమలు చేయు పనులు వాయిదా పడుతాయి.శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# ట్రంప్ బెదిరింపులతోనే అమెరికాతో ట్రేడ్ డీల్

## కేరళంలోని కన్నూర్‌లో రాహుల్‌గాంధీ

**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** ట్రంప్ బెదిరింపులతోనే అమెరికాతో ప్రధాని మోడీ వాణిజ్య ఒప్పందం చేసుకున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. కేరళంలోని కన్నూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. అమెరికన్ రైతులు భారతదేశంలో సోయాబీన్, మొక్కజొన్న, పండ్లను అమ్మడానికి అనుమతించడం ఏ భారతీయ ప్రధాన మంత్రి కూడా ఇలా అనుమతించరు. భారతదేశ పునాదిని బిజెపి నాశనం చేయబోతోంది.

నాలుగు నెలలుగా భారతదేశం, అమెరికా వాణిజ్య ఒప్పందం నిలిచిపోయింది. భారత ప్రభుత్వం అమెరికన్ కంపెనీలకు భారత వ్యవసాయాన్ని తెరవడానికి ఇష్టపడలేదు. కాని అధ్యక్షుడు ట్రంప్ ప్రధానమంత్రి మోడీని బెదిరించారు. దీంతో లొంగిపోయారు. పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంపై వారు నన్ను మాట్లాడనివ్వలేదు.

అమిత్ షా లేచారు. ప్రధానమంత్రి మోడీ నన్ను మాట్లాడనివ్వలేదు. వారు నన్ను ఎందుకు ఆపారు? ఎందుకంటే భారత ప్రధాని మోడీ చిక్కుకున్న రెండు సమస్యల గురించి నేను మాట్లాడబ తున్నానని వారికి తెలుసు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అమెరికాలో అదానీ కేసు గురించి అని అన్నారు. అదానీ సాధారణ కంపెనీ కాదు. అదానీ బిజెపికి, భారత ప్రధానమంత్రికి ఆర్థిక మౌలిక సదుపాయాలు. మోడీకి ముప్పు చాలా స్పష్టంగా ఉంది అని అన్నారు.

# తిరుమల మొదటి ఘాట్‌లో ప్రమాదం

**తిరుమల,ఫిబ్రవరి 26(ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ఒకసారి కాదు...ఏకంగా రెండుసార్లు (టైమ్‌స్లాట్ టోకెన్, సర్వదర్శనంలో)వేర్వేరు సమయాల్లో తనివితీరా దర్శించుకున్నారు. బుధవారం మధ్యా హ్నం మొదటగా, గురువారం తెల్లవారు జామున రెండవసారి శ్రీవారిని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. దైవదర్శనానంతరం తిరుగు ప్రయాణంలో గురువారం ఉదయం మొదటి ఘాట్‌లో జరిగిన ప్రమాదంలో ఒక భక్తుడు మృతి చెందగా మరొకడు తీవ్రగాయాలతో స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. తిరుమల ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.....తమిళనాడు వేలూరు సమీపంలో వ్యాపారం చేసుకుంటున్న నటరాజ సుబ్రమణ్యం(64), అతని స్నేహితుడు మురళీమునిరత్నం(62)ఇద్దరూ కలసి బుల్లెట్‌పై మంగళవారం స్వగ్రామం నుండి తిరుపతికి వచ్చారు. అలిపిరి భూదేవికాంప్లెక్స్ వద్ద టైమ్‌స్లాట్ టోకెన్ పొంది తిరుమలకు చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ఒకసారి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. మళ్ళీ రెండవసారి బుధవారం అర్ధరాత్రి సర్వదర్శనం క్యూలైన్‌లో నుండి ఆలయంలోనికి వెళ్ళారు. గురువారం ఉదయం తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు.ఇద్దరూ బుల్లెట్‌పై తిరుగుప్ర యాణమై తిరుమల మొదటి ఘాట్‌లో దిగుతుండగా 30వ మలుపు వద్ద అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొన్నారు. వాహనం క్రింద పదిఅడుగుల లోతులో పడింది. బండరాయిపై పడటంతో సుబ్రమణ్యం తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న మునిరత్నంకు గాయాలయ్యాయి. అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రుడ్ని తిరుపతి స్విమ్స్‌కు తరలించారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-530 013.

**"ape-Procurement Tender Notice"**

Tenders are invited from APEPDCL for supply of HG Fuse sets, AB Switches, UG Cable, LAs & 11KV Capacitor units of various ratings through ape-Procurement. For further details please visit **www.apeprocurement.gov.in** Phone No.: **0891-2582302, 303** Email: **cgm_pmm@apeasternpower.com**

Advt-150 **Chief General Manager/P&MM**

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.NIT No.1269/51/E/TO/2025-26, Dt.25-02-2026

BT roads, CC Roads, CC Drains, CC culverts, Compound wall, Pipelines under 15th FC Grant, Est.Rs.647.78 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | Dt.27-02-2026 from 3.30 P.M |
| Download end date & time | Dt.13-03-2026 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.13-03-2026 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.13-03-2026 after 4.30 P.M. |

Contact Nos.9849908295, 9849907020. Further details can be seen at www.apeprocurement.gov.in.

Sd/- Commissioner

pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A - స్థిరాస్తి/ల యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు [illegible] స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414. వెబ్: www.pnbhousing.com

B.O. విశాఖపట్నం: సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక గుడి రోడ్, అలెన్ సొల్లీ షోరూం, విశాఖపట్నం-530003

[illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ [illegible] "ఎది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నవి అక్కడ ఏది ఉందో అది అలా" [illegible] సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 [illegible] M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible] www.pnbhousing.com [illegible]

| రుణం నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీత/హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు ధర (RP) (E) | బయానా (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/0919/746451 ఆదిమూలం విజయలక్ష్మి/ చొక్కాకుల ప్రసాదరావు B.O: విశాఖపట్నం | రూ. 37,28,110.20 & 10.10.2025 | సింబాలిక్‌గా స్వాధీనం | ఫ్లాట్ నెం.202, మొదటి అంతస్తు, వసుంధర ఆర్కేడ్ 2, లక్ష్మీపురం, గొల్లవిల్లవాని పాలెం, హనుమాన్ గుడి దగ్గర, లక్ష్మీపురం గ్రామం, సుజాతానగర్, ఇ.నెం.96-26 ఎల్‌బిసి కాలనీ, సర్వే నెం.933, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా 530051. | రూ. 41,31,000 | రూ. 4,13,100 | 30.03.26 | రూ. 10,000 | 10.03.2026 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 31.03.2026 మ.01.00 గం. నుండి మ.2.00 గం. | తెలియదు |

* దీనికి తదుపరి వడ్డీ @ 18% P.A. [illegible] **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి [illegible]
1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి [illegible] 2) [illegible] PNBHFL కార్యాలయం [illegible] 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9(3) [illegible] 25% [illegible] 75% [illegible] 4) ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన ప్రధాన కార్యాలయం 605A, 6వ అంతస్తు, మైత్రివనం, అమీర్‌పేట, హైదరాబాద్-500038 యందు గల M/s. Foreclosureindia.com [illegible] info@bankauctions.in [illegible] మొబైల్: 7428193765/9948562888/8050298521/9392320800, టోల్‌ఫ్రీ నెం.-1800 120 8800, ఇ-మెయిల్: auction@pnbhousing.com, PNBHFL యొక్క అధీకృత వ్యక్తి లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.

ప్రదేశము: విశాఖపట్నం, తేది: 27.02.2026 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఆత్మకూరులో కల్తీ నెయ్యి గుట్టు రట్టు!

### అర్బన్ సీఐ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు

**ఆత్మకూరు ఫిబవరి 26 ప్రభాతవార్త :** నంద్యాల,జిల్లా ఆత్మకూరు పట్టణంలోని దుద్యాల రోడ్డు పాత ఈద్గా సమీపంలోని ఎరుకల కాలనీలో కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారనే రాబడిన సమాచారం మేరకు గురువారం ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ మహేశ్వర్ రెడ్డి,జిల్లా విజిలెన్స్ ఇన్స్పెక్టర్ పవన్ కిషోర్,జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకట రాముడు,ఖాసిం వలి ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించి సుమారు 25 కేజీల మేర నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. 8 కేజీల వరకు నెయ్యి తయారు



చేసేందుకు వినియోగిస్తున్న నెయ్యి గసిని స్వాధీనం చేసుకున్నారు.ఈ నెయ్యి కోసం వినియోగించే నెయ్యి గసిని సీల్ వేసి ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ టెస్టుకు తరలించారు. 21 రోజుల్లో ల్యాబ్ నందు దీనికి సంబంధించిన రిపోర్ట్ వచ్చాక సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునే అవకాశం అని అన్నారు ఆత్మకూరు పట్టణంలో కల్తీ నెయ్యి గుట్టురట్టు చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు కల్తి నెయ్యిపై త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడించే విధంగా చొరవ తీసుకుంటామని సంబంధించిన విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ అధికారులు మీడియా సమక్షంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అగ్రికల్చర్ అధికారి విశ్వనాథ్ పాల్గొన్నారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

**అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన**

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 23660001618310, మారుముడి ఆదము, మారుముడి మేరీ | 01-సెప్టెంబర్-25 4,00,649/- రూ. నాలుగు లక్షల ఆరు వందల నలభై తొమ్మిది మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: ఏలూరు జిల్లా టి నరసీపురం మండలం చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బందంచెర్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్ఎస్ నం. 109-7A. 145-2 చదరపు గజాల స్థలం దానిలోని సరిహద్దులలో D నెం. 1-108 ఉన్న RCC భవనంతో పైన పేర్కొన్న సరిహద్దులలో 145-2 చదరపు గజాల స్థలం డి నెం. 1-108 పాసేజ్ వే డ్రైనేజ్ వే దగ్గర RCC భవనంతో మరియు అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: కోరపాటి జీవరత్నం ఇల్లు మరియు స్థలం, పశ్చిమం: కాకిపెద ముసికుమార్సి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: మారుముడి మోక్షానందం ఇల్లు మరియు స్థలం, దక్షిణం: R మరియు B రోడ్డు | | |
| (లోన్ ఎ/సి నం.), 23630000078652, నాలగటి శ్రీనివాసులు, నాలగటి మహాలక్ష్మి | 11-జూన్-25 8,04,248/- రూపాయలు ఎనిమిది లక్షల నాలుగు వేల రెండు వందల నలభై ఎనిమిది మాత్రమే 04-జూన్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: ప్రకాశం జిల్లా - ఒంగోలు ఆర్.డి. యర్రగొండపాలెం ఎస్‌డి యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం రెవెన్యూ మరియు గ్రామ పంచాయతీ గ్రామకంఠం సర్వే నెం. 252 మొత్తం విస్తీర్ణం Ac 2-56 సెంట్లు ఇందులో 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉంది 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం అన్ని పాసేజ్ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో తూర్పు: సుంకరి చెంచయ్య భవనం, పశ్చిమం: నలగటి లక్ష్మయ్య స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నలగటి చిన్న బాల సుబ్బారావు భవనం | | |
| (లోన్ ఎ/సి నం.), 23660001782089, మండల చెంగయ్య, మండల సుభాషిణి | 01-ఫిబ్రవరి-25 8,22,065/- రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల అరవై ఐదు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా చిలకూరు మండలం ఏరూరు జిపి ఏరియా ఏరూరు గ్రామం సర్వే నం 208 ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నం 285 ప్రకారం 15 అంకణంలు లేదా 120 చదరపు గజాల స్థలం దానిలో నిర్మించబడిన ఆర్‌సిసి ఇల్లు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి 288 చదరపు అడుగుల విస్తీర్ణంలో విద్యుత్ సర్వీస్ నం 3111157000681 మొదలైనవి తూర్పు: దారి మరియు కె కొండయ్య ఇల్లు, పశ్చిమం: జి సుబ్రహ్మణ్యం రెడ్డి మరియు రైస్ మిల్లు స్థలం, ఉత్తరం: ఎం సుభాషిణి స్థలం, దక్షిణం: సి శ్రీహరి స్థలం | | |
| (లోన్ ఎ/సి నెం.), 23660001693926, మద్దెల కామాక్షయ్య, మద్దెల ధనలక్ష్మి | 01-సెప్టెంబర్-25 8,25,090/- రూ. ఎనిమిది లక్షలు ఇరవై ఐదు వేల తొంభై మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: SPSR నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా బిఆర్ పాలెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కొడవలూరు మండలం కొత్తవంగలు గ్రామ పంచాయతీ కొత్తవంగలు గ్రామం సర్వే నం. 624 దానిలో అసెస్‌మెంట్ నెం. 29 ఈ సరిహద్దుల లోపల సరిహద్దుగా ఉన్న ఇంటి స్థలం 18 అంకణంలు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణంలో 288 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూఫ్ హౌస్ 216 చదరపు అడుగుల ఎసిసి షీట్ హౌస్ ఈ ఇంటికి అమర్చిన తలుపులు డోర్ ఫ్రేమ్‌లు విండోస్ సీలింగ్ మెటీరియల్స్ ఒక అడుగు సైట్ కరెంట్ సర్వీస్ నెం. 3251217000573 మీటర్ సెక్యూరిటీ డిపాజిట్ ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు వైరింగ్ లాట్రిన్ బాత్రూమ్ నాలుగు వైపుల కాంపౌండ్ వాల్స్ హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా తూర్పు: మద్దెల వెంకయ్య ఇంటి స్థలం, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: మద్దెల వెంకటేశ్వరులు ఇంటి స్థలం | | |
| (లోన్ ఎ/సి నెం.), 23660002217367, మామిళ్ల అవులయ్య, మామిళ్ల సుజాత | 11-జూన్-25 6,61,916/- రూపాయలు ఆరు లక్షల అరవై ఒక వేల తొమ్మిది వందల పదహారు మాత్రమే 04-జూన్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: (ఇయరగొండపాలెం S.R.O. Dt. 21.-07-2023 యొక్క రిజిస్టర్ సెటిల్మెంట్ డీడ్ నం. 3716/2023 ప్రకారం) ప్రకాశం జిల్లా - ఒంగోలు R.D. యర్రగొండపాలెం మండలం - హుర్రపుశాల గ్రామ పంచాయతీ-గుర్రపుశాల రెవెన్యూ గ్రామం S.No. 151 విస్తీర్ణం 64.4 చదరపు గజాలు లేదా 54.09 చదరపు మీటర్ల స్థలం- ఇక్కడ RCC ఇల్లు మరియు స్థలం సరిహద్దులో ఉంది. సరిహద్దుల లోపల 64.4 చదరపు గజాల స్థలం, దీనిలో 100 చదరపు అడుగుల RCC గ్రౌండ్ ఫ్లోర్ భవనం అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో. తూర్పు: మామిల్లా ఆదాము భవనం, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: మామిల్లా యేసయ్య భవనం | | |
| (లోన్ ఎ/సి నెం.), 23660002031826, సిద్ధం బాలపెంచలయ్య, సిద్ధం అనూష | 07 నవంబర్-25 6,82,829/- రూ. ఆరు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: SPSR నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగదర్తి మండలం పెద్దపుతేడు గ్రామ పంచాయతీ శ్రీరాంపుర మజార పైడిసన్‌పేట్ గ్రామం S నం 757/1 యొక్క అసెస్‌మెంట్ నం.958 యొక్క ఇంటి స్థలం దాని సరిహద్దులలో విస్తీర్ణం 25 అంకణాలు లేదా 200 చ.గజాలు లేదా 216 చ.అ. RCC పైకప్పు ఇల్లు 144 చదరపు అడుగుల ఎసిసి షీట్లు ఇల్లు ఈ ఇంటికి స్థిర తలుపులు తలుపు ఫ్రేమ్‌లు విండోస్ ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు కరెంట్ సర్వీస్ నం 3241221000065 మొదలైనవి అందులోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. తూర్పు: గిడిగి సుబ్రమణ్యం ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: సిద్ధం సత్తి ఇల్లు, దక్షిణం: గిడిగి శేషమ్మ ఇల్లు | | |
| (లోన్ ఎ/సి నెం.), 24660000008334, సాయిలా రామకృష్ణ, సాయిలా వెంకటలక్ష్మి | 22-ఆగస్టు-25 10,45,052/- రూ. పది లక్షల నలభై ఐదు వేల యాభై రెండు మాత్రమే 20-ఆగస్టు25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: ఏలూరు జిల్లా టి నరసిపురం మండలం చింతలపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో టి నరసిపురం గ్రామం మరియు పంచాయతీ ఆర్ఎస్. నం. 260-2 దాని సరిహద్దుల్లో డి నెం. 5-14 దగ్గర ఆర్‌సిసి భవనంతో 145.2 చదరపు గజాల స్థలం ఏలూరు జిల్లా టి నరసిపురం మండలం చింతలపూడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో టి నరసిపురం గ్రామం మరియు పంచాయతీ ఆర్ఎస్. నం. 260-2 దాని సరిహద్దుల్లో 145.2 చదరపు గజాల ఖాళీ స్థలంలో 48.4 చదరపు గజాల 1/3 రోడ్ వాటా తూర్పు: దాబా ఇల్లు మరియు పెరుబోలైనా ధర్మారావు స్థలం, పశ్చిమం: దాబా ఇల్లు మరియు శైల మంగయ్య స్థలం, ఉత్తరం: 2వ ఐటమ్ ఉమ్మడి స్థలం, దక్షిణం: యాదల దుర్గయ్య ఇల్లు మరియు స్థలం | | |
| (లోన్ ఎ/సి నెం.), 24630000019893, ప్రత్తిపాటి కొండయ్య, ప్రత్తిపాటి సుబ్బలక్ష్మి | 08-అక్టోబర్-25 10,32,739/- రూ. పది లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: ఏలూరు జిల్లా శ్రీ భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారకా తిరుమల మండలం జి కొత్తపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం మరియు రెవెన్యూ గ్రామం 121 చదరపు గజాల స్థలంతో పాటు R S నం. 76 కలిగిన డోర్ నం. 5-126లో RCC భవనంతో పాటు పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 121 చదరపు గజాల స్థలం సాధారణ మరియు సులభతర హక్కులతో తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: చిన్నం జయమ్మ స్థలం, ఉత్తరం: పెండెం సుబ్బమ్మ స్థలం, దక్షిణం: బోడ గొంతెమ్మ స్థలం | | |
| (లోన్ ఎ/సి నెం.), 24630000036350, నోసిన గోపాల రావు, నోసిన అంజమ్మ | 17-అక్టోబర్-25 9,39,063/- రూ. తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల అరవై మూడు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: స్థిరాస్తి కలిగిన ప్రకాశం జిల్లా - చీమకుర్తి ఎస్.ఆర్. చీమకుర్తి మండలం - పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ ఏరియా హెచ్/ఓ. పాటిమీదపాలెం గ్రామం పడమటి నాయుడుపాలెం గ్రామం స.నెం. 127/6 - రీ-సర్వే L.P.No. 287 - పడమటి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ వార్డు నెం. 11- డోర్ నెం. 1-1-76 విస్తీర్ణం 143.18 చదరపు గజాలు. స్థల సరిహద్దులు: సరిహద్దుల లోపల 143.18 చదరపు గజాలు లేదా 17.89 గదీలు లేదా 119.71 చదరపు మీటర్ల విస్తీర్ణం, దీనిలో 508 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం అన్ని ఫిక్చర్లు మరియు సౌలభ్య హక్కులతో ఉంటుంది. తూర్పు: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు, పశ్చిమం: నోసిన చక్రపాణి ఇల్లు, ఉత్తరం: నోసిన శ్రీను ఖాళీ స్థలం, దక్షిణం: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్డు | | |
| (లోన్ ఎ/సి నం.), 24660001559168, దేవినేని మహేంద్ర రామ నరసింహారావు, దేవినేని పావని జ్యోతి | 01-సెప్టెంబర్-25 8,53,416/- రూ. ఎనిమిది లక్షల యాభై మూడు వేల నాలుగు వందల పదహారు మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: ఆర్ఎస్ నం.277-5 RCC పైకప్పు నివాస భవనం. డోర్ నం. 3-3-213 జంగారెడ్డిగూడెం పట్టణం మరియు మండల జిల్లాలో ఉంది. పైన పేర్కొన్న సరిహద్దులలో 95 చదరపు గజాల స్థలం ఉంది. సాధారణ మరియు ఈజ్‌మెంట్‌తో సహా: తూర్పున: 32 అడుగుల నల్లమిల్లి భారతి ఇల్లు, పశ్చిమాన: 32 అడుగుల కోలా మధుకుమార్ అప్పికొండ చంద్రశేఖర్ మరియు ఇతరుల ఇళ్ళు, ఉత్తరాన: 26.5 అడుగుల పడాల సూర్యవతి దేవినేని బుచ్చమణి ఇల్లు, దక్షిణాన: 3 గజాల వెడల్పులో 26.5 అడుగుల ఉమ్మడి మార్గం | | |
| (లోన్ ఎ/సి నం.), 24630000072721, చలంచర్ల లక్ష్మయ్య, చలంచర్ల పావని | 17-అక్టోబర్-25 8,92,534/- రూ. ఎనిమిది లక్షల తొంభై రెండు వేల ఐదు వందల ముప్పై నాలుగు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయం, దగదర్తి రెవెన్యూ మండలం, పెదపుతేడు (శ్రీరామపురం) గ్రామ పంచాయతీ పరిధులలో పెదపుతేడు మజారా, పాడిసన్‌పేట్ గ్రామం, సర్వే నం. 756/1, అసెస్‌మెంట్ నం. 844, ఇంటి స్థలం కలిగిన స్థిరాస్తి. సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 18 అంకణంలు లేదా 144 చదరపు గజాల స్థలం, దానిలో 630 చదరపు అడుగుల R.C.C విస్తీర్ణం. అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో కూడిన ఇల్లు: తూర్పున: వీధి, పడమర: బుజ్జయ్య ఇల్లు, ఉత్తరం: బట్టల మరియమ్మ స్థలం, దక్షిణం: అల్లా రామయ్య స్థలం | | |
| (లోన్ ఎ/సి నం.), 23660000983888, సరళి వెంకటేష్, సరళి విజయ | 29-అక్టోబర్-25 8,39,411/- రూ. ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల పదకొండు మాత్రమే 28-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: స్థిరాస్తుల అస్తి కలిగిన డి.నెం. 1-92తో కూడిన 145.2 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనం, ఆర్ఎస్.నెం. 458/2, కొమ్ముగూడెం గ్రామం ఐడి సరిహద్దు: కొమ్ముగూడెం గ్రామానికి చెందిన సరళి వెంకటేష్ ఆర్‌సిసి భవనం, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. తూర్పు: రోడ్డు, పశ్చిమం: పాతూరి పెద్దిరాజు సైట్, ఉత్తరం: కమిటీ హాల్ సైట్, దక్షిణం: రోడ్డు | | |
| (లోన్ ఎ/సి నం.), 24660001793516, తెన్నేటి వెంకట కృష్ణ, తెన్నేటి అనసూయ | 31-అక్టోబర్-25 10,28,288/- రూ. పది లక్షల ఇరవై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: స్థిరాస్తుల అస్తి కలిగిన డి.నెం. 5-98తో కూడిన 240 చదరపు గజాల RCC భవనం విస్తీర్ణం R.S.నెం. 177/2, ఉండ్రాజవరం గ్రామం, ఉండ్రాజవరం మండలం, తణుకు సబ్-డివిజన్, పశ్చిమగోదావరి జిల్లా. కింది సరిహద్దులలో: తూర్పు: చాపల వెంకన్న స్థలం, పశ్చిమం: రాపాక వెంకన్న స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జుట్టిగ ఐస్సాక్ స్థలం | | |
| (లోన్ ఎ/సి నం.), 23660000472270, కాగిత విజయలక్ష్మి, కాగిత వీర వెంకటేశ్వరరావు | 29-ఏప్రిల్-25 7,15,338/- రూపాయలు ఏడు లక్షల పదిహేను వేల మూడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: కృష్ణా జిల్లా మండవల్లి ఎస్ఆర్ఓ. నందివాడ మండలం రుద్రపాక గ్రామంలో ఆర్ఎస్. నం. 296-5 విస్తీర్ణం 277.6667 చదరపు గజాల అస్తితో పాటు ఆర్‌సిసి భవనంతో పాటు అన్ని సౌలభ్య హక్కులను D నం. 2-68 ద్వారా సరిహద్దులుగా కలిగి ఉంది. తూర్పు: నా స్వంత ఖాళీ భూమి మరియు పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముక్కు కొండయ్య ఇల్లు | | |
| (లోన్ ఎ/సి నం.), 23660000894125, పిట్టా జోషి బాబు, పిట్టా నిర్మల | 31-డిసెంబర్-24 5,36,925/- రూపాయలు ఐదు లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు మాత్రమే 12-డిసెంబర్-24 నాటికి | 21-ఫిబ్రవరి -26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: గుడివాడ SRO - నందివాడ మండలం, తమిరిస గ్రామం, R.S.No.504.1, విస్తీర్ణం 133.333 చదరపు గజాలలో ఉన్న స్థిరాస్తి మొత్తం, ఈ క్రింది సరిహద్దులలో అన్ని సౌలభ్య హక్కులతో RCC భవనంతో పాటు, తూర్పు: పిట్ట నాగేశ్వరరావు అస్తి, పశ్చిమం: మార్గం, ఉత్తరం: పిట్ట మధుసూదన్‌రావు అస్తి, దక్షిణం: దోమతోటి ప్రతాప్ అస్తి. | | |

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 23630000101500, జక్కంశెట్టి ధర్మారావు, జక్కంశెట్టి ధనలక్ష్మి | 07-నవంబర్-25 5,72,903/- రూ. ఐదు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల మూడు మాత్రమే 06-నవంబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: స్థిర అస్తి బేరింగ్ నెం. 72.6 చదరపు గజాల విస్తీర్ణంలో బేరింగ్ డి.నెం.2-13, ఆర్.ఎస్.నెం. 293/6 మంచిలి గ్రామం, అత్తిలి మండలం, అత్తిలి సబ్-డివిజన్, పశ్చిమ గోదావరి జిల్లా కింది సరిహద్దులు మరియు కొలతలు: తూర్పు: కావూరు రామయ్య స్థలం, పశ్చిమం: పేరిచర్ల సీతారామరాజేశ్వరి స్థలం, ఉత్తరం: జాయింట్ వే, దక్షిణం: మీసాల శామ్యూల్ కాంపౌండ్ వాల్ | | |
| (లోన్ ఎ/సి నం.), 24660000523714, తులిగి అప్పన్న, తులిగి దేవి | 28-నవంబర్-25 5,53,208/- రూ. ఐదు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఎనిమిది మాత్రమే 28-నవంబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: స్థిరాస్తుల అస్తి నం. బేరింగ్ డి.నెం. 3-72/117, ఆర్.ఎస్.నెం.లో 183 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్.సి.సి భవనం ఉంది. 625/2, అడవికొలను గ్రామం, నిడమర్రు మండలం, గణపవరం సబ్-డివిజన్, ఏలూరు జిల్లా. కింది సరిహద్దులలో తూర్పు: కొప్పర్తి దేవి పార్వతి ఇల్లు మరియు లావేటి యేసు ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: సరాల సతీష్ ఇల్లు, దక్షిణం: తూలిగి వెంకట్రావు ఇల్లు | | |
| (లోన్ ఎ/సి నెం.), 24660001497814, పొంకు ప్రభు దాస్, పొంకు కొండమ్మ పొంకు శ్రీను | 17-అక్టోబర్-25 9,08,720/- రూ. తొమ్మిది లక్షల ఎనిమిది వేల ఏడు వందల ఇరవై మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: చినరామచంద్రపురం గ్రామం గణపవరం మండలం గణపవరం సబ్ డివిజన్ పశ్చిమగోదావరి జిల్లా పొంకు కొండమ్మకు చెందిన రూ. 63/1లో చినరామచంద్రపురం గ్రామం ఆర్‌సిసి భవనం డి నెం 6-944/1తో 80 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడింది: తూర్పుగోదావరి జిల్లా మొత్తంగా 80 చ.అడుగుల ప్రస్తుత భవిష్యత్ నిర్మాణాలతో పాటు తూర్పు: పంచాయతీ రోడ్, పడమర: భోగ సుబ్బయ్య సైట్, ఉత్తరం: సోమదుల పోతురాజు ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు | | |
| (లోన్ ఎ/సి నెం.), 24660001802442, బోళ్ల సుధాకర్, బోళ్ల సత్యవేణి | 31-అక్టోబర్-25 8,18,173/- రూ. ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల నూట డెబ్బై మూడు మాత్రమే 31-అక్టోబర్-25 నాటికి | 22-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: స్థిరాస్తుల అస్తి సంఖ్య. 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం, D.No. 3-179, R.S.No. 29-10, కాకులా ఇల్లిందలపర్రు గ్రామం, ఇరగవరం మండలం. సజ్జపురం సబ్-డివిజన్. పశ్చిమ గోదావరి జిల్లా. అన్ని సౌలభ్య హక్కులతో కూడిన భవనం: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మొత్తం 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మొత్తం 121 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC నంబర్ 3-179. తూర్పున అన్ని సాధారణ మరియు సులభతర హక్కులతో కూడిన స్థల గజాలు: తూర్పు: ఆముదాల శ్రీనివాసుని ఇల్లు మరియు స్థలము, పడమర: బొల్లా కృష్ణ మూర్తి ఇల్లు మరియు స్థలము, ఉత్తరం: బలుసు సురేష్ ఇల్లు మరియు స్థలము, దక్షిణం: రాజవీధి | | |
| (లోన్ ఎ/సి నెం.), 20660000304613, మండపల్లి రాజశేఖర్, మండపల్లి చంద్రకళ | 27-మార్చి-25 11,29,154/- రూపాయలు పదకొండు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట యాభై నాలుగు మాత్రమే 26-మార్చి-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: స్థిరాస్తుల బేరింగ్ నంబర్ ఇంటి బేరింగ్ డోర్ నంబర్ 2-241-3-1 అసెస్‌మెంట్ నంబర్ 1009002364తో ఉన్న ఆ భాగం మరియు మొత్తం అదంతా. బండమీదకమ్మపల్లి, లక్ష్మీ రెడ్డి మెషిన్ వెనుక వైపు ఉన్న (కురవ వంక), మదనపల్లె మునిసిపాలిటీ, S.No. 162/7, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో 963 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 963 చదరపు అడుగుల మొదటి అంతస్తు విస్తీర్ణంలో 128.41 చదరపు గజాల ఇంటి స్థలాన్ని అంచనా వేసింది. కొలతలు: ఉత్తరం నుండి దక్షిణం వరకు ఈస్టర్ వైపు: 16.75 అడుగులు ఉత్తరం నుండి నైరుతి వైపు: 16.75 అడుగులు తూర్పు నుండి పడమర వరకు దక్షిణం వైపు: 69 అడుగులు తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపు: 69 అడుగులు మొత్తం 128.41 చదరపు గజాల ఇంటి స్థలం, ఆ స్థలంలో 963 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 963 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఇంటిని తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, అల్మారాలు, ఇనుప గేటు, గోడలు RCC పైకప్పు భవనం, విద్యుత్ ఫిట్టింగులు మరియు విద్యుత్ కనెక్షన్ మరియు నీటి కనెక్షన్లు మొదలైనవి ఉన్నాయి. తూర్పు: లక్ష్మీ రెడ్డి మాచిని, పడమర: రోడ్డు, ఉత్తరం: G.V. రమణ ఇల్లు, దక్షిణం: డి. గిరిజమ్మ ఇల్లు | | |
| (లోన్ ఎ/సి నెం.), 21660000651377 & 23660000004043, నీలకంఠం దేవి, నీలకంఠం శ్రవణ్ కుమార్ | 21-జనవరి-25 9,77,184/- రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల నూట ఎనభై నాలుగు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నాయుడుపేట ఉప జిల్లా నాయుడుపేట మండలం నాయుడుపేట పంచాయతీ ఎల్ ఎ సాగరం అలియాస్ అగ్రహారపేట గ్రామం పిచ్చిరెడ్డితోట నం. 145 పట్టా సర్వే నం. 20/3 విస్తీర్ణంలో ఆ స్థలంలో 1.99 సెం. విస్తీర్ణంలో. 12 అంకణం లేదా 96 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలం ఇంటి తలుపు నం. 6-5-122 అస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 1153003751 విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 3611250014336 మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు. తూర్పు: శ్రీపురం మల్లిక ఎసిసి ఇల్లు గోడ తలుపు నం. 6-62-64, పశ్చిమం: నెల్లూరు మనోరమ కాంపౌండ్ గోడ, ఉత్తరం: నాగయ్య మరియు ఇతరుల ఇంటి గోడ, దక్షిణం: 12 అడుగుల వెడల్పు రాజా వీధి | | |
| (లోన్ ఎ/సి నెం.), 24660000712708 & 23660000763233, నాగి పోగుల శివ ప్రసాద్, నాగి పోగుల పెద్ద ఓబులేశు, నాగి పోగుల విజయ | 11-ఆగస్టు-25 4,68,240/- రూపాయలు నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల నలభై మాత్రమే 11-ఆగస్టు-25 ఒ 08-జూలై-25 నాటికి 13,99,945/- రూపాయలు పదమూడు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై ఐదు మాత్రమే 08-జూలై-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: 7-7-1/14/A అస్తి 07వ వార్డు 07వ బ్లాక్ (పాతది) 04వ వార్డు 07వ బ్లాక్ (కొత్తది) కోయిల్‌కుంట్ల రోడ్ ఆళ్లగడ్డ పట్టణం మరియు మున్సిపల్ పరిమితులు నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా H నెం 7-7-1/14A ద్వారా కవర్ చేయబడింది సర్వే నెం 282/A2B పైకి విస్తీర్ణం 121.11 చదరపు గజాల నిర్మాణ ప్రాంతం 850 చదరపు అడుగులు తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపున కొలతలు తూర్పు నుండి పడమర వరకు 50 అడుగులు తూర్పు నుండి పడమర వరకు దక్షిణం వైపున 50 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు తూర్పు వైపున 21.8 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు పశ్చిమం వైపున 21.8 అడుగులు తూర్పు: సత్యమయ్య ఇల్లు, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: భ్రమరాంబ స్థలం, దక్షిణం వరకు: పాపమ్మ ఇల్లు | | |
| (లోన్ ఎ/సి నెం.), 22660000818442, పి లక్ష్మి, | 25-జూన్-24 7,95,236/- రూపాయలు ఏడు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే 20-జూన్-24 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా నాయుడుపేట ఉప జిల్లా నాయుడుపేట మండలం పూదూరు గ్రామ పంచాయతీ పూదూరు గ్రామ నాథం సర్వే నం. 144 ఆ స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి భవనం ఇంటి తలుపు నం. 1-135 అసెస్‌మెంట్ నం. 135 విద్యుత్ సేవ నం. 3611137000992. కొలత 130 చదరపు గజాలు లేదా 1170 చదరపు అడుగులు లేదా 16 అంకణం 18 చదరపు అడుగులు స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన RCC భవనం ప్రకటన 368 చదరపు అడుగులు మరియు ఆ భవనం విక్రయించబడిన పంచాయతీ ట్యాప్ వెంటిలేషన్ డోర్‌ఫ్రేమ్‌లు అన్ని గృహ వస్తువులు సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గం అన్ని సౌలభ్య హక్కులు మరియు ఆ భవనం దానిపై అన్ని ఫర్నిచర్ మరియు ఫిట్టింగ్‌లు. తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: కొబాక గురవయ్య ఇల్లు, ఉత్తరం: లేన్ వీధి మరియు పుదూరు ప్రసాద్ ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు | | |
| (లోన్ ఎ/సి నెం.), 23660002168808 & 22660001284328, ఎంబేటి శాంతమ్మ, ఎంబేటి మస్తాన్ | 17-అక్టోబర్-25 1,50,960/- రూ. లక్షా యాభై వేల తొమ్మిది వందల అరవై మాత్రమే ఒ 9,00,588/- రూ. తొమ్మిది లక్షల ఐదు వందల ఎనభై ఎనిమిది మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: (నమోదిత. సెటిల్‌మెంట్ డీడ్ Dt.23-11-2022/Doc.No. 5516/2022 శ్రీమతి E. శాంతమ్మకు అనుకూలంగా) చిత్తూరు జిల్లా, తిరుపతి రెవెన్యూ జిల్లా, నాయుడుపేట ఉపజిల్లా, చిట్టమూరు మండలం, యాకసిరి గ్రామపంచాయతీ, యాకసిరి గ్రామ కంఠం, యాకసిరి గ్రామపంచాయతీ, సర్వే నం.293-1 యాకసిరి కొలత 26.50 అంకణాలు లేదా 1908 చ.కి. గజాలు లేదా 212 చదరపు మీటర్ల స్థలం మరియు ఆ స్థలం నిర్మించిన RCC భవనం 756 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు 72 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన షీట్ హౌస్ మరియు ఆ భవనం అటాచ్ వెంటిలేషన్ల డోర్‌ఫ్రేమ్‌లు, విద్యుత్ సేవ, అన్ని గృహోపకరణాలు, సాధారణ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గం, అన్ని సౌలభ్య హక్కులు మరియు దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించడం తూర్పు: నాగరం మునెమ్మ ఇల్లు, పశ్చిమం: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: పులి రజిని ఇల్లు, దక్షిణం: వీధి | | |
| (లోన్ ఎ/సి నెం.) 23630000069289 కొప్పాల రాజేశ్వరి కొప్పాల రామచంద్రయ్య | 29-ఏప్రి-25 7,00,444/- రూపాయలు ఏడు లక్షల నాలుగు వందల నలభై నాలుగు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 23-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ బేరింగ్ డాక్యుమెంట్ Nc.3268/2023 తేదీ 11-07-2023 ప్రకారం వెంకటయ్య కుమారుడు కొప్పుల రామచంద్రయ్యకు చెందినది) తిరుపతి జిల్లా, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్ నాయుడుపేట సబ్-రిజిస్ట్రేషన్ నాయుడుపేట మండలం, కూదూరు గ్రామ పంచాయతీ కూదూరు గ్రామం, 660 చదరపు అడుగులు లేదా 9 అంకణంలు మరియు 12 చదరపు అడుగులు లేదా 73.33 చదరపు గజాలు లేదా 61.59 చదరపు మీటర్లు మరియు ప్రస్తుత RCC టెర్రస్ భవనం బేరింగ్ అసెస్‌మెంట్ నంబర్ 1060లో 510 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రామనాథం సర్వే నంబర్ 144లో కింది సరిహద్దుల్లో. మరియు 660 చదరపు అడుగులు లేదా 9 అంకణం మరియు 12 చదరపు అడుగులు లేదా 73.33 చదరపు గజాలు లేదా 61.59 చదరపు మీటర్లు మరియు ప్రస్తుత RCC టెర్రస్ భవనం బేరింగ్ అసెస్‌మెంట్ నంబర్ 1060లో 510 చదరపు అడుగుల విస్తీర్ణంలో. గ్రామనాథం సర్వే నెం. 144లో, తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ స్థలం, ఉత్తరం: కంటెపల్లి సీనయ్య ఇల్లు, దక్షిణం: గంగివంగి హరికృష్ణ ఇల్లు. | | |
| (లోన్ ఎ/సి నెం.), 22630000042522, చుక్కా హరీష్, చుక్కా అనూష | 27-ఆగస్టు-25 6,63,104/- రూ. ఆరు లక్షలు అరవై మూడు వేల నూట నాలుగు మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: తూర్పు గోదావరి జిల్లా నల్లజెర్ల మండలం అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అయ్యవరం గ్రామం మరియు పంచాయతీ హౌజ్ దూబచెర్ల ఆర్ఎస్ నెం 81/3 పరిధిలో 193.6 చదరపు గజాల స్థలం, ఆర్‌సిసి బిల్డింగ్‌తో దాని లోపల D నెం 3-120 అసెస్‌మెంట్ నెం 360 కలిగిన RCC భవనంతో, పైన పేర్కొన్న సరిహద్దులలో 193.6 చదరపు గజాల స్థలం D నెం 3-120 కలిగిన RCC భవనంతో, అన్ని సాధారణ మరియు ఈజ్‌మెంట్ హక్కులతో, తూర్పు: చుక్కా నాగేశ్వరరావు స్థలం, పశ్చిమం: చుక్కా హరీష్ స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముత్తా దుర్గారావు మరియు ఇతరుల స్థలం. | | |
| (లోన్ ఎ/సి నెం.), 21660000491287, మోచర్ల రాజా, మోచర్ల రజని | 29-ఏప్రి-25 2,21,960/- రూపాయలు రెండు లక్షల ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల అరవై మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 21-ఫిబ్రవరి-26 |
| తనఖా పెట్టిన అస్తి వివరణ: కృష్ణా జిల్లా మండవల్లి ఎస్ఆర్ఓ ముదుతల్లపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం మండవల్లి మండలం ఆర్ఎస్ నెం 28-ఇందులో 218 చదరపు గజాల అస్తిలో అన్ని సౌలభ్యం హక్కులు సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: పంచాయతీ రోడ్, పశ్చిమం: పంటబోదె, ఉత్తరం: దుంగా విష్ణువు స్థలం, దక్షిణం: కోటేశ్వరావు స్థలం | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002ర సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన అస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ అస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది"

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు అస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు అస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ: 26/02/2026 స్థలం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

ప్రపంచం తాలూకు రహస్యాల్ని అర్థం చేసుకోవాలంటే దీర్ఘకాలం పాటు శిక్షణాభ్యాసనం సాగించాలి.

న-అలివర్ గోల్డ్‌స్మిత్

# పౌష్టికాహార లేమిలో భారతావని!


ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపంనుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైఐదు శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపు మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలకపెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందకే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలను ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారో అవి ఏ మేరకు వారికి అందుతున్నాయో అధ్యయనం చేయడమే కాదు, పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగానే తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పౌష్టికాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభైకోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే ముప్పైశాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారంలో ప్రధానంగా సూక్ష్మ పోషకాహార సమస్య అధికంగా ఉంది. 2018-20 మధ్యకాలంలో ముప్పైశాతం, భారత్‌లో పదహారుశాతం పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిస్తున్నది. భారత్‌లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్ర పాలకులు సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం తదితర కార్యక్రమాలెన్నో కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా భారత్‌లో పోషకాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలోఉంది. పౌష్టికాహార లోపం కారణంగానే ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళలల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో ముప్పై శాతానికి పైగా వయసుకు తగిన ఎత్తు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం తగిన బరువు ఉండడం లేదు. ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాన్ని ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అస్సాం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభై యేళ్లలోపు ఉన్న మహిళలలో దాదాపు యాభైఏడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నది. పిల్లల్లో తీవ్రంగా ఉన్న పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు ఒడిశా ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రకటించి అమలు చేస్తున్నది. పథకాలు, ఉద్దేశాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తికలిగే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు లోటుపాట్లతో మునిగితేలుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ప్రభుత్వాలు కూడా ఉచిత పథకాల ద్వారా నిరుపేదలకు చేయూతను అందిస్తూనే ఉన్నాయి. అయినా అందరికి రెండు పూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండి గింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడంవంటి కారణాలతో అంటువ్యాధులు కేంద్రాలుగామారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు విస్తరిస్తున్నాయి. ఇక సమగ్రశిశు అభివృద్ధి పథకం కింద మతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటినుంచో హెచ్చరిస్తూనే ఉంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవకతవకలను, పక్కదారి పడుతున్న పథకాల గూర్చి ఎప్పటికప్పుడు వివరిస్తూనే ఉన్నది. అయినా ఆ నివేదికను పట్టించుకునేవారు లేరు. ఇవి పాలకులకు తెలియంది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాలగూర్చి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతవరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

ఎప్పుడైతే బాధ్యత మొత్తం మన భుజస్కంధాలపై మోపబడుతుందో అప్పుడు మనం అత్యుత్తమంగా, అత్యున్నతంగా పనిచేస్తాం.



స్వామి వివేకానంద

పోగొట్టుకున్న ధనాన్ని తిరిగి సంపాదించుకోవచ్చు. కానీ పోగొట్టుకున్న కాలాన్నితిరిగి సంపాదించలేం. కనుక ధనం కన్నా కాలం విలువైనది.



సైరన్

# ప్రజావాక్కు



### మంచి నీటి సౌకర్యం కల్పించాలి

ఉత్తరాంధ్రలో జిల్లాలో అతిసారంతో మూడు దినాల్లో76 కేసులు నమోదైఒకరి మరణంకూడా జరిగింది. ముఖ్యమంత్రి సత్వరఆదేశాలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. వెంటనే పదిలక్షలు పరిహారం చెల్లించారు. ఈ చర్య ఎంతో విలువైనది. పట్టణంలోని కొన్ని వీధులలో పైపుల ద్వారా నీరు వస్తుంది. కానీ ఆ పైపుల బిగింపు వేరుగా ఊడిపోవడం, లేక పైప్‌లైన్ పగలడం వల్ల మురికి నీరు మంచి నీటి పైపుల్లోకి వెళుతుంది. దీంతో త్రాగే నీరు పరిశుభ్రత ఉండదు. వీటిని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాలు వెంటనే రిపేర్లు చేయించాలి. గమనించిన ప్రజలు కూడా స్థానిక కార్యాలయానికి తెలియజేయాలి. అందరూ సహకరిస్తే సమస్య ఇంత మందికి ఒకేసారి రాదు.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### నైతిక విలువలపై అవగాహన కల్పించాలి

ప్రతిరోజు ప్రతి విద్యా సంస్థలలో ప్రార్థన సమయంలో విద్యార్థులకు ఒక ముఖ్యమైన విషయం గురించి అవగాహన కల్పించాలి. విజ్ఞానం, పోటీపరీక్షలు, జనరల్ నాలెడ్జి, ఉన్నత విద్యా అవకాశాలు, ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలు, నైతిక విలువలపై అవగాహన కల్పించాలి. నేటి విద్యార్థులను భవిష్యత్తులో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి గాను విద్యార్థులకు ఆసక్తి అభిరుచి కలిగే విధంగా ప్రతిరోజు ప్రార్థన సమయంలో ఒక లెక్చరర్ టీచర్ టాక్‌గా ప్రతిరోజు బోధించాలి. ప్రతిరోజు టీచర్ టాక్‌లో మాట్లాడే వారిని ప్రోత్సహించే విధంగా ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది సన్మానించి గౌరవించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### కాలుష్య నియంత్రణ చేపట్టాలి

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్ని వాయుకాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టినా తగ్గినట్టుతగ్గి మళ్లీ పెరుగుతుంది. ఢిల్లీలో మాత్రమే కాకుండా ఇప్పుడు ముంబయిలో కూడా వాయుకాలుష్యం విపరీతంగాపెరుగుతుంది. దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలోకిప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేసే పొగలు చాలా ప్రమాదం.

- బి.రాజేశ్వర్, హైదరాబాద్

### మందుల ధరలు తగ్గించాలి

రోగం మనిషిని శారీరకంగా మాత్రమేకాకుండా ఆర్థికంగా కూడా దెబ్బతీస్తుంది. ఆ బలహీనతనేలాభంగా మార్చుకునే వ్యవస్థలు ఉన్నంతకాలం ఆరోగ్యం అనే భావన మాటలకే పరిమితం అవుతుంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఔషధవ్యాపారంలో అక్రమ లాభాల వ్యవహారం కొన్ని మందులపై వెయ్యి ఎనిమిది వందల శాతం వరకు లాభం వసూలు చేస్తున్నారన్న వాస్తవం మన ఆరోగ్య వ్యవస్థలోని దోపిడీని బయటపెట్టింది. ఔషధ ధరల నియంత్రణకు చట్టాలున్నప్పటికీ అవి ప్రజలరక్షణకు సరిపడేలా అమలవడం లేదు. ధరల నియంత్రణ, లాభాల పరిమితి, పంపిణీ పర్యవేక్షణ అన్నీకాగితాలకే పరిమితమయ్యాయి. తయారీదారుడి నుంచి చిల్లర విక్రేత వరకు ప్రతి దశలో లాభాలు పెంచుకుంటూ చివరికి రోగి జేబుపై భారాన్ని మోపుతున్నారు. మందు అనేది ఎంపికకాదు, అది ప్రాణాలతో ముడిపడి ఉంటుంది. ఆ అవసరాన్ని ఆసరాగా చేసుకుని ధరలు పెంచడం మానవీయంగా ఘోరమైన నేరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

గ్రామీణ రోడ్లుగుంతలమయంగా మారి, కంకరతేలి ప్రమాదాలు జరిగే విధంగా తయారయ్యాయి. అదే విధంగా రోడ్ల వెంట కంపచెట్లు పెరిగి వాహనదారులు గాయపడేవిధంగా ఉంటున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాంతాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలి. కనీసం గుంతలలో మట్టినైనా నింపి వాహన దారులు ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలి. వర్షాకాలం నాటికి రోడ్లు బాగుపడితే మంచిది. లేకుంటే ప్రజలు ఇంకా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. కనుక రోడ్లను వెంటనే బాగు చేయాలి.

-టి. యోగేందర్, నల్గొండ జిల్లా

### పేదలకు చేయూతనివ్వాలి

పేద ముస్లింలను ప్రభుత్వం ఆదుకోవాలి. చాలామంది ముస్లింలకు రెక్కాడితేకానీ డొక్కాడని పరిస్థితి ఉంది. చాలా మంది ముస్లింలు ఇంటి నుంచి బయటికి వెళ్లితే కానీ ఇల్లు గడవని పరిస్థితి ఉంది. చాలామంది చిరువ్యాపారాలు చేసుకుంటున్నారు. అలాంటి వారికి బ్యాంకురుణాలు మంజూరు చేస్తేచేయూత లభిస్తుంది. ఇప్పటివరకు చాలా మంది ముస్లింలకు సొంత ఇల్లు లేదు. అలాంటి వారిపైప్రత్యేక దృష్టిని పెట్టాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ట్రంప్‌పై అభిశంసన?

**గతంలో కూడా ఇలాగే న్యాయమూర్తులను విమర్శించినప్పుడు హద్దు దాటితే అధ్య క్షుడినైనా అరెస్టు చేస్తామంటూ హెచ్చరించిన విషయాన్ని మరచి ట్రంప్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అమెరికా అత్యున్నత న్యాయవ్యవస్థను, చారిత్రాత్మక ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే కాగలదు. తనకున్న అధికారాలను, చట్టాలలోని అనుకూలమైన సెక్షన్లను ఉపయోగించి, అన్నిదేశాల దిగుమతులపై 15శాతం టారిఫ్‌లు విధించి, భారత్ కూడా ఈ కోవలోకే వస్తుందని, తాము భారత్‌కు సుంకాలు చెల్లించబోమని, భారత్ మాత్రం తమకు సుంకాలను చెల్లించాలనే వితండవాదంతో ట్రంప్ ఇంకా అహం భావంప్రదర్శిస్తున్నారు. ఏదిఏమైనా ట్రంప్ పాలన అమెరికా చరిత్రలోఒక దుస్స్వప్నంగా మిగిలిపోయే అవకాశముంది.**



సుంకవల్లి సత్తిరాజు

అమెరికా న్యాయ వ్యవస్థ అధర్మంపై గర్జించింది. అన్యాయంపై తిరగబడింది. నడుస్తున్న అమెరికా అర్థరహిత టారిఫ్ చరిత్రకు అర్థవంతమైన ముగింపు నిచ్చింది. 9 మంది న్యాయమూర్తులు గల అమెరికా ధర్మాసనం 6:3 వ్యత్యాసంతో అమెరికా ప్రభుత్వం విధించిన టారిఫ్‌లు చెల్లవంటూ విస్పష్టమైన తీర్పు నిచ్చింది. సుప్రీం తీర్పు ట్రంప్ అహంకారంపై సంధించిన అస్త్రంగా భావించాలి. ట్రంప్ విధానాలు అమెరికా భవిష్యత్తుకు శరాఘాతంగా మారిన నేపథ్యంలో వెలువడిన సుప్రీం నిర్ణయాన్ని ట్రంప్ శిరోధార్యంగా భావించక తప్పదు. అయితే తాజా పరిణామాలు ట్రంప్ అహాన్ని దెబ్బతీయడంతో చేసేదేమీ లేక పైకి డాంబికం ప్రదర్శిస్తూ, సుప్రీం తీర్పును తప్పుబడుతూ, సరికొత్త టారిఫ్‌లతో మరో నాటకానికి తెరదీసి, తన అహాన్ని సంతృప్తి పరచుకోవడానికి నానా అగచాట్లు పడుతున్నారు. ఎంతో చారిత్రక నేపథ్యమున్న అమెరికా ప్రజాస్వామ్య చరిత్రకు, రాజ్యాంగ వ్యవస్థకు డోనాల్డ్ ట్రంప్ పాలన ఒక మాయని మచ్చగా మారింది. ట్రంప్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా పరిణమించింది. పరుల పొట్టగొట్టి తన దేశ ఆర్థిక సౌధానికి పునాదులు వేసుకోవాలనుకోవడం అనుచితం. ఇతర దేశాల బలహీనతలను తమకు అనుకూలంగా మలచుకుని, టారిఫ్‌లతో బెదిరించి, దారికి తెచ్చుకోవడం అత్యంత దుర్మార్గం. న్యాయమూర్తులను కూడా బెదిరించి, ఏదో సాధించాలనుకున్న ట్రంప్‌కు తీవ్ర నిరాశ ఎదురైనది. ట్రంప్ నామినేట్ చేసిన ఇరువురు న్యాయమూర్తులు కూడా టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ న్యాయాన్ని నిలబెట్టడంలో నిష్పక్షపాతంగా వ్యవహరించారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లవలన అమెరికాలో ధరలు ఆకాశాన్నంటాయి. ద్రవ్యోల్బణం వేగం పుంజుకుంది. అమెరికా ప్రజల బ్రతుకులు పెనం మీద నుంచి పొయ్యిలో పడిన చందంగా మారిపోయాయి. అమెరికాలో నిరుద్యోగం ప్రబలింది. ఈ అంశాలను పక్కన బెట్టి తాను విధించిన ప్రతీకార సుంకాల వలనే అమెరికా ఆర్థిక వ్యవస్థ బలపడిందని ట్రంప్ బుకాయించడం విడ్డూరం. భారతీయ వస్తువులపై అమెరికా 50శాతం సుంకాలు విధించగా, అందులో 25 శాతం రష్యా నుండి చమురు కొంటున్నందుకు భారత్ పై అమెరికా అదనంగా విధించినసుంకం. ఇటీవల ఇండో యు.ఎస్‌ల మధ్య కుదిరిన ట్రేడ్ డీల్‌లో రష్యా చమురు కొనుగోలు నిలిపి వేస్తామనే కారణంగా భారత్ ఎగుమతి చేసే వస్తువులపై సుంకాన్ని 18 శాతానికి తగ్గించడం జరిగింది. అయితే ఇప్పుడు వెలువడిన తీర్పు వలన భారత్‌పై 15 శాతం సుంకాలు వర్తిస్తాయని అమెరికా చెబుతున్నా, ఆఖరికి జీరో సుంకాలే భారత్‌కు వర్తించే పరిస్థితులు రావచ్చు. అయితే ఇంకా సంతకాలు కూడా జరగని ట్రేడ్‌డీల్ కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ లో మార్పులకు భారత్ పట్టుబడుతుందా? లేక ట్రంప్ వత్తిడికి తలొగ్గి ట్రేడ్‌డీల్ యథాతథంగా కొనసాగిస్తుందా? అనే అంశం పై త్వరలోనే స్పష్టత రావచ్చు. ప్రపంచ దేశాలపై విధించిన టారిఫ్‌లపై అమెరికా న్యాయస్థానంలో వాదనలు ముగిసి తీర్పు వచ్చే తరుణంలో అమెరికాతో భారత్ హడావిడిగా ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంలో భారత్ వ్యూహాత్మక తప్పిదం చేసింది. అనేక దేశాలు ఇప్పటికే ట్రంప్‌ను లెక్కచేయకుండా, ట్రంప్ వత్తిడికి లొంగకుండా వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఇప్పటివరకు ట్రంప్ విధించిన టారిఫ్‌లు అంతిమంగా అమెరికా ప్రజలను కకావికలం చేసాయి. ట్రంప్ టారిఫ్ వ్యూహాల ఫలితంగా ఇప్పటివరకు సుమారు 175 బిలియన్ డాలర్లు అమెరికా ఖాతాలో చేరినట్టు అంచనా. ఈ మొత్తం అమెరికా రీఫండ్ చేస్తుందా? ఎవరికి రీఫండ్ చేస్తుంది? అమెరికా ప్రజలకా? దిగుమతి చేసిన దేశాలకా? కంపెనీలకా? ఒకవేళ సుంకాలను తిరిగి చెల్లిస్తే, ఇప్పటికే అప్పులతో, డాలర్ ఆధిపత్యంతో బెదిరిస్తూ నెట్టుకొస్తున్న



అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదముంది. అమెరికా ప్రజలు దారుణ పరిస్థితుల్లోకి నెట్టబడ్డారు. ఈ డబ్బంతా తిరిగి ఇవ్వగలిగే స్థితిలో అమెరికా లేదు. ఇప్పటికే ట్రంప్ టారిఫ్‌లతో హడలెత్తిపోయిన అమెరికా ప్రజలు సుప్రీం తీర్పుతో తమపై విధించిన పన్నులను రీఫండ్ చేయాలని వాదిస్తున్నారు. పలు కార్పొరేట్ కంపెనీలు, అమెరికాలోని వివిధ రాష్ట్రాలు రీఫండ్ కోసం డిమాండ్ చేస్తున్నాయి. అయితే ట్రంప్ మాత్రం టారిఫ్‌ల భారం అమెరికా ప్రజలపై పడలేదని, అమెరికాకు తమ వస్తూత్పత్తులను ఎగుమతి చేసిన దేశాలపై మాత్రమే పడిందని చెప్పడం అతిశయోక్తిగా చెప్పక తప్పదు. తనకు వ్యతిరేకంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో తీవ్రమైన భావోద్వేగంలో ట్రంప్ న్యాయమూర్తులను అభ్యంతరకరమైన, పరుష పదజాలంలో దూషించడం తగని పని. న్యాయస్థానం మీద కోపంతోట్రంప్5 నెలలపాటు అమల్లో ఉండేలా విదేశీ వస్తువులపై 15శాతం సుంకాలు విధిస్తూ హడావిడిగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసారు. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాల మధ్య జరగవలసిన వాణిజ్య చర్చలు వాయిదా పడ్డాయి. తమకు భారత్ 15శాతం సుంకాలు చెల్లించాలని, తమకు మాత్రం జీరో సుంకాలు వర్తిస్తాయని ట్రంప్‌చెప్పడం వాణిజ్య ఒప్పందంలోనిఅన్యాయాన్ని, అసమతుల్యతను సూచిస్తున్నది. అమెరికాకు చెందిన ప్రఖ్యాత ఆర్థికవేత్త జెఫ్రీ సాచ్స్ తాజా పరిణామాల దృష్ట్యాభారత్ పాత ఒప్పందాన్ని వదిలేసి, అమెరికాతో సరికొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని చేసిన సూచనను భారత్ పరిగణలోకి తీసుకోవాలి. ట్రంప్ కూడా టారిఫ్‌ల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించడం మంచిది. ఇప్పటికే అమెరికా ప్రజలు, రిపబ్లికన్ పార్టీ ప్రతినిధులు ట్రంప్ పట్ల విసిగి వేసారి పోయారు. కొద్దినెలల్లో జరిగే యునైటెడ్ స్టేట్స్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ చాప చుట్టేసే అవకాశముంది. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ సంవత్సర కాలంలోనే ప్రజల మద్దతు కోల్పోయారు. కేవలం 39 శాతం ప్రజల మద్దతు గల ట్రంప్ చరిత్రలో అత్యంత చెడ్డ వ్యక్తిగా మిగిలి పోయే అవకాశముంది. ఏదిఏమైనా ట్రంప్ పూర్తికాలం అధికారంలో కొనసాగడం దుర్లభం. ట్రంప్‌ను ఇంపీచ్ చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుత తీర్పుకేవలం అమెరికన్లకు మాత్రమే కాకుండా అమెరికాకు తమ వస్తువులు ఎగుమతి చేస్తున్న పలుప్రపంచ దేశాలకు భారీ ఊరట కలిగించిందనే చెప్పాలి. సుంకాలను విధించే హక్కు కాంగ్రెస్‌కే ఉందని, అధ్యక్షుడికి లేదని అమెరికా సుప్రీం కోర్టు పేర్కొన్న నేపథ్యంలో భారత దేశం ఈ విషయంలో ఏం చేస్తుందో చెప్పలేం. వాణిజ్యఒప్పందం పై భారత్ పునరాలోచించాలి. ఇరు పక్షాలు జీరో సుంకాలనే అమలు చేయాలి. మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పేర్కొంటున్న భారత్‌ఈయూ దేశాల మధ్య కుదిరిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ వెంటనే అమలు జరగాలని, వీలైతే ఈ జూలై నుంచే అమల్లోకి రావాలని ఈయూ దేశాలు బలంగా వాంఛిస్తున్నాయి. భారత్ అమెరికాల మధ్య కుదిరిన ఇంటిరిమ్ ట్రేడ్ డీల్ పరిస్థితి డోలాయమానంగా మారింది. ప్రస్తుత పరిస్థితులను విశ్లేషిస్తున్నామని, భారత్ పేర్కొన్నా, భారత్ పై 15శాతం టారిఫ్‌లు కొనసాగుతాయని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారత్ ఇందుకు అంగీకరిస్తుందా?లేదా ఫ్యాక్ట్ షీట్‌లో ట్రంప్‌మరిన్ని మార్పులు చేస్తారా? వేచిచూడాలి. టారిఫ్‌ల వలన అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్లు దూసుకు పోతున్నాయని, సుప్రీం తీర్పు అమెరికా ప్రయోజనాలకు భంగకరమని, ఇందులో విదేశీ ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని పేర్కొంటూ, న్యాయమూర్తులను మూర్ఖులుగాను, స్వప్రయోజనాల కోసం లొంగిపోయి తీర్పు నిచ్చారని వాదించడం ట్రంప్ మూర్ఖత్వానికి పరాకాష్ట. గతంలో కూడా ఇలాగే న్యాయమూర్తులను విమర్శించినప్పుడు హద్దు దాటితే అధ్యక్షుడినైనా అరెస్టు చేస్తామంటూ హెచ్చరించిన విషయాన్ని మరచి ట్రంప్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అమెరికా అత్యున్నత న్యాయవ్యవస్థను, చారిత్రాత్మక ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే కాగలదు. తనకున్న అధికారాలను, చట్టాలలోని అనుకూలమైన సెక్షన్లను ఉపయోగించి, అన్నిదేశాల దిగుమతులపై 15శాతం టారిఫ్‌లు విధించి, భారత్ కూడా ఈ కోవలోకే వస్తుందని, తాము భారత్‌కు సుంకాలు చెల్లించబోమని, భారత్ మాత్రం తమకు సుంకాలను చెల్లించాలనే వితండవాదంతో ట్రంప్ ఇంకా అహం భావంప్రదర్శిస్తున్నారు. ఏదిఏమైనా ట్రంప్ పాలన అమెరికా చరిత్రలోఒక దుస్స్వప్నంగా మిగిలిపోయే

# ఇ ఓటింగ్.. ఒక విప్లవాత్మక అడుగు

ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి

భారతీయ ప్రజాస్వామ్యంలో కీలక ఘట్టమైన ఎన్నికల ప్రక్రియను డిజిటల్ యుగానికి అనుగుణంగా మార్చడంలో బీహార్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026లో కృత్రిమ మేధ ఆధారిత ఇ ఓటింగ్ వ్యవస్థను ప్రదర్శించి దేశవ్యాప్త చర్చనీయాంశం చేసిన ఈ మోడల్, ఇప్పటికే మున్సిపల్ ఉపఎన్నికల్లో విజయవంతంగా అమలు చేసి, రాబోయే శాసనసభ ఎన్నికలకు విస్తరించాలని సిద్ధమవుతోంది. ఇది విజయవంతమైతే ఇతర రాష్ట్రాలు కూడా ఈ మార్గం అనుసరించడం ఖాయం. ఇది కేవలం సాంకేతిక ఆవిష్కరణ కాదు, ప్రజాస్వామ్యాన్ని మరింత సమగ్రం, సమానం, సులభం చేసే సామాజిక న్యాయం. ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో ఓటు వేయాలనే కోరిక ఉన్నప్పటికీ అనివార్య పరిస్థితులు అడ్డుకుంటున్నాయి. వలస కార్మికులు, దూరప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు, వృద్ధులు, గర్భిణులు, వికలాంగులు – ఈ వర్గాలు పోలింగ్ బూత్‌లకు చేరుకోవడం కష్టం. ఫలితంగా పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తగ్గుతోంది. భౌతిక పరిమితులు ప్రజాస్వామ్యానికి ఆటంకం కాకూడదని బీహార్ ఎన్నికల సంఘం గుర్తించి, స్మార్ట్‌ఫోన్ ఆధారిత ప్రత్యేక యాప్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సౌలభ్యం కల్పించింది. ఇది డిజిటల్ ఇండియా దృష్టికోణానికి పూర్తిగా అనుగుణమైన అడుగు. ఓటు హక్కును జీవన వాస్తవాలకు అనుగుణంగా మార్చడం ద్వారా ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని నిజం చేస్తుంది. ఈ వ్యవస్థ ఆధార్ లింక్‌కు బదులు ఎలక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డు (ఎపిక్) డేటాబేస్‌ను ఉపయోగించడం గోప్యతను కాపాడుతుంది. ఫేషియల్ రికగ్నిషన్, లైవ్‌నెస్ డిటెక్షన్, డివైస్‌లెవల్ వెరిఫికేషన్, బ్లాక్‌చెయిన్ ఆధారిత ఎన్‌క్రిప్షన్ – ఈ బహుళస్థాయి రక్షణ వ్యవస్థ నకిలీ ఓట్లకు అవకాశం ఇవ్వదు. ప్రతి ఓటు ఎన్‌క్రిప్ట్ అయి బ్లాక్‌చెయిన్‌లో రికార్డ్ అవుతుంది. కాబట్టి దాన్ని మార్చడం లేదా తొలగించడం అసాధ్యం. స్మార్ట్ కాంట్రాక్ట్స్ ఈవీఎం మాదిరిగా ఓట్ల





లెక్కింపును స్వయం చాలకంగా చేస్తాయి. ఎన్నికల అధికారి డిజిటల్ సిగ్నేచర్, టూఫ్యాక్టర్ అథెంటికేషన్, హ్యాష్ వెరిఫికేషన్ లేకుండా డీక్రిప్షన్ సాధ్యం కాదు. ఏఐ ఆధారిత ఓసీఆర్ లెక్కింపు వ్యవస్థ మానవ తప్పిదాలను తగ్గించి, ఫలితాలను సత్వరం వెలువరిస్తుంది. వీడియో రికార్డులు, ఆడిట్ లాగ్స్ ద్వారా ఏ దశలోనైనా ధ్రువీకరణ సాధ్యం. ఇలాంటి బహుళ రక్షణలు ఇ ఓటింగ్‌ను నమ్మదగినదిగా, పారదర్శకంగా చేస్తాయి. అయితే, ఏ వినూత్న వ్యవస్థ అయినా సవాళ్లు లేకుండా ఉండదు. డిజిటల్ లిటరసీ తక్కువగా ఉన్న బీహార్‌లో వృద్ధులు, తొలిసారి ఓటు వేసేవారికి యాప్ వినియోగం కష్టం కావచ్చు. పాత ఎపిక్ ఫోటోలు, మసక వెలుతురు, లోరెజల్యూషన్ కెమెరాలు, ఇంటర్నెట్ అంతరాయాలు ధ్రువీకరణలో అడ్డంకులు కలిగించవచ్చు. రిటర్నింగ్ అధికారులకు డీఎస్‌సీ టోకెన్లు, బ్యాలెట్ అన్‌లాక్ వంటి వాటిపై ప్రత్యేక శిక్షణ అవసరం. గోప్యత, పారదర్శకతపై రాజకీయ నాయకుల నుంచి వ్యతిరేకత రావచ్చు. కానీ బీహార్ ఎన్నికల సంఘం నమూనా ఓటింగ్, పబ్లిక్ డెమోల ద్వారా నమ్మకం సంపాదించడం చాలా సరైన వ్యూహం. ఈ సవాళ్లను అధిగమించడం ద్వారా ఈ వ్యవస్థ మరింత బలపడుతుంది. బీహార్ ఈ చొరవతో దేశ ఎన్నికల చరిత్రలో కొత్త అధ్యాయం రాస్తోంది. ఇది విజయవంతమైతే ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగి, నిజమైన ప్రజాసమ్మతి ప్రతిబింబిస్తుంది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈ మోడల్‌ను జాతీయ స్థాయిలో అధ్యయనం చేసి, ఎన్‌ఆర్‌ఐలు, వలస కార్మికులకు విస్తరించాలి. హైబ్రిడ్ మోడల్ (రిమోట్ + బూత్), నిరంతర సైబర్ ఆడిట్స్, సమగ్ర అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం. డిజిటల్ ప్రజాస్వామ్యం కేవలం సాంకేతికత కాదు, అది ప్రతి పౌరుడి ఓటు హక్కును నిజం చేసే సామాజిక బాధ్యత. బీహార్ చూపిన మార్గం భారతదేశం మొత్తం అనుసరించాల్సిన మార్గం. జాగ్రత్తగా, పారదర్శకంగా అమలు చేస్తే ఇఓటింగ్ నిజమైన గేమ్ చేంజర్ కానుంది. ఈ అడుగు భారత ప్రజాస్వామ్యాన్ని 21వ శతాబ్దపు డిజిటల్ యుగానికి తీసుకెళ్లే చారిత్రక మైలురాయి అవుతుంది.

# పశు సంపద పెంచితేనే.. స్వచ్ఛమైన పాలు

మిద్దె సురేష్

ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్త కల్తీ పాలు ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మదిలో మెదులుతున్న సందేహం పిల్లలు త్రాగే పాల మొదలు ఇంట్లో వంటకు వాడే పదార్థాల వరకు కల్తీనే అని చెప్పవచ్చు. పెద్ద పెద్ద హోటల్స్ కూడా ప్రామాణికాలు పాటించడం లేదని ఫుడ్ కమీషన్ వారే తెలిపారు. మనం తీసుకునే ఆహార పదార్థాల నుండి ఆరోగ్యానికై వేసుకునే మందుల వరకు కల్తీ దీంట్లో ఇప్పుడు ప్రధానమైన అంశం కల్తీ పాలు. వివిధ రసాయనాలతో నాసిరకం పదార్థాలతో పాలు తయారు చేస్తున్నారని ఆరోపణ, దాంట్లో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లో కల్తీ పాలు తాగి ఆస్పత్రి పాలు అయిన చిన్నారుల, పెద్దల పరిస్థితి చూస్తూనే ఉన్నాం. అనారోగ్యులు శక్తి కోసం పాలు తీసుకుంటారు, ఆ పాలలో కూడా నాణ్యత లేదు అంటే వారి ఆరోగ్య పరిస్థితి ఏంటో మనమే అర్థం చేసుకోవాలి. పెరిగిన ప్రపంచీకరణలో అంతరించిపోతున్న పశు సంపద పెరుగుతున్న జనాభాకు సరిపోను మంచి పాలు అందడం లేదు. వీటిలో స్వచ్ఛమైన పాలు ఏవో కల్తీ ఏవో తెలియకా కల్తీ పాలు త్రాగి అనేక రోగాల బారిన పడుతున్నారు. స్వచ్ఛమైన గేదె పాలు చూద్దామన్న కనిపించడం లేదు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో పశు సంపద వ్యవసాయంతో తులతూగుతూ రైతులకు ఆర్థిక ఆదాయంతో వెన్నుదన్నుగా నిలిచింది. క్రమంగా పెరిగి ప్రపంచీకరణలో వ్యవసాయ భూమి తగ్గడంతో పాటు వ్యవసాయం చేసే వారు కూడా తగ్గుతున్నారు. రైతులకు జీవనాధారమైన వ్యవసాయం భూమిని నమ్ముకొని సాగు చేసిన అధిక దిగుబడి రాక తప్పని పరిస్థితులలో అనేక రసాయన ఎరువులు వాడుతున్నారు, ఇలా వాడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ ఎరువులు రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చి వాటిపై అవగాహన కల్పించాలి. రసాయనాలతో పండించిన పంటలో నాణ్యతతో పాటు రుచిని కూడా కోల్పోతుంది. ప్రస్తుత సమాజంలో కొంత మందికి వ్యవసాయ భూమి ఉన్న వ్యవసాయం చేయడానికి నామోషిగా భావిస్తూ ఉద్యోగాలకై పట్టణ ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు కానీ భవిష్యత్తు కాలంలో వ్యవసాయానికి ప్రాధాన్యత పెరుగుతుంది. దాంట్లో ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయానికి డిమాండ్ పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికీ సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన కూరగాయలు, పంటకు అధిక ప్రాధా



న్యత ఇస్తున్నారు ప్రజలు. భవిష్యత్తు కాలంలో కూడా రసాయనాలు లేకుండా పండించిన పంటకు మంచి ఆధారణ ఉంటుంది. సేంద్రియ వ్యవసాయం పెరుగుతే పశు సంపద కూడా పెరుగుతుంది. ఎందుకంటే వ్యవసాయానికి పశు సంపదకు అవినాభావ సంబంధం ఉంటుంది. పశు సంపదను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు రైతులకు రాయితీలు ఇస్తున్న సద్వినియోగం చేసుకోవడము లేదు. భవిష్యత్తుతరం యువ రైతులదే కాబట్టి వారు సంపూర్ణ అక్షరాస్యులు. వారికి పరిజ్ఞానంతో అభివృద్ధి గడించాలని కోరుకుంటూ, రైతులు నష్టపోకుండా సేంద్రియ వ్యవసాయం, పశు సంపదను పెంచుతూపోతే లాభాల బాటలో ముందుకుపోయే అవకాశం ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్లాస్టిక్‌ను రసాయనాలను అదుపు చేయాలని చెప్పుతునే సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట వేస్తుంది, అదే విధంగా వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తున్న యువతకు ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలబడితే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పాలు ఆహార పదార్థాలు అందించవచ్చు. పాడిరైతులకు అనేక రాయితీలు, సంక్షేమం ప్రభుత్వం అందిస్తున్న వాటిపై అవగాహన లేక ఉపయోగించుకోవడం లేదు. రైతులకు రాయితీ సంక్షేమం చేరువ చేసే బాధ్యత సంబంధించిన వ్యవసాయ అధికారులపైనే ఉంది. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో రైతు సదస్సులు నిర్వహించాలి. పశు సంపద పెంపుదలకు లక్ష్యంతో పని చేయాలి ప్రభుత్వాలు. కల్తీని నియంత్రిస్తేనే నిజమైన పాడి. రైతులకు న్యాయం కూడా జరుగుతుంది. ప్రజా ఆరోగ్యం కుదట పడుతుంది. వ్యవసాయం లాభదాయకమైనప్పుడు వ్యవసాయ ఉత్పత్తులను చేయడానికి యువతరం ముందుకు వస్తుంది.

కల్తీపాలతోపాటు కల్తీ ఆహార పదార్థాలను తయా రు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకునే విధంగా కొత్త చట్టాలు తీసుకువచ్చినప్పుడే ప్రజలకు నాణ్యమైన పోషకాహా రం అందించగలం. ప్రపంచంలో 33 శాతం పశు సంపద భారత దేశంలో ఉన్న ప్రజలందరికి సహజమైన పాలు దొరకటం లేదు. యాంత్రిక పెరుగుదల వల్ల సాంప్రదాయ పశు సంపద, వ్యవసాయం క్రమంగా పల్లె ప్రాంతాలలో మందగిస్తుందని చెప్పాలి. వ్యవసాయ ఆధారిత ప్రాంతాలైన ఆంధ్ర, తెలంగాణలో కూడా స్వచ్ఛమైన పాలకొరత ఉందని చెప్పడానికి ప్రస్తుత సంఘటనలే నిదర్శనం. గేదె పాలు సాధారణమైన ధర ఉన్న ఆవు, మేక, గొర్రె పాలకు విపరీతమైన డిమాండ్ ఉంది, అందుకే పాడి పంటల వైపు యువత రావాలి. భవిష్యత్తులో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు పశు,


27-2Pg5.qxd:27-2Pg5.qxd 1/1/02 6:19 AM Page 1



# ఇన్‌స్టాలో మోడీ ఫాలోవర్లు 10 కోట్లు

## ప్రపంచ రికార్డు సృష్టించిన భారత ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. 100 మిలియన్ల (10 కోట్లు) ఫాలోవర్ల మైలు రాయిని దాటిన తొలి ప్రపంచ నేతగా ఆయన చరిత్రకెక్కారు. 2014లో ఇన్‌స్టాగ్రామ్ లో చేరిన మోదీ, దశాబ్ద కాలంలో ఈ అరుదైన ఘనతను సాధించడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాధినేతలతో పోలిస్తే ప్రధాని మోదీ ఫాలోవర్ల సంఖ్య అత్యధికంగా ఉంది. రెండో స్థానంలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (43.2 మిలియన్లు) కంటే మోదీకి రెట్టింపునకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. తర్వాతి ఐదుగురు ప్రపంచ నేతల ఫాలోవర్ల సంఖ్యను కలిపినా కూడా మోదీ సంఖ్యను అందుకోలేకపోవడం గమనార్హం. ఈ జాబితాలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. దేశీయంగా కూడా ఇతర రాజకీయ నాయకుల కంటే మోదీ చాలా ముందంజలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సుమారు 16.1 మిలియన్ల ఫాలోవర్లతో రెండో స్థానంలో ఉండగా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 12.6 మిలియన్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు.



ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలోనూ మోదీకి భారీ ఫాలోయింగ్ ఉంది. ఎక్స్ (ట్విట్టర్)లో ఆయనకు 106.2 మిలియన్ల మంది, ఫేస్‌బుక్‌లో 54 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. సోషల్ మీడియా లోనే కాకుండా, ప్రపంచ నేతల ఆమోద రేటింగుల్లోనూ మోదీ అగ్రస్థానంలో నిలుస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి ఆరంభంలో అమెరికాకు చెందిన మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన సర్వేలో మోదీ 67 శాతం అప్రూవల్ రేటింగ్‌తో మొదటి స్థానంలో నిలిచారు. ఇదే సర్వేలో ట్రంప్ 40 శాతం రేటింగ్‌తో 11వ స్థానంలో ఉన్నారు.



# ట్రంప్‌కు షాక్

## అక్రమ వసలదారుల తరలింపు అక్రమం

## తప్పుపట్టిన ఫెడరల్ కోర్టు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ వలసదారులను ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది. ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బ్రియాన్ మర్ఫీ ఈ మేరకు తీర్పునిచ్చారు. అధికారం చేపట్టినప్పటి నుంచి అక్రమ వలసదారులపై ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వలసదారులను యుఎస్ నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. తరలింపు ఎదుర్కొంటున్న వలసదారులు దీనిపై కోర్టులో దావా వేయగా, తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా అక్రమ వలసదారులకు ముం దస్తు నోటీసులు, తగిగన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్టవిరుద్ధమని తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల పాలు సమయం ఇచ్చింది.

# కాలపరీక్షను తట్టుకొన్న భారత్-ఇజ్రాయెల్ బంధం

## ఇరుదేశాల మధ్య పలు అవగాహన ఒప్పందాలు

## ఇక ఇజ్రాయెల్‌లో కూడా యుపిఐ సేవలకు ఎంఒయు

**జెరూసలెం, ఫిబ్రవరి 26:** భారత్ ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు సవాళ్లను తట్టుకుని కాలపరీక్షకు నిలిచాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఈ బంధం ఎంతో బలమైనదని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని శాంతి, ఆవిష్కరణ, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. జెరూసలేంలో గురువారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఇరుదేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) జరిగాయి. కృత్రిమ మేథ, క్వాంటం, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో సహకారాన్ని వేగవంతం చేసేందుకు క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలను వినియోగించేందుకు ఒప్పందం కుదరడం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో సహకారానికి సుదీర్ఘ చరిత్ర ఉందని, దీన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు ప్రధాని చెప్పారు. ఇజ్రాయెల్ సహకారంతో భారత్‌లో ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ విజయవంతం కావ డంతో వాటి సంఖ్యను 100కు పెంచుతా మన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు ఇస్తామని పేర్కొన్నారు. మొత్తంగా 27 రంగాల్లో పరస్పర సహకారం అందించేందుకు ఉభయదేశాలు సిద్ధం కావడం హర్షణీయ మన్నారు. ఉగ్రవాదంపై ఇరుదేశాల వైఖరి స్పష్టంగా ఉందని, దానికి ప్రపంచంలో చోటు లేదని మోదీ స్పష్టంచేశారు. గాజా శాంతి ప్రణా ళిక ద్వారా శాంతికి మార్గం ఏర్పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇచ్చిందని పునరుద్ఘాటించారు. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ చారిత్రక గడ్డపై అడుగుపెట్టడం గర్వంగా, భావోద్వేగంగా ఉందని మోదీ అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో ప్రసంగించే అవకాశం కల్పించినందుకు, స్పీకర్ మెడల్‌తో సత్కరించినందుకు ఆ దేశ ప్రధాని నెతన్యాహుకు, ఇజ్రాయెల్ ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన చిన్నదే అయినప్పటికీ, అది అసాధారణంగా ఫలవంతమైందని, హృదయా లను కదిలించిందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు.



గురువారం జెరూసలేంలో చర్చల అనంతరం ఏర్పాటు చేసిన మీడియా మీట్‌లో మాట్లాడుతూ ఒక అద్భుతమైన పర్యటన. పర్యటన ముగింపు కూడా అంతే అద్భుతంగా ఉంది. నిన్న ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో మోదీ చేసిన ప్రసంగం అందరి కళ్లను చెమర్చేలా చేసిందని నెతన్యాహుఅన్నారు. ఇరు దేశాల్లోని ప్రతిభావంతుల మధ్య సహకారం గురించి చర్చించామని, వాటిని నిర్దిష్ట ప్రణాళికలుగా మారుస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా భారత్‌లో ప్రభుత్వ స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు. భారత పర్యటనకు రావాలని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ప్రధానిమోడీ ఆహ్వానించారు. ఇది ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం చాలా సమర్థవంతంగా పనిచేస్తోందని నెతన్యాహు కితాబిచ్చారు. ఆవిష్కరణలను అందిపుచ్చుకున్న వారికే భవిష్యత్తు ఉంటుంది. భారత్, ఇజ్రాయెల్ గర్వించదగిన ప్రాచీన నాగరికతలు భవిష్యత్తును అందిపుచ్చుకోవడానికి మేం నిశ్చయించుకున్నాం. కలిసికట్టుగా మరింత అభివృద్ధి సాధించగలమని అన్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్, ప్రెసిషన్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరి సామ ర్థ్యాన్ని వెలికితీయవచ్చని నెతన్యాహు అన్నారు.

# స్వరం మార్చిన కెనడా

**ఒట్టావా, ఫిబ్రవరి 26:** జస్టిన్ ట్రూడో హయాంలో ఒడుదొడుకులకు గురైన భారత్-కెనడా సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నాయి. ప్రస్తుత ప్రధాని మార్క్ కార్నీ భారత్‌తో స్నేహానికి మొగ్గు చూపుతున్నారు. ఆయన మన దేశ పర్యటనకు రానున్నారు. ఇలాంటి సమయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. మన ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను కెనడా అధికారులు వెనక్కి తీసుకున్నారు. రెండేళ్ల క్రితం.. కెనడా ఎన్నికల్లో విదేశీ శక్తులు జోక్యం చేసుకున్నాయంటూ అక్కడి విపక్షాలు ఆరోపించాయి. దాంతో అప్పటి ట్రూడో ప్రభుత్వం ఒక స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ క్రమంలో జరగిన దర్యాప్తులో భారత్ పేరును చేరుస్తూ కెనడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో రెండు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. అయితే ఈ ఆరోపణలను భారత్ ఖండించింది. ఇతర దేశాల ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకోవడం భారత్ విధానం కాదని తేల్చి చెప్పింది. అది జరిగిన కొన్ని రోజులకే ట్రూడో ఎత్తులకు షాక్ తగిలింది. కెనడా రాజకీయాల్లో భారత్ ఎలాంటి జోక్యం చేసుకోలేదని దర్యాప్తులో తేటతెల్లమైంది. 2021 నాటి ఎన్నికలను ప్రభావితం చేసేలా న్యూఢిల్లీ ప్రయత్నాలు చేసినట్లు తమ దృష్టికి రాలేదని కెనడాలో ఎన్నికలను పర్యవేక్షించిన ఓ సీనియర్ అధికారి కమిషన్‌కు వెల్లడించారు. ఇప్పుడు ఆ ఎన్నికల జోక్యం అంశంపైనే కార్నీ ప్రభుత్వం స్పందించింది. తమ దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో భారత్ జోక్యాన్ని తాము విశ్వసించడం లేదని కెనడా అధికారి వెల్లడించారు. అదే విశ్వసిస్తే తమ ప్రధాని భారత పర్యటనకు వెళ్లే అవకాశమే లేదన్నారు. 'ఈ అంశాలపై మేం భారత ప్రభుత్వంతో సమగ్ర చర్చలు జరిపాం. విదేశీ జోక్యాన్ని నివారించేలా మా వద్ద మెరుగైన భద్రతా చర్యలు ఉన్నాయి' అని సదరు అధికారి మీడియాతో మాట్లాడారు.



# గంగమ్మ సాక్షిగా ఒక్కటైన మెక్సికో జంట



**వారణాసి, ఫిబ్రవరి 26:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేవాళ్లు ఈ ప్రపంచంలోని చాలా దేశాల్లో ఉన్నారు. తాజాగా రూయిజ్ కాబోల్ , గొంజాలో మిగ్వెల్ జంట సైతం ఇదే ఆలోచనతో మెక్సికోనుంచి వారణాసికి వచ్చింది. అస్సీ ఘాట్ వద్ద నీటిపై తేలుతున్న పడవలో వేదమంత్రాల నడుమ అగ్ని సాక్షిగా వివాహం చేసుకున్నారు. మెక్సికన్ సంప్రదాయానికి భిన్నంగా విన్నూత రీతిలో ఈ జంట వివాహం జరిగింది. వరుడు ధోవతి, కుర్తా వేసుకుని తలపాగా ధరించగా వధువు బనారస్ చీరలో మెరిసిపోయింది. ఆచార్య దీపక్ పాండే పెళ్లి మంత్రాలు చదివారు. దేశ విదేశీ పర్యా టకులు ఘాట్ వద్ద గుమికూడి ఈ వేడుకను ఆసక్తిగా తిలకించారు. కొత్తజంటపై పలువురు పూలవర్షం కురిపించారు.



# తొమ్మిదేళ్ల విద్యార్థిని గుండెపోటుతో మృతి

**జైపూర్, ఫిబ్రవరి 26:** రాజస్తాన్‌లోని నగౌర్ జిల్లాలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్న 9 ఏళ్ల విద్యార్థిని గుండెపోటుతో మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన సోమవారం ఉదయం గోటాన్ పట్టణంలో జరిగింది. తాల్నాపూర్‌కు చెందిన అయిదో తరగతి విద్యార్థిని దివ్య బపేడియా స్కూల్ మైదానంలో ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలింది. ఉదయం స్కూల్ ప్రార్థనలు జరగడానికి ముందు తోటి విద్యార్థులతో కలిసి ఆడుతూ కనిపించిన ఆ అమ్మాయి అకస్మాత్తుగా కిందపడిపోవడం అనుమానాలకు తావుతీసింది. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఆ బాలికను స్కూల్ సిబ్బంది తీసుకెళ్లింది. అప్పటికే ఆ చిన్నారి మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. బహుశా గుండెపోటు వల్ల ఆ అమ్మాయి మరణించి ఉంటుందని డాక్టర్లు అనుమానం వ్యక్తం చేశారు. స్కూల్ ఆవరణలో దివ్య ఆడుకుంటున్న సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారు. ఆడుతూనే ఆమె ఒక్కసారి కిందపడిపోయినట్లు ఆ ఫుటేజ్‌లో ఉన్నది. గతంలో ఆ విద్యార్థినికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని, శరీరంపై గాయాలు కూడా లేవని, ప్రాథమిక అంచనా ద్వారా కార్డియాక్ అరెస్టు జరిగినట్లు తెలుస్తోందని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇంచార్జ్ డాక్టర్ సుక్రామ్ తెలిపారు. పోస్టుమార్టమ్ నిర్వహించేందుకు నిరాకరించడంతో ఆ బాలిక మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.


# ఎన్సీఇఆర్టీ పుస్తకంపై తక్షణ నిషేధం

## సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మంటగలిపేలా పాఠ్యపుస్తకాల్లో అభ్యంతరకర అంశాలను ప్రచురించిన ఎన్‌సీఈఆర్‌టీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో న్యాయ వ్యవస్థలోని అవినీతిపై చేర్చిన అధ్యాయాన్ని తీవ్రంగా పరిగణించిన అత్యున్నత న్యాయ స్థానం ఆ పుస్తకంపై తక్షణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది కేవలం పొరపాటు కాదు న్యాయవ్యవస్థను కించపరిచేలా చేసిన ఉద్దేశపూర్వక కుట్ర అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. ఎన్‌సీఈఆర్‌టీ ప్రయోగించిన బుల్లెట్ తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు అని మండిపడ్డారు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబోమని, జవా బుదారీతనం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. కోర్టు ఆగ్రహాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బేషరతుగా క్షమాపణలు కోరారు. ఈ పాఠ్యాంశాన్ని ప్రభుత్వం ఏమాత్రం సమర్థించడం లేదని, పబ్లిక్ నోటీసు ద్వారా క్షమాపణలు చెబుతామని వెల్లడించారు. ఇప్పటికే వివాదాస్పద పుస్తకాల పంపిణీని నిలిపివేసి, వెబ్‌సైట్ నుంచి కూడా ఆ పాఠాలను తొలగించామని కోర్టుకు వివరించారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు ఈ వివాదాన్ని కోర్టు దృష్టికి తీసుకురావడంతో సుప్రీంకోర్టు దీనిని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఈ కేసులో తదుపరి పరిణామాలు మార్చి 11న జరిగే విచారణలో వెల్లడికానున్నాయి.




# ఆపరేషన్ సింధూర్ ఎస్-400 రిలీజ్ చేసిన ఎయిర్‌ఫోర్స్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్‌కు చెందిన లైవ్ యాక్షన్ వీడియోను గురువారం భారతీయ వైమానిక దళం విడుదల చేసింది. గత ఏడాది పాకిస్థాన్‌తో జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎస్400 మిస్సైల్ వ్యవస్థ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. అయితే తొలిసారి ఈ క్షిపణి ఫైరింగ్‌కు చెందిన వీడియోను రిలీజ్ చేస్తున్నట్లు ఐఎఎఫ్ పేర్కొన్నది. సైనిక చరిత్రలోనే ఈ మిస్సైల్ వ్యవస్థ ఓ రికార్డును స్థాపించినట్లు పేర్కొన్నది. చాలా దూరం నుంచి గగనతలం లోనే విమానాన్ని షూట్ చేసినట్లు ఐఎఎఫ్ తన వీడియో ద్వారా వెల్లడించింది. రష్యా తయారీకి చెందిన ఎస్400 డిఫెన్స్ సిస్టమ్ ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన ఓ యుద్ధ విమానాన్ని నేల కూల్చింది. సుమారు 300 కిలోమీటర్ల దూరం లో ఉన్న టార్గెట్‌ను ఎస్400 క్షిపణి కూల్చినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ భూభాగంలో ఆ విమానాన్ని కూల్చివేసినట్లు అంచనా వేస్తున్నారు. అయితే ఆ ఘటనకు చెందిన రాడార్ దృశ్యాలను ఈ వీడియో ద్వారా రిలీజ్ చేశారు. వాస్తవానికి ఈ వీడియోలో ఉన్నది ఆపరేషన్ సింధూర్‌కు చెందిన ఒరిజినల్ మిస్సైల్ ఫుటేజ్ కాదని, కానీ వాయు శక్తి విన్యాసాల ప్రమోషన్ కోసం ఈ వీడియోను రూపొందించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్‌లోని పోక్రాన్‌లో ఫిబ్రవరి 27వ తేదీ నుంచి వాయు శక్తి విన్యాసాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రమోషనల్ వీడియోను రిలీజ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకి స్థాన్‌కు చెందిన డజన్ విమా నాలను కూల్చినట్లు గత అక్టోబర్‌లో ఐఎఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

# 20యేళ్ల స్నేహానికి గుర్తుగా అరుదైన పుష్పానికి మోడీ పేరు



**జెరూసలెం, ఫిబ్రవరి 26:** భారత ప్రధాని నరేంద్ర మోడీకి మరో అరుదైన గౌరవం దక్కింది. ఇజ్రాయెల్‌లోని ఓ ఫ్లవర్ గార్డెన్‌లో కొత్తగా అభివృద్ధి చేసిన వేగంగా పెరిగే తెల్లని క్రిసాన్తిమం అనే పుష్పానికి ప్రధాని గౌరవార్థం 'మోడీ' అని నామకరణం చేశారు. 2017లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇజ్రాయెల్‌కు వెళ్లిన మొదటి ద్వైపాక్షిక సందర్శన సందర్భంగా జరిగిన ప్రత్యేక సంజ్ఞగా పరిగణించబడింది. ప్రధాని మోడీ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి ఎయిర్ పోర్టు నుంచి జెరూసలెంకు వెళ్లే మార్గంలో ఈ ఫ్లవర్ ఫార్మ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ ఫామ్‌లో కొత్తగా అభివృద్ధి చేసిన క్రిసాన్తిమమ్ అనే పుష్పానికి ప్రధాని గౌరవార్థం మోడీ అనే నామకరణం చేశారు. అనంతరం ఆయనకు పుష్పం మొదటి గుత్తిని అందచేశారు. ఇది ఇరు దేశాల మధ్య స్నేహ ం, వ్యవసాయ సహకారానికి చిహ్నంగా నిలిచింది. ఇక తాజాగా ప్రధాని మోడీ మరోసారి ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన బిజీబిజీగా గడుపుతున్నారు. జెరూసలెంలో హోలోకాస్ట్ మెమోరియల్‌ను సందర్శించారు. నాజీల నరమేధంలో బలైన యూదులకు ఘన నివాళి అర్పించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుతో కీలక చర్చలు జరుపుతున్నారు మోడీ. కీలక ఒప్పందాలపై ఇరుదేశాలు సంతకాలు చేయబోతున్నాయి.



# ఛాబహార్‌కు నిధులు కేటాయింపులు సున్నా

## భారత్ బడ్జెట్ కేటాయింపులపై ఇరాన్ అసంతృప్తి

**టెహ్రాన్, ఫిబ్రవరి 26:** భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపును పూర్తిగా తొలగించడంపై ఇరాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హిందూ మహాసముద్రాన్ని మధ్య ఆసియాతో అనుసంధానించే ఈ బంగారు ముఖద్వారం విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం నిరాశపరిచిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యాఖ్యానించారు. గత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు కోసం మొదట రూ.100 కోట్లు కేటాయించి, ఆ తర్వాత సవరించిన అంచనాల్లో దాన్ని రూ.400 కోట్లకు పెంచిన కేంద్రం, ఈసారి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. తాము నిధులు నిలిపివేయలేదని, 10 ఏళ్ల ఒప్పం దంలో భాగంగా చెల్లించాల్సిన 120 మిలియన్ డాలర్ల మొత్తాన్ని ఇప్పటికే పూర్తిగా చెల్లించేశామని స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి కొత్తగా నిధులు కేటాయించాల్సిన అవసరం లేదని వివరించింది. ఈ నిర్ణయం వెనుక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ఆంక్షల ప్రభావం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై కఠినంగా వ్యవహరిస్తామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో భారత్ ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. చాబహార్ ప్రాజెక్టుకు ఉన్న ఆంక్షల మినహాయింపు గడువు కూడా ఏప్రిల్ 26తో ముగియనుండటం ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా ఆఫ్ఘనిస్థాన్, మధ్య ఆసియా దేశాలకు సరుకు రవాణా చేయడానికి భారత్‌కు చాబహార్ పోర్టు అత్యంత కీలకం. ఈ ప్రాజెక్టు నుంచి భారత్ వెనక్కి తగ్గితే, ఆ ప్రాంతంలో చైనా తన ప్రాబల్యాన్ని మరింత పెంచుకునే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## నేడు ప్రచండ్ యుద్ధ హెలికాప్టర్‌లో ముర్ము గగన విహారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాజస్థాన్‌లో పర్య టించనున్నారు. పర్య టనలో భాగంగా శుక్రవారం ఆమె జైసల్మేర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ ప్రచండ్‌లో గగన విహారం చేయనున్నారు. అనంతరం భారత్ - పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని పోఖ్రాన్‌లో వైమానిక దళం ఆధ్వర్యంలో వాయు శక్తి పేరిట నిర్వహించనున్న విన్యాసాలను వీక్షించనున్నారు.


## రన్యారావుకు మరిన్ని చిక్కులు



**బెంగళూరు, ఫిబ్రవరి 26:** అక్రమంగా బంగారం తరలించిన కేసులో అరెస్టయిన కన్నడ నటిరన్యారావు మరిన్ని చిక్కుల్లో పడింది. మొత్తం రూ.102 కోట్ల బంగారం స్మగ్లింగ్ కేసులో ఆమెపై ఆరోపణలు రాగా తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో ఆమె పేరు కూడా ఉంది. స్మగ్లింగ్ సిండికేట్ ఒక ఏడాదిలో 127 కిలోల బంగారాన్ని భారత్‌కు స్మగ్లింగ్‌చేసిందని ఆరోపణలువచ్చాయి. తమ హ్యాండ్లర్లు, ఆభరణాల వ్యాపారులు దానిని దేశీయమార్కెట్‌లోకి చొప్పించారని ఈడీ దర్యాప్తులో గుర్తించింది. దాంతో బెంగళూరులోని పీఎంఎల్‌ఏ కోర్టులో ఈడీఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అందులో రన్యారావు పేరుతోపాటు ఆమె సహాయకుడిగా భావిస్తోన్న తరుణ్ కొండూరు, బళ్లారికి చెందిన గోల్డ్ డీలర్ సాహిల్ జైన్ పేర్లను చేర్చింది.

## కేరళ స్టోరీ2 సినిమా విడుదలపై హైకోర్టు స్టే

**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** కేరళ స్టోరీ2 సినిమా విడుదలపై కేరళ హైకోర్టు స్టేవిధించింది. శుక్రవారం విడుదల కావాల్సిన కేరళ స్టోరీ2 సినిమాను నిలిపివేసింది. సెన్సార్ బోర్డు తీరుపై కేరళ హైకో ర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమాలో వివాదాస్పద అంశాలు ఉన్నాయని, సినిమా సరిగ్గా చూడకుండానే అనుమతి ఎలా ఇచ్చారంటూ సెన్సార్ బోర్డుపై కోర్టు మండిపడింది. ఫిర్యాదులను సెన్సార్ బోర్డు పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించింది. పిటిషనర్లు ఇంటీరియమ్ అప్లికేషన్ ద్వారా అదనపు డాక్యుమెంట్స్ సబ్‌మిట్ చేయడానికి అవకాశం కల్పించింది. 30 నిమిషాలకు పైగా వాదోపవాదాలు నడిచాయి. అనంతరం కోర్టు విచారణను వాయిదా వేసింది.




## ఇరాన్‌కు జెడి వాన్స్ వార్నింగ్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. సైనిక చర్యకు సంబంధించి తమ బెదరిం పులను ఇరాన్ సీరియస్ తీసుకోవాలన్నారు. వాన్స్‌ఫ్యాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ చెత్త పాలకుల చేతు ల్లో అణ్వాయుధాలు ఉండటం సరికాదంటూ ఇరాన్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దౌత్య చర్చలను అమెరికా బలహీనతగా చూడొద్దంటూ హెచ్చరించారు. తమ అధ్యక్షుడు ట్రంప్ దౌత్యపరమైన మార్గాలనే ఇష్టపడతారంటూనే.. ఆయన వద్ద మరిన్ని ఎంపికలు కూడా ఉన్నాయంటూ బెదరింపులకు పాల్పడ్డారు. ఈ క్రమంలోనే గురువారం జెనీవాలో ఇరుదేశాలు మరోమారు చర్చలకు సిద్ధమయ్యాయి.

## మోడీ పర్యటన ముగిసిన వెంటనే ఇరాన్‌పై అమెరికా దాడి: ఒవైసీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి26:** రెండు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ వెళ్లిన ప్రధానమంత్రి మోడీపై స్వదేశంలో రాజకీయ వేడి రాజుకుంది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని పర్యటన తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని పర్యటన ముగిసిన వెంటనే అంతర్జాతీయంగా పెనుమార్పులు సంభవించే అవకాశం ఉందంటూ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పర్యటన ముగిసిన వెంటనే ఇరాన్‌పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందని అన్నారు.

## కొత్తరాజకీయ పార్టీపేరు త్వరలోనే వెల్లడిస్తా: శశికళ



**చెన్నై, ఫిబ్రవరి 26:** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వి.కె. శశికళ తన రాజకీయ పునరాగమనాన్ని ఖాయం చేస్తూ సంకేతాలిచ్చారు. వారం రోజుల్లో తన కొత్త రాజకీయ పార్టీ పేరును వెల్లడిస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడిన ఆమె, పార్టీ ప్రారంభానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.



అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కూటమి కౌన్సిల్ సభ్యులు

# వైకాపా కౌన్సిల్ సభ్యుల తీరు, చైర్మన్ ఏకపక్ష ధోరణి బాధాకరం

## ప్రభుత్వ విప్ పంచుమర్తి అనురాధ

**సచివాలయం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా కౌన్సిల్‌లో వైసీపీ సభ్యులు ఏ రకమైన నాటకాలు ఆడుతూ ప్రభుత్వం చెప్పే సమాధానాలు వినకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తెలిపారు.గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెషన్స్ అన్నీ కూడా వాళ్ళు తీసి పక్కన పెడుతూ సబ్జెక్టు దారి మళ్ళిస్తున్నారని తెలిపారు.తిరుపతి కల్తీ లడ్డూపైన షార్ట్ డిస్కషన్స్ జరగాల్సి ఉంది ప్రభుత్వం తరపున దేవదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్టేట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంది. మంత్రి స్టేట్‌మెంట్ కాపీలు 150తయారుచేసి సభ్యులకు ఇవ్వండి అని చెప్పి చైర్మన్ నోటిస్ కూడా ఇవ్వడం జరిగింది.ఇంత జరిగిన తర్వాత మంత్రి స్టేట్‌మెంట్ ఇవ్వడానికి వీల్లేదు ముందు వైసీసీ పభ్యులు మాట్లాడాతారు అని మంత్రిని అవమానించే విధంగా ప్రభుత్వాన్ని అవమానించే విధంగా వైసీపీ సభ్యుల ప్రవర్తన దానికి చైర్మన్ చప్పట్లు కొట్టారు.క్వశ్చన్ హావర్ కూడా వన్ అండ్ హాఫ్ చేసిన చైర్మన్,పనికట్టుకొని వాయిదాల మీద వాయిదాలువేస్తూ క్వశ్చన్ హావర్ కూడా జరగనివ్వకుండా చేశారు.కౌన్సిల్లో ఓ పెద్దాయన బిజేపిలో సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తి,బిజేపి రాష్ట్ర ప్రెసిడెంట్‌గా పనిచేసిన సోము వీర్రాజు కి ఒక స్టేటస్ ఉంది.ఆయన క్వశ్చన్ హావర్ జరిపించండి అని చైర్మన్ అడిగిన ఆయనపై మూకుమ్మడి దాడికి తెగబడ్డారు.చేతులు జోడించి చైర్మన్ ని ఆయన అడగడం మాకే బాధ అనిపించింది.ఇంత పెద్దాయన ఇంత రిక్వెస్ట్ చేయాల్సిన పరిస్థితి ఈ వైసీపి సభ్యులు తీసుకొచ్చారు. తిరుపతి లడ్డూ కల్తీల విషయం మీద మేము వెనక్కి వెళ్ళే ప్రసక్తేలేదు ప్రభుత్వం తరపున ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టంచేశారు.ఒకటి కాదు రెండు కాదు ఐదారు సార్లు కౌన్సిల్లో చెప్పడం జరిగింది అయినా కూడా వాళ్ళు వినిపించుకోలేదు.దేవాలయాల్లో కల్తీ నెయ్యితో భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రవర్తించింది.బయట మార్కెట్లో కిలో ఆవునెయ్యి దాదాపు రూ.2000లు ఉంది,అలాంటిది కేవలం కిలో రూ.329లకే కొన్నారంటే అది ఖచ్చితంగా కల్తీ నెయ్యేనని స్పష్టం చేశారు.ఇకనైనా ప్రభుత్వం అన్ని దేవాలయాలకు ఒక నిర్దిష్ట ధరకు నెయ్యి కొని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిన్న పులివెందులలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నందిపల్లిలోని శ్రీనందీశ్వరాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట,కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్నారు.అక్కడి పూజారి ఇచ్చినటువంటి తీర్థాన్ని స్వీకరించకుండా కిందకి వదిలేయడం అదేవిధంగా గోత్రనామాలు చెప్పకుండా అవహేళన చేయడం అగ్ని గుండంలో వేయాల్సినటువంటి వస్తువుల్ని తిరిగి మళ్ళీ పూజారికి ఇవ్వడం జరిగింది.

# అసైన్డ్ భూముల చట్ట సవరణకు శాసనసభ ఆమోదం

**విజయవాడ.ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** అసైన్డ్ భూముల చట్ట సవరణకు శాసనసభ ఆమోదం తెలిపింది.సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతై క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు లీజు ద్వారా అసైన్డ్ భూముల కేటాయింపు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదికి రూ.31 వేలు.. రెండేళ్లకోసారి 5 శాతం వరకు పెంపు చేసామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు క్లీన్ ఎనర్జీ చాలా కీలకమని అనగాని అన్నారు. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కొన్నిచోట్ల అసైన్డ్ భూములు అవసరం అన్నారు. అసైన్‌దారుల పూర్తి అనుమతితోనే లీజు తీసుకుంటామని తెలిపారు.భూముల లీజు ద్వారా అసైన్‌దారులకు అదనపు ఆదాయం వస్తుందని మంత్రి అన్నారు. అసైన్డ్ భూముల చట్ట సవరణతో రూ.10 లక్షల కోట్ల విలువైన క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉందని అనగాని తెలిపారు. ప్రాజెక్టుల ఏర్పాటుతో 7.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి అనగాని వివరించారు.ఈ బిల్లుపై పలువురు శాసన సభ్యులు మాట్లాడిన తరువాత ఏకగ్రీవంగా ఆమోదించారు.

# సీమ ఎత్తిపోతల దుష్ప్రచారంపై శివమెత్తిన మంత్రి నిమ్మల

**సచివాలయం,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** రాయలసీమ ఎత్తిపోతల పథకం మధ్యలో ఆగిపోవడానికి ముమ్మాటికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కారణమని రాష్ట్ర జల వనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తాడు.గురువారం మండలిలోల వైకాపా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి రామానాయుడు సుదీర్ఘ సమాధానం చెప్పారు.రాయలసీమ లిఫ్ట్ పేరు చెప్పి గుంతలు,మట్టివంటి పనులుచేసి,ఐదేళ్ళలో ఒక్క చుక్క నీరు కూడా తీసుకురాలేదు.గాలేరు-నగరికి హంద్రీనీవా లింక్ పేరు చెప్పి,పైపులు తెచ్చి ప్రాజెక్టు సైట్‌లో పెట్టారు.తర్వాత మట్టి పనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారు.ఇక్కడ కూడా ఒక్క చుక్క నీరు ఇవ్వలేక పోయారని ఎద్దేవ చేశారు. రాయలసీమలోని 17లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను కంటిన్యూ చేస్తున్నామని,రూ.3850కోట్ల వ్యయంతో హంద్రీ నీవా ద్వారా కృష్ణా జాలలని 730కిమీ తీసుకెళ్ళి శివారు భూములను సైతం సశ్యశ్యామలంగా చేస్తున్నామన్నారు.మంత్రి నిమ్మల రామానాయుడు.నేడు సీమలోని జలాశయాలన్ని నిండుకుండల్లా జలకళతో చూడముచ్చటగా ఉన్నాయన్నారు.నాటి కృష్ణదేవరాయల కాలంలో తటాకాలన్నీ ఏమాదిరిగా ఉన్నాయో నేడు చంద్రబాబునాయడు హాయాంలో కూడా రిజర్వాయర్లు అన్నీ అదే మాదిరిగా ఉన్నాయని సీమ ప్రజలు జేజేలు పలుకుతున్నారని రామానాయుడు చెప్పారు.

# శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం

**విజయవాడ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా పిలుస్తారు. గురువారం మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తోందని, ఈ విజన్‌కు అనుగుణంగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామని మంత్రి వివరించారు. అందుకు తగినట్లుగా సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై ఈ ఏడాది జనవరిలో గవర్నర్ గెజిట్ ద్వారా ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు మంత్రి. సచివాలయాలు చాలా చోట్ల అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, ప్రభుత్వ భవనాలున్న చోటికి వాటిని మారుస్తున్నామని మంత్రి తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తామని, అన్ని విభాగాల్లో సిబ్బందికి పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడీగా నియమించామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ చట్ట సవరణ ఉపయోగపడు తుందన్నారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల పేర్లు ప్రజలను మానసికంగా సిద్ధం చేస్తాయని అన్నారు. రాయలసీమలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉండటంతో అక్కడి సిబ్బందిలో హార్టికల్చర్ నిపుణులను నియమించవచ్చని సూచించారు. అభివృద్ధికి అసలైన చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలన్నారు. సంపద సృష్టించే క్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు.

# రాష్ట్ర సచివాలయం, హెచ్‌ఒడి టవర్లలో శాఖలకు స్థలం కేటాయింపు

**విజయవాడ.ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పలు హెచ్‌ఓడీ (విభాగాధిపతులు)ల భవనాలు, సచివాలయం, కార్యాలయాల టవర్లలో ఏ శాఖకు ఎంత స్థలం కేటాయించాలన్న అంశంపై కీలక కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ నెల 13న సమావేశమైంది. ఈ క్రమంలో ఆయా విభాగాలు, శాఖల్లో సిబ్బంది (కేడర్ స్ట్రెంగ్త్) వివరాలు సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఆ శాఖలు, విభాగాధిపతుల కార్యాలయాల్లో మంజూరు చేసిన అధికారులు, సిబ్బంది పోస్టులు (శాంక్షన్డ్ స్ట్రెంగ్త్), ప్రస్తుతం పని చేస్తున్న అధికారులు, సిబ్బంది సంఖ్య (వర్కింగ్ స్ట్రెంగ్త్) వివరాల్ని గురువారం నాటికి పంపించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె. విజయానంద్ సర్క్యులర్ జారీ చేశారు. మంత్రులు, విభాగాధిపతులు, కార్యదర్శులు, మిడిల్ లెవెల్ అధికారులు ఇలా వివిధ కేటగిరీల వారీగా కేటాయించే ప్రామాణిక స్థల విస్తీర్ణాన్ని ఆ సర్క్యులర్‌లో పొందుపరిచారు.

ఆయా శాఖలు, విభాగాల్లో కేటగిరీల వారీగా వర్కింగ్ స్ట్రెంగ్త్ , శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ వివరాలకు అనుగణంగా దేనికోసం ఎంత స్థలం కేటాయించాలనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు చేస్తుంది. శాంక్షన్డ్, వర్కింగ్ స్ట్రెంగ్త్ వివరాల్ని పట్టిక రూపంలో సాధారణ పరిపాలనశాఖకు ఈ మెయిల్ ద్వారా పంపించాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

# రైలు ఢీకొని ఒకరి మృతి

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా తిరుపతి- చంద్రగిరి రైల్వే స్టేషన్ల మధ్య రైలు ఢీకోనడంతో గుర్తుతెలియని వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. చంద్రగిరి రైల్వే మార్గంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం సమీపంలోని పట్టాలపై ఈ సంఘటన గురువారం ఉదయం జరిగింది. మృతుడు వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. చిత్తూరు ప్రభుత్వ రైల్వే పోలీ సులు సమాచారం అందుకుని మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైలు ఢీ కొనడంతో వ్యక్తి శరీర భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. మృతుడి వివరాలు తెలిస్తే చిత్తూరు రైల్వే పోలీసులను గానీ, ప్రభుత్వ రైల్వే పోలీస్ ఎస్ ఐ సమాచారం అందించాలని కోరారు.

# చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## - ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, ఫిబ్రవరి26,( ప్రభాతవార్త ) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు.ఘటనా స్థలం నుండి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రావతి నది ప్రాంత అటవి ప్రదేశంలో మావోయిస్టులు ఉన్నారన్నా సమాచారంతో భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో కాల్పులు జరిగాయి.ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు.మృతిచెందిన మావోయిస్టుల డెడ్ బాడీలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ ఎన్ కౌంటర్ ను బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ స్వీకరించారు.

# కల్తీపాలు బాధితులకు మంత్రి దుర్గేష్ పరామర్శ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 ప్రభాత వార్త:** రాజమహేంద్రవరం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్తీ పాల ఘటన బాధితులను రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్ వెంటిలేటర్లపై ఉన్న వారికి ధైర్యం చెప్పారు. కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబాలను ఓదార్చి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటన అత్యంత హృదయవిదారకం. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులతో సహా మొత్తం 15 మంది ఈ ప్రభావానికి లోనయ్యారు. ప్రస్తుతం 8 మంది బాధితులు చికిత్స పొందుతుండగా, అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ కోలుకునే సూచనలు కనిపిస్తున్నాయి అన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా బాధితులకు రూ10 లక్షల పరిహారం , వైద్యానికి అయ్యే ప్రతి పైసా ప్రభుత్వమే భరిస్తుంది అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. డాక్టర్ సుధాకర్ కిమ్స్ ఆస్పత్రిలోబాధితులకు మెరుగైన వైద్యం అందించగా ఈ విభాగంలో నిపుణుడైన డాక్టర్ రవిరాజా బాధితులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఇటువంటి సమస్యలకు సమర్థవంతంగా పనిచేసే ఖిఫోమి ఫీజోల్‌ఖి అనే డ్రగ్ వాడకం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఎంతో చొరవ చూపి ఈ మెడిసిన్ అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. కల్తీకి కారణమైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరినీ వదిలే ప్రసక్తి లేదన్నారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించాల్సిందే. నిబంధనలు అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. విశాఖలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందడం బాధాకరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతుందన్నారు.



చేనేత వస్త్రాలు కొనుగోలు చేస్తున్న మంత్రి కొలసు పార్ధసారధి

# చేనేత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - మంత్రి కొలసు పార్థసారధి

**విజయవాడ, ఫిబ్రవరి 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నేతన్నలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు చేనేత ఉత్పత్తుల విక్రయాలు పెంచేలా ఎగ్జిబిషన్లు, స్టాళ్లు ఏర్పాటు చేస్తోందన్నారు.ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను మంత్రి కొలుసు పార్థసారథి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ జిల్లాల నుంచి వచ్చిన చేనేత ఉత్పత్తులను, వాటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల స్పందనతో అమ్మకాల గురించి ఆరా తీశారు.



# అధైర్య పడొద్దు.. అండగా ఉన్నాం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

- డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి
- సాధారణ స్థితికి పరిస్థితులు : కలెక్టర్ కార్యాచరణ భేష్
- ఆసుపత్రులలో రోగులను పరామర్శించిన రామ్మోహన్ నాయుడు
- కూటమి సర్కారు తోడుగా ఉందని, ధైర్యంగా ఉండాలని అభయం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** అనూహ్యాంగా శ్రీకాకుళం నగరాన్ని డయేరియా వ్యాధి ఇబ్బంది పెడితే జిల్లా యంత్రాంగం దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని తిరిగి నాలుగు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకువచ్చారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం శ్రీకాకుళం నగరంలో డయేరియా ప్రభావిత ప్రాంతాలైన మంగువారితోట దగ్గరలోని కంద్ర వీధి, దమ్మల వీధి ప్రాంతాలలో వ్యాధి బారిన పడ్డ వారిని, ఇటీవల ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయిన వారిని, అదేవిధంగా వ్యాధి కారణంగా మృత్యువాత పడ్డ కంద్ర వీధికి చెందిన సురేష్ కుటుంబాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్‌లతో పాటుగా పరామర్శించారు. అనంతరం కిమ్స్, జేమ్స్, రిమ్స్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో కేంద్ర మంత్రి మాట్లాడుతూ శ్రీకాకుళం నగరంలో నాలుగు రోజుల క్రితం డయేరియా కేసులు నమోదు ప్రారంభమైతే రాష్ట్ర ప్రభుత్వం సత్వరం స్పందించి క్షేత్ర స్థాయిలో నిరంతర పరిశీలన, సమీక్షలు చేస్తూ నిన్నటికే సాధారణ స్థితికి తీసుకొచ్చారని అన్నారు. తాజాగా నేడు శ్రీకాకుళం నగరంలోని ప్రభావిత ప్రాంతాల్లో తాను సైతం పర్యటించానని అధికార యంత్రాంగం సత్వరం స్పందించారని తెలిపారు. డయేరియా కారణంగా మృతి చెందిన సురేష్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యాన్ని ఇచ్చినట్టు స్పష్టం చేశారు. ప్రస్తుతానికి జెమ్స్, కిమ్స్, రిమ్స్, జి.జి.హెచ్ ఆసుపత్రులలో నిన్నటికి 124 కేసులు ఉండగా అందులో ఇరవై రెండు డిశ్చార్జి కావడంతో 102 కేసులు ఉన్నాయని అన్నారు. ఇందులో కొన్ని మాత్రమే ఇబ్బంది ఉండగా మిగిలిన వారి పరిస్థితి బాగానే ఉందని తెలిపారు. తొలి కేసు నమోదు అయిన నాటి నుండే కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సత్వరం స్పందించారని క్షేత్ర స్థాయిలో పర్యటనలు జరిపి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని అన్నారు. డయేరియా తరహాలో చిన్న ఇబ్బంది ఉన్నా వారికి ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. మంచినీటి సమస్యపై ఇప్పటికే శాంపిల్‌లను కూడా తీసుకుని పరీక్షల కోసం పంపించామని ఫుడ్ ద్వారా ఇబ్బంది జరిగిందా అన్న కోణంలో కూడా విశ్లేషణ జరుపుతున్నారని అన్నారు. అన్ని దిశల్లో దర్యాప్తు చేసి వ్యాధి ఉధృతికి గల అసలు కారణాన్ని తెలియపరుస్తామని అన్నారు. ఇంకోవైపు నగరంలో మంచినీటి సరఫరాపై కూడా మంత్రి నారాయణ క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి పూర్తి పరిశీలన చేశారని అన్నారు. ఆయన పలు సూచనలు చెయ్యగా ఆ దిశగా అభివృద్ధి పనులు కూడా కార్యరూపం దాల్చాయని అన్నారు. గతంలో కార్పోరేషన్‌ను సిండికేట్‌గా మారి దగా పరిచారని వాటికి స్వస్తి పలుకుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్వచ్ఛాంధ్ర పిలుపుతో శానిటేషన్, ఇతర శుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని హామీ ఇచ్చారు. మంత్రి నారాయణ తెలిపిన మేరకు సుమారు 100 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ద్వారా కార్పోరేషన్ అభివృద్ధి దిశగా సమూల మార్పులు చేస్తూ అభివృద్ధికి పథకరచన చేశామనియా అన్నారు. సుడా ద్వారా మరో 12కోట్ల రూపాయల ద్వారా డ్రేయిన్లను ఆధునీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ కె.అనిత, జిజిహెచ్ సూపరిండెంట్ ఎల్.ప్రసన్న కుమార్, రిమ్స్ ప్రిన్సిపల్ ఎస్.అప్పలనాయుడు ఉన్నారు.

# మ్యాక్ స్పీడ్ ఇండియా సైన్స్ ఒలింపియాడ్ పురస్కారాల ప్రదానం

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణాంధ్ర ప్రాంతంలోని విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని వెలికితీసేందుకు మాక్‌స్పీడ్ ఎడ్యుకేషన్‌ఇండియా నిర్వహించిన దక్షిణాంధ్ర మ్యాథ్స్ సైన్స్ ఒలింపియాడ్-2026 పురస్కార ప్రదానోత్సవం జరిగింది. తిరుపతిలోని ఎపిపవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్‌లో జరి గిన ఈ వేడుకలకు దక్షి ణాంధ్రలోని ఆరు జిల్లాల నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాలల ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఒలింపియాడ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 64 మంది విద్యార్థులను సంస్థ ఘనంగా సత్కరించింది. ఇందులో దక్షి ణాంధ్ర మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో 32 మంది, దక్షి ణాంధ్ర సైన్స్ ఒలింపియాడ్‌లో 32 మంది విజేతలుగా నిలి చారు. ఒకటినుండి ఐదవ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులకు మెడల్స్, ట్రోఫీలు , ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మధ్య నెలకొన్న పోటీతత్వం, అకడమిక్ ప్రతిభ ఈ వేడుకల్లో ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి గణితం, సైన్స్ వంటి ప్రాథమిక సబ్జెక్టులపై పట్టు సాధించడం ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరో హించవచ్చని తెలిపారు. కేవలం పరీక్షల కోసమే కాకుండా, నిజజీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి అనలిటికల్ థింకింగ్ అలవరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వ హించి, వారి కెరీర్ ప్రణాళికలపై కీలక సూచ నలు చేశారు. మాక్‌స్పీడ్ ఎడ్యుకేషన్ ఇండియా సిఇఒ అశోక్ కుమార్ రెడ్డి ,విద్యార్థులు పాల్గొన్నారు.



# నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి - హెరిటేజ్ పై వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం

**వరదయ్యపాల్యెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల పాలనలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. గురువారం కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో పర్యటించారు. వరదయ్యపాలెంలో సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచితం విద్యుత్ అమలవుతున్న తీరును పరిశీలించారు. ఆ ప్రాంత విద్యుత్ శాఖ అధికారులతోను పథకం అమలుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో రాష్ట్రం అధోగతిపాలైందని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలు సైతం సంతృప్తిగా ఉన్నారని వెల్లడించారు. 2026-27 బడ్జెట్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. గత బడ్జెట్లో కన్నా ఈ ఏడాది నిధులు శాతం పెంచడం హర్షిణీయమన్నారు. వీటిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తూ తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. తిరుమల కు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో సిట్ నివేదిక వాస్తవాలను బయట పెడితే దాని నుండి తప్పించుకోవడానికి శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను పాదరక్షలు వేసుకుని ప్రదర్శన పెట్టడం దారుణం అన్నారు. అంతే కాకుండా కల్తీ నెయ్యి వ్యవహారం తమ మెడకు చుట్టుకుంటుందని భయపడి నాణ్యత ప్రమాణాలతో ప్రజలకు స్వచ్ఛమైన పాల ఉత్పత్తులు అందిస్తున్న హెరిటేజ్ సంస్థ పై బురద చల్లడానికి కూడా వీరు వెనకాడటం లేదన్నారు. వైసీపీ నేతలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం ఆదరణ 3 కింద అధునాతన పరికరాలను అందించనుం దనివివరించారు. కె వీర రాఘవులు కన్వీనర్ కోట చంద్రశేఖర్, వి భాస్కర్, వి చిన్న,పసుపులేటి శేషు, కే కృష్ణ, పి.అశోక్, సిహెచ్ సాయిప్రకాష్, కేశేఖర్, సిహెచ్‌శ్రీనివాసులు, ఉమేష్, రాజా, శ్రీను పాల్గొన్నారు.



# లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రం గుట్టురట్టు

- ఎఒబి సరిహద్దుల్లో గంజాయి ప్రాసెసింగ్ యూనిట్ పై ఒడిశా పోలీసుల దాడులు - 200 కోట్ల విలువచేసే 1800 లీటర్ల లిక్విడ్, గంజాయి స్వాధీనం - పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త):** ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో గుట్టుగా సాగుతున్న భారీ లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రం గుట్టును కోరాపుట్టు పోలీసులు భగ్నం చేశారు. కూరపుట్టు జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో పడవలపై ఘటనా స్థలానికి చేరుకుని లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రంపై దాడి చేశారు. కోరాపుట్ పోలీసులు జిల్లాలో అంతర్రాష్ట్ర హాషీష్ ఆయిల్ ( ద్రవ గంజాయిని) తయారీ కర్మాగారాన్ని ఛేదించడం ద్వారా చారిత్రాత్మక ఘనతను సాధించారు. పాడు వా పోలీసులు అందించిన వివరాల ప్రకారం ....ఒడిశాఆంధ్ర సరిహద్దులోని పాడువా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని జోలాపుట్ రిజర్వాయర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఈ అక్రమ లిక్విడ్ గంజాయి ప్రోసెసింగ్ యూనిట్ పనిచేస్తున్నట్లు సమాచారం అందడంతో గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందం దాడులు జరిపి 1800 లీటర్లకు పైగా హాషీష్ ఆయిల్‌ను(లిక్విడ్ గంజాయి) స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ దాదాపు రూ. 200 కోట్లు ఉంటుందని అంచనా. దీనితో పాటు, 1000 కిలోలకు పైగా ముడి సరుకు గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ. 5 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఆపరేషన్ సమయంలో, తాత్కాలిక తయారీ యూనిట్ నుండి వివిధ వస్తువులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకు న్నారని డిఐజి కన్వర్ విశాల్ సింగ్ విలేకరులకు తెలిపారు. నిఘా సమాచారం ఆధారంగా కోరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు మార్గాలను ఉపయోగించకుండా, పడవ మరియు కాలినడకన రహస్యంగా ఆ ప్రదేశానికి పోలీసు బృందం చేరుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులను గుర్తించామని, వారిని త్వరలో అరెస్టు చేస్తామని ఆయన వెల్లడించారు. హాషీష్ ఆయిల్ తయారీలో అంతర్రాష్ట్ర సంబంధం ఉందని ప్రాథమిక ఆధారాలు లభించాయి. పాడువా పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున మరిన్ని వివరాలు తర్వాత తెలియజేస్తామని కోరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ తెలిపారు. అదేవిధంగా ఆంధ్రాలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బిర్రిగూడ ప్రాంతం నుండి ఒడిస్సా మీదుగా నంద పూర్ వైపు రెండు బొలెరో వాహనాల్లో అక్రమంగా రవాణా చేస్తున్న 1,144 కిలోల గంజాయిని ఒడిస్సా పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని రెండు బొలెరో వాహనాలను సీట్ చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను ఒడిస్సా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు చోట్ల పట్టుబడిన లిక్విడ్ గంజాయి విలువ 200 కోట్లు ఉంటుందని ముడి సరుకు గంజాయి విలువ ఐదు కోట్ల



అతి వైభవం.. శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి

# ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న సుందరపు వెంకట సతీష్ కుమార్ -మాజీ ఎంపీ పప్పల చలపతిరావు -మాజీ ఎమ్మెల్యేలు యువి రమణమూర్తి రాజు, కరణం ధర్మశ్రీ



8లో

# జనసేన యువశక్తి సభ్యత్వ నమోదు డ్రైవ్



8లో

# అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

## మంత్రి నారాయణ అధికారులకు ఆదేశం



విశాఖపట్నం -ప్రభాతవార్త

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా విఎంఆర్డీఏ తుది మాస్టర్ ప్లాన్ విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సచివాలయంలో విఎంఆర్డీఏ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష చేశారు ఈ సమీక్షకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, విఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్,పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లతతో పాటు వీఎంఆర్డీఏ అధికారులు హాజరయ్యారు. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై ప్రజల సూచనలు, అభ్యంతరాలు కోరుతూ ఇప్పటికే అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. వచ్చే నెల 10వ తేదీకి ఈ గడువు ముగుస్తుంది. వీలైనంత త్వరగా మాస్టర్ ప్లాన్ రూపొందించి త్వరగా ఫైనల్ ప్లాన్ రిలీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. మొదటిసారి విఎంఆర్డీఏకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తుంది ప్రభుత్వం. ఖరగ్ పూర్ ఐఐటి ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తుంది. ఇక విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ అండ్ పెట్రోకెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ మాస్టర్ ప్లాన్ కూడా త్వరగా సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 8వ పేజీలో

# విశాఖ వేదికగా దక్షిణాది రాష్ట్రాల ఎమ్మెల్యేల క్రీడాపోటీలు

## శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



విశాఖపట్నం-ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎమ్మెల్యేల క్రీడా సంబరాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా క్రీడల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎంతో చురుగ్గా పాల్గొన్నారని, ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలు మైదానంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారని కొనియాడారు. నిత్యం రాజకీయ ఒత్తిళ్ల తో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు, ఆ టెన్షన్లను పక్కన పెట్టి పూర్తిస్థాయి క్రీడాకారుల్లా మైదానంలో రాణించడం ఎంతో సంతోషాన్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. అందరిలో కనిపిస్తున్న ఈ క్రీడా స్ఫూర్తితోనే తనకొక వినూత్న ఆలోచన వచ్చిందని, 8వ పేజీలో

అసెంబ్లీ వేదికగా..

# విశాఖ ట్రాఫిక్ సమస్యపై గళమెత్తిన 'గంటా'

## భవిష్యత్‌లో మరింత జటిలంకానున్న ట్రాఫిక్ సమస్య -విశాఖ ట్రాఫిక్‌పై సీఎం సమీక్షించాలి : అసెంబ్లీలో గంటా



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖలో భవిష్యత్ రోజుల్లో తలెత్తే ట్రాఫిక్ సమస్యపై మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గళమెత్తారు. భవిష్యత్ లో ఎదురుకానున్న ట్రాఫిక్ సమస్యపై దృష్టిసారించకపోతే.. కొత్త సమస్యలు తలెత్తే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. గురువారం అసెంబ్లీ సమావేశంలో ఆయన పలు అంశాలపై ప్రస్తావించారు. సిటీ ఆఫ్ డిస్టినీగా.. ఆర్థిక రాజధానిగా.. అసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి వుందన్నారు. సీఆర్డీఏ మాదిరిగా ప్రతివారం విశాఖ ట్రాఫిక్ సమస్యపై చంద్రబాబు నాయుడు సమీక్ష జరపాల్సి వుందని కోరారు. దృష్టి సారించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ సీఆర్డీఏ మాదిరిగా ప్రతి వారం విశాఖ ట్రాఫిక్ పై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష జరపాలని సూచించారు. జూన్ 26న భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభమైన తర్వాత ట్రాఫిక్ సమస్య మరింత 8వ పేజీలో

# పెప్టైడ్ ఆధారిత ఔషధాలకు పెరుగుతున్న ప్రాధాన్యత

## గీతం ఇండియన్ పెప్టైడ్ సొసైటి సదస్సులో నిపుణులు



విశాఖపట్నం-ప్రభాతవార్త

మధుమేహం, ఊబకాయం, కేన్సర్ మరియు సంక్రమిత వ్యాధుల నివారణలో పెప్టైడ్ ఆధారిత ఔషధాలకు ప్రాధాన్యత పెరుగుతోందని ముఖ్యంగా నాణ్యత, తక్కువ వ్యయం, ఖచ్చితమైన 8వ పేజీలో

# సీఎం చంద్రబాబును కలసిన విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ

## నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలపై దృష్టిసారించాలని సీఎంకి నివేదన



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

సీఎం నారా చంద్రబాబునాయుడ్ని గురువారం అసెంబ్లీలో వున్న సీఎం ఛాంబర్‌లో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో అభివృద్ధికి సంబంధించిన పలు అంశా లను సీఎం దృష్టికి తీసుకొనివచ్చారు. నియోజకవర్గం లో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ సమస్యలపై దృష్టి సారించాలని వంశీకృష్ణ కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో దాదాపు 90 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని సీఎంకి వివరించారు.

స్వర్ణాంధ్ర @ 2047 లక్ష్యాలను

# ప్రజలకు విస్తృతంగా చేరవేయాలి

## క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ దూరదృష్టి కార్యక్రమం "స్వర్ణాంధ్ర ఎట్ ద రేట్ ఆఫ్ 2047" లక్ష్యాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రజలకు విస్తృత స్థాయిలో సమాచారం చేరవేయాలనే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక క్యాలెండర్‌ను సంబంధిత అధికారులతో కలిసి గురువారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే కార్యాచరణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు పారదర్శకత, సాంకేతిక వినియోగం, ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు, సుస్థిర వృద్ధి లక్ష్యాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల వివరాలతో రూపొందించిన ఈ క్యాలెండర్ జిల్లా వ్యాప్తంగా కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రతినిధులకు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సమాచార శాఖ డీడీ కె. సదారావు, సీపీవో శ్రీనివాసరావు, ఎన్.ఐ.సి. అధికారి పాషా, డివిజనల్ పీఆర్వో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత తోడుగా.. విలువల బాటలో దేశాభివృద్ధి

## ఎఎఫ్‌హెచ్‌క్యు గ్రూపు ఎ అధికారిణి డాక్టర్ ఆర్.ఎస్.ఎం.మానస



విశాఖపట్నం -ప్రభాతవార్త

సాంకేతిక నైపుణ్యం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా యువత భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని యుపీఎస్సీ-2024 విజేత, ఆర్మ్‌డ్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్ (ఎఎఫ్‌హెచ్‌క్యు) గ్రూపు ఎ అధికారి డాక్టర్ ఆర్.ఎస్.ఎం.మానస (ఢిల్లీ) పిలుపునిచ్చారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో గురువారం గీతం యూనివర్సిటీలో జరిగిన 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2026' సదస్సును ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మానస మాట్లాడుతూ సమస్యల గురించి చర్చించడమే కాదు, ఆ సమస్యలకు పరిష్కారాలు చూపే శక్తివంతులు కావాలని యువతకు విజ్ఞప్తి చేశారు. నేటి ఈ యూత్ పార్లమెంట్ ప్రజాస్వామ్య వ్యవస్థపై గౌరవాన్ని, పారదర్శకమైన చర్చల ప్రాధాన్యతను నేర్పుతుందన్నారు. ఆలోచనల్లో నవ్యత ఉండాలి, ఆశయాల్లో దేశభక్తి ఉండాలన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ సామాజిక విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించడానికి నూతన ఆవిష్కరణలు అవసరమని సూచించారు. డిజిటల్ విప్లవాన్ని అందిపుచ్చుకుంటూ, స్థానిక సమస్యలకు గ్లోబల్ పరిష్కారాలను వెతకాలని పిలుపునిచ్చారు. యువత బాధ్యతలను గుర్తించినప్పుడే 'వికసిత్ భారత్' 8వ పేజీలో

# నేడు కళ్యాణం.. ఉపమాకలో వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

తరలివస్తున్న భక్తులు.. పట్టు వస్త్రాలు సమర్పించనున్న హోం మంత్రి అనిత 8లో

# లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రం గుట్టురట్టు..



8లో

ఏ.ఓ.బి సరిహద్దుల్లో గంజాయి ప్రోసెసింగ్ యూనిట్‌పై ఒడిస్సా కోరాపుట్టు పోలీసుల దాడులు -కోరాపుట్టు ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో గంజాయి స్థావరాలపై దాడులు -200 కోట్ల విలువచేసే 1800 లీటర్ల లిక్విడ్,గంజాయి స్వాధీనం -5 కోట్లు విలువచేసే 1 క్వింటా గంజాయి ముడిసరుకు స్వాధీనం -ఆంధ్రా నుండి ఒరిస్సాకు రెండు బోలేరాల్లో అక్రమంగా తరలిస్తున్న 1,144 కేజీల గంజాయి స్వాధీనం, రెండు బొలెరోలు సీజ్ -పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

# ఇరుకు సందుల్లో.. ఇంటర్ 'గండం'!

ఒకే చోట ఐదు కేంద్రాలు.. చైతన్య నగర్‌లో ట్రాఫిక్ నరకం అల్లాడుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు - అధికారుల అనాలోచిత నిర్ణయాలపై విమర్శలు



8లో

# పెప్టైడ్ ఆధారిత ఔషధాలకు పెరుగుతున్న ప్రాధాన్యత

7వ పేజీ తరువాయి ..

చికిత్సకు ఇవి ఉపయోగపడతాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా గురువారం నిర్వహించిన ఇండియన్ పెప్టైడ్ సొసైటి (ఐపిఎస్) 5వ విద్యార్థి వార్షిక సదస్సులో నిపుణులు పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, స్కూల్ ఆఫ్ ఫార్మశీ, ఇండియన్ పెప్టైడ్ సొసైటి సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఐపిఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కె.ఎన్.గణేష్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేన్సర్ వంటి చికిత్సలకు సహితం పెప్టైడ్ మందులను వాడటం ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోందని తెలిపారు. మధుమేహం దేశంలో వేగంగా పెరుగుతున్న రుగ్మతలలో ఒకటి అని దీని చికిత్స కు పెప్టైడ్ ఆధారిత ఔషధాలు అవసరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి కేంద్రంగా ఏర్పాటవుతున్న క్వాంటమ్ వ్యాలీ ద్వారా పెప్టైడ్ ఆధారిత ఔషధ పరిశోధనలు వేగవంతం అవుతాయన్నారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ మాట్లాడుతూ గీతంలో సైన్స్ పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, దాదాపు రూ.100 కోట్లతో అధునాతన ప్రయోగశాలలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 100 కు పైగా పెప్టైడ్ మందులు ఆమోదం పొందాయని భవిష్యత్తులో వీట సంఖ్య మరింతగా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ప్రొఫెసర్ ఎ.రామ్‌గోపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్‌లు డాక్టర్ శిబాజీబాసక్, డాక్టర్ నితిన్ యాదవ్, డాక్టర్ రాజ్‌దీప్ దాస్, అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చి స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత తోడుగా... విలువల బాటలో దేశాభివృద్ధి

7వ పేజీ తరువాయి ..

కల సాకారం అవుతుందని స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో వస్తున్న మార్పులను యువత సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మానస ఆకాంక్షించారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరావు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన యువత వల్లనే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూనే ఆధునిక సాంకేతికతను ప్రతి ఒక్కరూ జోడించాలని హితవు పలికారు. 'మై భారత్' పోర్టల్ గురించి ఆయన వివరించారు. యువత తమ పేరును నమోదు చేసుకుని దేశ నిర్మాణంలో వాలంటీర్లుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ స్కూల్ ఆఫ్ జర్నలిజం కమ్యూనికేషన్ ఛైర్మన్ ఎన్.నాగేశ్వరరావు, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, గీతం యూనివర్సిటీ ఎనఎసఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షమ్‌సుద్దీన్, వినియోగదారుల కమిషన్ సభ్యులు రహిమున్నిషా బేగమ్, ఎన్.ఎస్.ఎస్. జాతీయ అవార్డు గ్రహీత రెడ్డి లీలా ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం సదస్సులో భాగంగా '50 ఏళ్ల అత్యవసర పరిస్థితి–భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు' అంశంపై డిబేట్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విజేతకలకు బహుమతులను అందజేశారు.

# అతి వైభవం.. శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి

ఎలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పెదపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అతి భారీ దేవాలయం శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. దైవజ్ఞులు రైజేటి శ్రీరామాచార్యులు చేతుల మీదుగా ప్రతిష్ట కార్యక్రమం గురువారం నాడు అతి వైభవం జరిగింది. ఈ ఆలయంలో గత మూడు రోజుల నుంచి ఇక్కడ కొలువుదీరనున్న దేవీ దేవతల విగ్రహాలకు సంప్రోక్షణ జలాధివాసం, క్షీరాదివాసం, ధాన్యాధివాసం నిర్వహించి, గ్రామాల్లో ఊరేగింపు చేసి,ఈ దేవతా మూర్తుల ప్రతిష్ట తో పాటు పసిడి కలశం, ధ్వజస్తంభ ఆరోహణ ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు దాహార్తిని తీర్చే మజ్జిగ చలివేంద్రం పోతల బ్రదర్స్ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ ఛైర్మన్ పప్పల చలపతిరావు, ఉత్తరాంధ్ర జనసేన రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త సుందరపు వెంకట సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ, , మునిసిపల్ ఛైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, వైస్ ఛైర్మన్ బెజవాడ నాగేశ్వరావు అగ్రేపు గుప్తా, బోదుపు గోవిందు,కౌన్సిలర్లు దాసరి చిన్నమ్మలు, దుంగ అచ్చితరావు, గ్రామ పెద్దలు బొద్దపు ఎర్రయ్య దొర,దాసరి కుమార్, బొద్దపు శ్రీను,బొద్దపు నాగేశ్వరరావు,బొద్దపు రమణ, శివ,పప్పు ఈశ్వరరావు ,కమిటీ వారు,భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రం గుట్టురట్టు..

ముంచంగిపుట్టు ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో గుట్టుగా సాగుతున్న భారీ లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రం గుట్టును కోరాపుట్టు పోలీసులు భగ్నం చేశారు. కూరపుట్టు జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో పడవలపై ఘటనా స్థలానికి చేరుకుని లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రంపై దాడి చేశారు. కోరాపుట్ పోలీసులు జిల్లాలో అంతర్రాష్ట్ర హషీష్ ఆయిల్ (ద్రవ గంజాయిని) తయారీ కర్మాగారాన్ని ఛేదించడం ద్వారా చారిత్రాత్మక ఘనతను సాధించారు. పాడు వా పోలీసులు అందించిన వివరాల ప్రకారం.... ఒడిశా–ఆంధ్ర సరిహద్దులోని పాడువా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని జోలాపుట్ రిజర్వాయర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఈ అక్రమ లిక్విడ్ గంజాయి ప్రోసెసింగ్ యూనిట్ పనిచేస్తున్నట్లు సమాచారం అందడంతో గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందం దాడులు జరిపి 1800 లీటర్లకు పైగా హషీష్ ఆయిల్‌ను (లిక్విడ్ గంజాయి) స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ దాదాపు రూ. 200 కోట్లు ఉంటుందని అంచనా. దీనితో పాటు, 1000 కిలోలకు పైగా ముడి సరుకు గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.5 కోట్లు ఉంటుం దని అంచనా వేశారు. ఆపరేషన్ సమయంలో, తాత్కాలిక తయారీ యూనిట్ నుండి వివిధ వస్తువులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని డిఐజి కన్వర్ విశాల్ సింగ్ విలేకరులకు తెలిపారు. నిఘా సమాచారం ఆధారంగా కోరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ నేతృ త్వంలో ఈ దాడి జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు మార్గాలను ఉపయోగించకుండా, పడవ మరియు కాలి నడకన రహస్యంగా ఆ ప్రదేశానికి పోలీసు బృందం చేరుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులను గుర్తిం చామని, వారిని త్వరలో అరెస్టు చేస్తామని ఆయన వెల్లడించారు. హషీష్ ఆయిల్ తయారీలో అంతర్రాష్ట్ర సంబంధం ఉందని ప్రాథమిక ఆధారాలు లభించాయి. పాడువా పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతున్నందున మరిన్ని వివరాలు తర్వాత తెలియజేస్తామని కోరాపుట్ ఎస్పీ రోహిత్ వర్మ తెలిపారు. అదేవిధంగా ఆంధ్రాలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం బిర్రిగూడ ప్రాంతం నుండి ఒడిస్సా మీదుగా నంద పూర్ వైపు రెండు బొలెరో వాహనాల్లో అక్రమంగా రవాణా చేస్తున్న 1,144 కిలోల గంజాయిని ఒడిస్సా పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని రెండు బొలెరో వాహనాలను సీట్ చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను ఒడిస్సా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు చోట్ల పట్టుబడిన లిక్విడ్ గంజాయి విలువ 200 కోట్లు ఉంటుందని ముడి సరుకు గంజాయి విలువ ఐదు కోట్ల రూపాయలు ఉంటుందని ఒడిస్సా డిఐజి విశాల్ సింగ్ తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని నిందితుల కోసం గాలిస్తున్నామని ఆయన తెలిపారు.

# సెల్లార్ ఫ్లోర్లలో ఆక్రమణల తొలగింపులు

## సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలి-జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో పలు జోన్ల పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 3.0లో భాగంగా వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో వ్యాపారాలకు వినియోగిస్తున్న 11 ఆక్రమణలను 25, 26వ తేదీలలో తొలగించడం జరిగిందని, సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగర పరిధిలో ప్రజలు, వాహనదారులు రోడ్లపై, ఫుట్ పాత్ లపై, బహిరంగ ప్రదేశాలలో వారి వారి వాహనాలను పార్కింగ్ చేస్తున్నందువలన రోడ్లు ఇరుకునకు గురై ట్రాఫిక్ నకు అంతరాయం కలుగుతున్నందున ప్రజలు, వాహనదారుల ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సౌకర్యార్థం వాణిజ్య సముదాయాలు, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లను పూర్తిగా కేవలం వాహనాలు నిలుపుకొనే సౌకర్యార్థం ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఇప్పటికే ప్రారంభమైన ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా మధురవాడ, నార్త్, ఈస్ట్, వెస్ట్, గాజువాక, అనకాపల్లి జోనులలో 11 సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పోలీస్ వారి సహకారంతో తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ – 3.0 లో భాగంగా మధురవాడ 8వ వార్డులో మిధిలాపురి కాలని వద్ద ఒక ఆక్రమణ, నార్త్ జోనులో 14వ వార్డులో సీతమ్మధార వద్ద గోడౌన్, 43వ వార్డులో దొండపర్తి వద్ద ఒక ఆక్రమణ, వెస్ట్ జోనులో 90వ వార్డులో ఎన్.ఎ.డి. జంక్షన్ వద్ద ఒక ఆక్రమణ, ఈస్ట్ జోనులో 15వ వార్డులో ఇసుకతోట వద్ద కృష్ణ మందిర్ ఎదురుగా ఒక ఆక్రమణ, 13వ వార్డులో దారపాలెం వద్ద ఒక ఆక్రమణ, గాజువాక జోనులో 67వ వార్డులో గాజువాక మెయిన్ రోడ్ హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకు వద్ద స్టోరేజ్ మెటీరియల్ ను, సౌందర్య వద్ద స్టోరేజ్ మెటీరియల్ ను, అనకాపల్లి జోనులో 82 వ వార్డులో ఏ పి ఎన్ ఆర్ కాంప్లెక్స్, ఎమ్మార్వో ఆఫీసు రోడ్ వద్ద ఒక షాపును, పూడిమరక రోడ్డు వద్ద రెండు ఆక్రమణలు తొలగించడం జరిగిందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. నగరంలో ఆపరేషన్ లంగ్స్ 3.0లో భాగంగా సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను తొలగించడం జరుగుచున్నందున, ఇప్పటికే పలు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో పార్కింగ్ కోసం కాకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను వెంటనే స్వచందంగా ఆక్రమణదారులు తొలగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జోనుల సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరుకు సందుల్లో.. ఇంటర్ 'గండం'!



గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

పరీక్షలంటేనే ఒత్తిడి.. ఆపై ట్రాఫిక్ చిక్కులు.. వెరసి ఇంటర్ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గాజువాకలోని చైతన్య నగర్ ప్రాంతంలో విద్యాశాఖ అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయం విద్యార్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇరుకు సందులు, నివాస గృహాల మధ్య ఉన్న ఐదు ప్రైవేటు కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా కేటాయించడంతో ఆ ప్రాంతమంతా వాహనమయమై నరకాన్ని తలపిస్తోంది.

## నిర్లక్ష్యానికి పరాకాష్ట..

పరీక్షా కేంద్రాల ఎంపికలో కనీస నిబంధనలు పాటించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వందలాది మంది విద్యార్థులు వచ్చే కేంద్రాలకు విశాలమైన రోడ్లు, పార్కింగ్ వసతి ఉండాలని తెలిసినా.. అధికారులు మాత్రం క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే అనుమతులిచ్చేశారు. ఫలితంగా ఉదయం వేళల్లో చైతన్య నగర్ ప్రధాన రహదారులన్నీ స్తంభించిపోతున్నాయి. చిన్నపాటి సందుల్లో వాహనాలు నిలిచిపోవడంతో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి విద్యార్థులు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోంది.

## పోలీసుల ఆంక్షలు.. తిప్పలు తప్పవా?

పరిస్థితి చేయిదాటుతుండటంతో గాజువాక ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ పలు ఆంక్షలు విధించారు. సీఎంఆర్ మాల్ వద్దే వాహనాలను నిలిపివేసి, అక్కడి నుంచి విద్యార్థులు నడుచుకుంటూ వెళ్లాలని సూచించారు. ఉదయం 9 గంటల వరకు స్థానికులు తమ సొంత వాహనాలను బయటకు తీయవద్దని, ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరడంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను రోడ్లపై నిలబెట్టకుండా ఉదయం 8 గంటలకే గేట్లు తెరవాలని ఆదేశించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించని నిబంధనల మధ్య, ఇలాంటి ట్రాఫిక్ చిక్కులు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వచ్చే పరీక్షలకైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# జనసేన యువశక్తి సభ్యత్వ నమోదు డ్రైవ్

రాంబిల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట విజయ్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎలమంచిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు, జనసేన పార్టీ స్థాపన నుండి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, అవినీతి నిర్మూలన మరియు బాధ్యతాయుత పరిపాలన కోసం నిరంతర పోరాటం చేస్తుందని, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధరలు, మహిళల భద్రత మరియు సామాజిక సమానత్వం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ పనిచేస్తుందని అన్నారు, మనము కూడా మన నాయకుడు సిద్ధాంతాలను ప్రజలకు తెలిసేలా చేసి మన నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు గ్రామస్థాయిలో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, బైలపూడి శ్రీరాందాసు, మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీవాణి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి..

7వ పేజీ తరువాయి ..

వరకూ 7 రోడ్లను ప్రాధాన్యత గా చేపడుతున్నారు. వీటీలో ఇప్పటికే కొన్ని రోడ్లకు టెండర్లు పిలిచారు. ఆయా రోడ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భోగాపురం నుంచి అనకాపల్లి జిల్లా రాంబిల్లి వరకూ విశాఖపట్నం సెమీ రింగ్ రోడ్డుపై సమావేశంలో చర్చ జరిగింది. విఎంఆర్డీఎ ఆధ్వర్యంలో ప్రైవేట్– పబ్లిక్ భాగస్వామ్యంతో చేపట్టే ప్రాజెక్టుల గురించి అధికారులు మంత్రి నారాయణకు వివరించారు. మొత్తం 6 ప్రాజెక్టులను పీపీపీ విధానంలో చేపడుతున్నారు. ఆయా ప్రాజెక్టులపై లోతుగా అధ్యయనం చేసి త్వరగా టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. అథారిటీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేపడుతున్న ఇంజినీరింగ్ పనులు, విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో ప్రాజెక్టులు, కైలాసగిరి మాస్టర్ ప్లాన్ పై సమావేశంలో చర్చ జరిగింది. విఎంఆర్డీఎ చేపట్టే ఎంఐజి లే అవుట్ ప్రాజెక్టుల కోసం ల్యాండ్ పూలింగ్ పైనా మంత్రి నారాయణ సమావేశంలో చర్చించారు.

# నేడు కళ్యాణం.. ఉపమాకలో వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

నక్కపల్లి/ రూరల్/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు గురువారం ఉదయం కావడి ఊరేగింపుతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభసూచికగా మాఢ వీధుల్లో కావడి ఊరేగింపు చేపట్టి భక్తుల నుంచి పసుపు,కుంకుమలు స్వీకరించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకూ భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పుష్పమాలలు, విద్యుద్దీపాలంకరణతో ఆలయం కన్నులు వైభవంగా కనిపిస్తుంది. ఏడాదికోసారి స్వర్ణాభరణాలతో కల్యాణోత్సవం రోజున స్వామివారు భక్తులకు దర్శనమిస్తుంటారు. బుధవారం రాత్రే పచ్చలు, వజ్ర వైఢూర్యాలతో కలిగిన బంగారు కిరీటాలు, ఇతర స్వర్ణాభరణాలతో ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని అర్చకుల బృందం అలంకరించింది. శుక్రవారం ఉదయం ఆలయంలో వున్న రాత్రి కల్యాణ మండపంలో భక్తుల దర్శనం నిమిత్తం స్వామివారిని వుంచుతారు. ఫాల్గుణ శుద్ధ ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్వామివారికి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరపనున్నారు. ఒకవైపు భక్తుల దర్శనాలు జరుగుతుండగానే మద్యాహ్నం ధ్వజారోహణ కార్యక మాని ఆలయ అర్చకులు నిర్వహిస్తారు. రాత్రి 10 గంటలకు ఎదురు సన్నాహమహోత్సవం, 12 గంటలకురథోత్సవం, అనంతరం కల్యాణోత్సవం వంటి ఘట్టాలను నిర్వహిస్తారు. కల్యాణోత్సవాన్ని వేలాది మంది భక్తులు కన్నులారా చూచేటట్లు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలు జరుగుతాయని ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు గురువారం సాయంత్రం చెప్పారు. ఇప్పటికే కల్యాణ ఉత్సవాలను చూసేందుకు భక్తులు రాక మొదలైంది.

## ఉపమాక ఆలయానికి చేరుకున్న లడ్డూ ప్రసాదాలు

వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోరిక మేరకు ఉపమాక ఆలయానికి గురువారం రాత్రి ప్రత్యేక వాహనంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి లడ్డూ ప్రసాదాలను తీసుకువచ్చారు. ఆలయానికి ఎదురుగా లడ్డూ ప్రసాదాల విక్రయ కౌంటర్ ఏర్పాటు చేశారు. ఒక్కో లడ్డూ ప్రసాదాన్ని రూ 50లకు విక్రయిస్తారు. 15వేల లడ్డూలు ఉపమాకలో విక్రయిస్తారు.

# అసెంబ్లీ వేదికగా..

7వ పేజీ తరువాయి ..

జటిలం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా మెట్రో, కోస్టల్ కారిడార్, ఫ్లయ్ ఓవర్లు ప్రతిపాదించినప్పటికీ, వాటి నిర్మాణాల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. ట్రాఫిక్ నియంత్రణపై గతంలో మూడు రకాలుగా ప్రణాళికలు రూపొందించినప్పటికీ.. అవేమీ కార్యరూపం దాల్చలేదన్నారు. భవిష్యత్‌లో ట్రాఫిక్ సీరియస్ విషయం కాబోతోందన్నారు. విశాఖలో 30 ఏళ్ల క్రితం విస్తరించిన రోడ్లే ఇప్పటికీ వున్నాయని, అయితే... అప్పటికీ, ఇప్పటికీ మాత్రం ద్విచక్ర, నాలుగు చక్రవాహనాలు మాత్రం 5 రేట్లు పెరిగాయని ఆయన వివరించారు. గూగుల్ డేటా సెంటర్ సహా ఐటీ.. టూరిజం.. ప్రాజెక్టులు ఏర్పాటు కానున్న నేపథ్యంలో రాబోయే నాలుగైదేళ్ళలో లక్ష మంది ఉద్యోగులు విశాఖ వస్తారని, ఆ స్థాయిలో వాహనాలు పెరిగితే ట్రాఫిక్ పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని పేర్కొని వివరించారు. ఈ నేపథ్యంలో సీఎం నారా చంద్రబాబునాయుడు స్వయంగా ఎంఎయూడీ, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేతో కానీ సీరియస్‌గా సమీక్ష చేయవలసిన అవసరముందని ఆయన వివరించారు.

# విశాఖ విమానాశ్రయం.. డొమెస్టిక్‌గా కొనసాగించాలి

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు కరణంరెడ్డి విజ్ఞప్తి-సానుకూలంగా స్పందించిన మంత్రి

గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా ప్రస్తుతం ఉన్న విశాఖ విమానాశ్రయాన్ని డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుగా (దేశీయ విమాన సర్వీసుల కోసం) యథాతథంగా కొనసాగించాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు. గురువారం విశాఖ పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళ్తున్న కేంద్ర మంత్రికి విమానాశ్రయంలో కరణంరెడ్డి నరసింగరావు, బీజేపీ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ.. విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఉత్తరాంధ్ర ప్రజల రవాణా అవసరాల దృష్ట్యా నగరం నడిబొడ్డున ఉన్న ప్రస్తుత విమానాశ్రయం డొమెస్టిక్ సర్వీసుల కోసం అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని మంత్రికి వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. ఈ విషయంపై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కరణంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ములకలపల్లి ప్రకాష్, నాయకులు బొత్స దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ అరెస్ట్ మోసం కేసులో ఆరుగురు అరెస్ట్

## - కంబోడియా--మయన్మార్ మూలాలు వెలుగులోకి



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగిన భారీ సైబర్ మోసం కేసులో మ్యూల్ అకౌంట్లు సేకరించి సైబర్ నేరగాళ్లకు సరఫరా చేసిన ఆరుగురిని విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ మూలాలు కంబోడియా, మయన్మార్ వరకు విస్తరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరానికి చెందిన 67 ఏళ్ల రిటైర్డ్ ప్రొఫెసర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ప్రభుత్వ అధికారులమని నటించారు. ఆధార్ వివరాలతో నకిలీ కెనరా బ్యాంక్ ఏటీఎం కార్డు సృష్టించబడిందని, తనపై కేసు నమోదైందని భయపెట్టి నిర్దోషిత్వం నిరూపించుకోవాలంటే డబ్బులు చెల్లించాలంటూ బెదిరించారు. మానసిక ఒత్తిడికి గురైన బాధితుడు విడతలవారీగా మొత్తం రూ.1.05 కోట్లు బదిలీ చేసినట్లు విచారణలో తేలడంతో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో బాధితుడి ఖాతా నుంచి రూ.6 లక్షలు ఎస్బిఐ ఖాతాకు బదిలీ అయినట్లు గుర్తించారు. అధిక కమిషన్ ఆశతో బ్యాంక్ ఖాతాలను మ్యూల్ అకౌంట్లుగా అందించిన గువ్వల ధనుంజయరావు (32), గండిబోయిన దినేష్ (23), గండిబోయిన సూర్యకుమారి (43), రెల్లి కృష్ణ (43), అల్లి హేమసుందర్ రెడ్డి (57), ఇంటి కోటేశ్వరరావు (43)లను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. న్యాయస్థానం వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.ఇందులో ధనుంజయరావు, దినేష్‌లు గతంలో కంబోడియా, మయన్మార్ దేశాల్లో సైబర్ నేరాలకు పాల్పడినట్లు సమాచారం లభించింది. సాంకేతిక ఆధారాలు, ఫీల్డ్ దర్యాప్తు ద్వారా మరికొందరు నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక నైపుణ్యంతో విచారణ చేపట్టి ఈ అరెస్టులు చేసినట్లు తెలిపారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తం అవసరం

సిబిఐ, ఈడి, ఆర్.బి.ఐ, ఎన్ఎస్ఎ అధికారులమని చెప్పి 'డిజిటల్ అరెస్ట్' పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని పోలీసులు సూచించారు. బ్యాంక్ వివరాలు, ఓటిపిలు, డెబిట్ కార్డు సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దన్నారు.సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం www.cybercrime.gov.in లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించవచ్చని తెలిపారు.

# విశాఖ వేదికగా దక్షిణాది రాష్ట్రాల ఎమ్మెల్యేల క్రీడాపోటీలు

7వ పేజీ తరువాయి ..

త్వరలోనే దాన్ని ఆచరణలో పెడతామని ఆయన స్పష్టం చేశారు. దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన శాసనసభ్యులతో విశాఖపట్నం వేదికగా భారీ క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాల ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించి భారీ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియంతో పాటు, బీచ్ వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడలకు కూడా అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. ఈ మెగా క్రీడా సంబరాల ద్వారా దక్షిణాది రాష్ట్రాల మధ్య ఐక్యతను చాటడమే కాకుండా, రాజకీయంగా ఎలాంటి సమస్యలు, భిన్నాభిప్రాయాలు ఉన్నా క్రీడాస్ఫూర్తితో అంతా ఒకే వేదికపైకి వస్తామనే బలమైన సందేశాన్ని దేశం మొత్తానికి చాటిచెప్పవచ్చని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా జరగనున్న ఈ ప్రతిష్టాత్మక సౌత్ జోన్ ఎమ్మెల్యేల క్రీడా పోటీలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షులు కేశినేని చిన్ని ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని స్పీకర్ వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించ తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పత్రికా, మీడియా ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రజలందరి సహకారం, ఆశీస్సులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GOLI VASUDHA W/O SURESH KODAVATI, previously called KODAVATI VASUDHA R/O 50-102-15/2 4 PARK LANE RESIDENCY, SEETHAMMADHARA, VIZAG now changed my name from KODAVATI VASUDHA to GOLI VASUDHA. Henceforth I will be called as GOLI VASUDHA for all purposes. (Ro.No.44870)

★ I, SHAIK AFSANA W/o. SHAIK AZGAR ALI previously called AFSANA BEGUM R/o. 38-8-4/1, Muslim Veedhi, Marripalem, Vizag, now changed my name from AFSANA BEGUM to SHAIK AFSANA. Henceforth I will be called as SHAIK AFSANA for all purposes. (Ro.No.44924)

★ I, MASUPATRI SHANKAR REDDY S/O MASUPATRI THUMBANADHAM previously called MASUPATRI SHANMUKHA RAO R/O 3-200, SANYASIPUTTUGA, KESUPURAM, SRIKAKULAM, now changed my name from MASUPATRI SHANMUKHA RAO to MASUPATRI SHANKAR REDDY. Henceforth I will be called as MASUPATRI SHANKAR REDDY for all purposes. (Ro.No.44925)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కెనరా బ్యాంక్ Canara Bank

శాంతిపురం బ్రాంచ్ (04488) విశాఖపట్నం. ఫోన్: 8331015772

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్కవెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

ఇ-వేలం తేది మరియు సమయం: 11.03.2026 మ॥ 03.00 గం॥ల నుండి 04:00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 11.03.2026, మ॥ 01:00 గం॥లు వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ. 1,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

| నెం | ఋణగ్రహీత పేరు & బకాయి | వాహనం వివరములు | రిజర్వు ధర |
|---|---|---|---|
| 1. | M/s తాడి ట్రావెల్స్, ప్రొప్రయిటర్: శ్రీ తాడి రామకుమార్ చెల్లించవలిసిన బకాయి: తేది 24.02.2026 నాటికి రూ. 7,01,100.50/- | MAHINDRA SUPRO REG. NO: AP 39 TE 4586 ENGINE NO: HLK6J37075 CHASIS NO: MA1FW2HLWK6J22344 MODEL : 2019 | రూ. 2,23,000/- |

బిడ్లు సమర్పించే ముందు రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ శాంతిపురం బ్రాంచ్ అకౌంట్ నెం.209272434, IFSC Code: CNRB0004488 కు చెల్లించవలెను.

నియమ నిబంధనలు: (1) వాహనములను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. (2) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (3) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంక్ వారికి అధికారం కలదు.

వాహనముల తనిఖీ మరియు మరిన్ని వివరముల కొరకు కెనరా బ్యాంక్ శాంతిపురం బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం నందు ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.

తేది: 24.02.2026, ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## విశాఖలో హిట్ అండ్ రన్ బాధితులకు రూ.3.50 లక్షల పరిహారం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ఆధ్వర్యంలో హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులైన నలుగురికి మొత్తం రూ.3,50,000 పరిహారం అందజేశారు. ఇందులో ఒకరు మృతిచెందగా ముగ్గురు గాయపడినట్లు అధికారులు తెలిపారు.విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన 'రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం' ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు అవసరమైన సహాయం అందజేస్తున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. సహాయక కేంద్రం తీసుకున్న చర్యల ఫలితంగా భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో మృతిచెందిన శ్రీకాకుళం జిల్లా, పోలాకి మండలం, పిరియాగ్రహారం గ్రామానికి చెందిన ఎలమంచిలి రాజులు భార్య ఎలమంచిలి రాజేశ్వరికి రూ.2,00,000 పరిహారం మంజూరు చేశారు.దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గాయపడిన గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం, ఆర్.హెచ్ కాలనీకి చెందిన ఒక బాధితుడికి రూ.50,000 అందజేశారు.ఇదే స్టేషన్ పరిధిలో గాయపడిన తరిణి లక్ష్మికు రూ.50,000 మంజూరు చేశారు. గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గాయపడిన విజయనగరం జిల్లా, మెంటాడ మండలం, మెంటాడ గ్రామానికి చెందిన తాడి సురేష్‌కు రూ.50,000 పరిహారం అందించారు. మొత్తం నలుగురు బాధితుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ కేసుల్లో 27 మంది మృతుల కుటుంబాలకు రూ.54 లక్షలు, 102 మంది గాయపడిన వారికి రూ.51 లక్షలు కలిపి మొత్తం 129 మందికి రూ.1,05,00,000 పరిహారం అందజేసినట్లు తెలిపారు. హిట్ అండ్ రన్ కేసుల్లో పరిహారం పొందేందుకు సహాయం అవసరమైన వారు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ కార్యాలయం, గ్రౌండ్ ఫ్లోర్‌లోని "రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం"ను లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## కల్తీ నెయ్యి కారకులను కఠినంగా శిక్షించాలి

### -గాజువాక టిడిపి బీసీ సెల్ డిమాండ్




గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

పవిత్రమైన ఆలయాల్లో కల్తీ నెయ్యి వినియోగానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గాజువాక తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ డిమాండ్ చేసింది. బుధవారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమిరె శివప్రసాద్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. శివప్రసాద్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అనేక ఆలయాలపై దాడులు జరిగాయని, ఆ దాడులకు వైకాపా నాయకులే బాధ్యులని ఆరోపిం చారు. ఇప్పుడు అదే నేతలు నీతులు చెప్పడం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉందంటూ హేళన చేశారు. పవిత్రమైన నెయ్యి విషయంలో అపవిత్రతకు పాల్పడి, ఇప్పుడు రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు వైకాపా నేతలు దిగజారుతున్నారని మండిపడ్డారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదలకుండా శిక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి డీవీ సత్యారావు, అధికార ప్రతినిధులు మాడిశి వెంకట్రావు, పోలారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోన వెంకట్రావు,మహిళా విభాగం కార్యదర్శి లక్కోజి దేవి, ఉపాధ్యక్షులు కోరుకొండ పద్మ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రెహమాన్, వాణిజ్య విభాగం సెక్రటరీ ముద్రగడ్డ శ్వేతాకుమారి, నాయకులు దాట్ల శ్రీనివాసరాజు, కామేశ్వరరావు, శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

## 62వ వార్డులో అభివృద్ధి పనుల పరిశీలన



గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతమైన జీవీఎంసీ 62వ వార్డులో సాగుతున్న అభివృద్ధి పనులను గురువారం వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు కమిటీ సభ్యు లతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు వార్డులో పనులు శరవేగం గా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఎన్నడూ లేని విధంగా పారిశ్రామిక ప్రాంతంలో దీర్ఘకాలిక సమ స్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మనాభం కన్నయ్య కోనేరులో అనంతుని తెప్పోత్సవం ట్రైల్ రన్

పద్మనాభం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంత పద్మ నాభస్వామి కళ్యాణోత్సవాలలో బాగంగా మార్చి ఒకటివ తేదీన జరగనున్న స్వామివారి తెప్పోత్సవం సందర్భంగా గురువారం పద్మనాభం జంక్షను సమీ పంలో ఉన్న కన్నయ్య కోనేరులో ఉత్సవ కమిటీ సభ్యులు నూతన తెప్పతో ట్రైల్ రన్ కార్యక్రమంను నిర్వహించారు. అయితే ఎన్నో సంవత్స రాల కిందట నిలిచిపోయిన ఈ తెప్పోత్సవంను ఎంపీపీ కె.రాంబాబు భక్తుల సహ కారంతో ఐదు సంవత్సరాల కిందట పునరుద్ధరించారు. అప్పటి నుండి ఆలయానికి సొంత తెప్ప లేకపోవడంతో వేరొక దేవాలయ తెప్పతో నిర్వహించారు. రాంబాబు చొరవతో విశాఖపట్నంకి చెందిన లింగుబోతు జనార్ధన కుటుంబ సభ్యులు ఇచ్చిన రెండు లక్షలతో నూతనంగా ఆలయానికి సొంత తెప్పను సమకూర్చారు. దీంతో ట్రైల్ రన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, నాయకులు పద్మనాభం, దాము, బి సత్యనారాయణ,కె సత్యనారాయణ, నాగు, సన్నిబాబు, సుమంతనాయుడు పాల్గొన్నారు.

## ఓఎల్ఎక్స్ పేరుతో ఆన్‌లైన్ మోసం

### నిందితుడి అరెస్టు -మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఓఎల్ఎక్స్ లో గృహోపకరణాల విక్రయం పేరుతో పలువురిని మోసం చేసిన వ్యక్తిని విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. కంచరపాలెం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఓఎల్ఎక్స్ ప్రొఫైల్ ద్వారా పరిచయమైన నిందితుడు తక్కువ ధరలకు ఏసీలు, ఫ్రిజ్‌లు వంటి గృహోపకరణాలు విక్రయిస్తానని నమ్మబలికాడు. బుకింగ్, రవాణా చార్జీల పేరుతో పలు విడతలుగా డబ్బులు వసూలు చేసి, అనంతరం ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి బాధితులను బ్లాక్ చేసేవాడు. విచారణలో ఇదే విధానంలో మరికొందరు కూడా మోసపోయినట్లు వెల్లడైంది.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు.పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక బృందం సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ నంబర్లను ట్రేస్ చేసి నిందితుడు జలాది నాగరాజును అదుపులోకి తీసుకున్నారు.దర్యాప్తులో నిందితుడు కీప్యాడ్ మొబైల్ ఫోన్లతో కస్టమర్లను సంప్రదించి డబ్బులు వసూలు చేసి, ఆ మొత్తాన్ని "సాట్ స్పోర్ట్స్" బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడి పెట్టినట్లు అంగీకరించాడు. అనేక సిమ్ కార్డులు ఉపయోగిస్తూ పలు రాష్ట్రాల్లో హోటళ్లలో ఉంటూ గత 12 సంవత్సరాలుగా ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించాడు. గతంలో కూడా ఇలాంటి కేసుల్లో అరెస్టు అయినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడిని రిమాండ్‌కు తరలించగా, నేరానికి ఉపయోగించిన మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు.

### ఆన్లైన్ మోసాల పట్ల అపరి మొత్తంగా ఉండండి

ఓఎల్ఎక్స్ వంటి ఆన్‌లైన్ వేదికల్లో కొనుగోళ్లు చేసే ముందు విక్రేత వివరాలు పూర్తిగా ధృవీకరించాలి. తక్కువ ధరకు వస్తువులు ఇస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలి. వస్తువును ప్రత్యక్షంగా పరిశీలించకుండా లేదా నమ్మకమైన ధృవీకరణ లేకుండా చెల్లింపులు చేయరాదు. క్యూఆర్ కోడ్లు, తెలియని యూపీఐ ఐడిలు, అపరిచిత ఖాతాలకు డబ్బులు పంపకూడదు. బ్యాంక్ వివరాలు, ఓటిపి లు, పిన్ లు ఇతరులతో పంచుకోవద్దని పోలీసులు సూచించారు.సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం ఞఞఞ.ఛిఎవతీ-ఛతీఱఎవ.స్ట్రశీఙ.ఱఅ వెబ్‌సైట్ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930ను సంప్రదించవచ్చని పోలీసులు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలు....ట్రాఫిక్ ఆంక్షలు




గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో గాజువాక చైతన్యనగర్ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. ఒకే చోట ఐదు పరీక్షా కేంద్రాలు ఉండటంతో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షేక్ హుస్సేన్ ఈ చర్యలు చేపట్టారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమ వాహనాలను సీఎంఆర్ మాల్ సమీపంలోని లంక గ్రౌండ్‌లో పార్కింగ్ చేయాలి. స్థానిక నివాసితులు ఉదయం 9 గంటల వరకు కాలేజీల వైపు కాకుండా ఇతర మార్గాల్లో వెళ్లాలని సూచించారు. రద్దీని తగ్గించేందుకు ఉదయం 8 గంటలకే విద్యార్థులను లోపలికి అనుమతించాలని కాలేజీ యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా సమయంలో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రజలందరూ సహకరించాలని పోలీసులు కోరారు.

## కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ నేత్ర వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన

ఆరిలోవ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో విద్యార్థులకు ఇది పరీక్షల సమయం కావటంతో ఈ సమయంలో కళ్ళ గురించి వారు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ నేత్ర వైద్యుడు డాక్టర్ అదితి పారిఖ్ మాట్లాడుతూ... సాధారణంగా విద్యార్థులు కంటి ఒత్తిడిని ఎక్కువ సమయం చదవటం వలన కలిగిన అలసట అని కంప్యూటర్ విజన్ సింగ్రోమ్ కంటి సమస్యకు కారణమై దృష్టిని, పనితీరును దెబ్బతీస్తుంది అన్నారు. పూర్వం మాదిరి చదువులు పుస్తకాలకే పరిమితం కాక, పాఠశాలలో స్మార్ట్ బోర్డులు చూడటం, అర్ధరాత్రి వరకు చదవటం, మాక్ టెస్ట్‌లు వ్రాయటం, ఒక స్క్రీన్‌పై నోట్స్, మరొక స్క్రీన్‌పై వీడియోలు చూడటం జరుగుతున్నా దని, ఈ ఆధునిక మార్పులు చదువును సులభతరం చేసినప్పటికీ, ఇది చాపక్రింద నీరులా నెమ్మదిగా కంప్యూటర్ విజన్ సింగ్రోమ్ వంటి నేత్ర సమస్యలకు దారితీస్తుందన్నారు. విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడే సమయంలో కంటి నొప్పి, తలనొప్పి, సూటిగా చూడటంలో ఇబ్బంది, దృష్టి సరిగాలేక పోవటం అనేక కంటి సమస్యలతో నేత్ర వైద్యుల దగ్గరకు రావటం జరుగుతుందన్నారు. సరియైన భంగిమలో కూర్చోకపోవటం, స్క్రీన్ ఎత్తు, కాంతి సక్రమంగా లేకపోవటం వలన దృష్టి అసౌకర్యానికి గురవుతుందని, ఇది క్రమేణా కంప్యూటర్ విజన్ సింగ్రోమ్ కంటి సమస్యకు దారితీస్తుందని, పరీక్షల సమయంలో కంటి సంరక్షణకు కఠినమైన చర్యలు పాటించనక్కరలేదని,20-20-20 నియమం అనుసరిస్తే చాలని అంటే ప్రతి 20 నిమిషాలకు, 20 అడుగుల దూరంలోని దాన్ని 20 సెకన్ల పాటు చూడటమే. ఈ కాస్త విరామం కంటి నరాలకు విశ్రాంతిని అందించటమే కాక కంటి అలసటను తగ్గించుటకు సహకరిస్తుందన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### విశాఖ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా సుమారు 200 మంది విద్యార్థులు, ఆన్‌లైన్ ద్వారా 650 మంది పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసవ్వడం వల్ల దీర్ఘకాలిక శారీరక, మానసిక, సామాజిక నష్టాలు సంభవిస్తాయని తెలిపారు. ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కెరీర్ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని, కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయని, సమాజం బలహీనపడుతుందని హెచ్చరించారు. ద్యార్థులు అప్రమత్తంగా ఉండి సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి యువకుడు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా 'వారియర్స్'గా మారాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి పోలీసు యంత్రాంగానికి సహకరించాలని, అవగాహన, ముందస్తు నివారణే మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రధాన మార్గమని నొక్కిచెప్పారు.విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి సి ఎస్ సి) సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ విభాగం ప్రతినిధులు, విసిఎస్సి సభ్యులు, హెచ్‌పీసీఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు. సురక్షితమైన, ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత విశాఖపట్నం నిర్మాణానికి నగర పోలీస్‌శాఖ, విసిఎస్సి కట్టుబడి ఉన్నాయని ప్రతినిధులు తెలిపారు.

## ఘనంగా గొర్లె ధర్మవరం నల్లమారమ్మ పండగ మహోత్సవాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అచ్చుతాపురం మండలం గొర్లె ధర్మవరం గ్రామంలో గురువారం నల్లమారమ్మ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఎడ్ల బండ్ల పోటీలు నిర్వ హించగా విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి - అంకుపాలెం శ్రీ ఆంజనేయ టీమ్, ద్వితీయ బహుమతి - చోడవరం ఆదిరెడ్డి రాము, తృతీయ బహుమతి - సింహాద్రిపురం అభయ ఆంజ నేయ టీమ్, నాల్గవ బహుమతి- నర్సయ్యపేట ముమ్మన రాము, ఐదవ బహుమతి - కుంద్రం మరిడిమాంబ టీమ్ విజేతలు కాగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్విని నూకరాజు, మాజీ సర్పంచ్ గొర్లె రామజోగి, గొర్లె రమణ, గొర్లె నర్సింగరావు, నానేపల్లి సన్యాసి నాయుడు, మడక కృష్ణమూర్తి, గొర్లె వెంకట కృష్ణ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటల నుండి తీన్మార్ డప్పులుతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించి, రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## అంకురార్పణతో మొదలైన అనంతుని తిరు వార్షిక కళ్యాణ మహోత్సవాలు

పద్మనాభం,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పద్మనాభం దివ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మ నాభస్వామి తిరు వార్షిక కళ్యాణ మహోత్సవాలు గురువారం రాత్రి నుండి అంకు రార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజుల నుండి జరగనున్న ఈ కళ్యాణోత్సవాలకి ఆలయ ఈఒపిఎల్ఎన్ రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శ్రీకారం చుట్టారు. అయితే కుంతీ మాధవస్వామి ఆలయం నుండి మేథనీదేవి (భూదేవి) అమ్మవారిని పల్లకీలో తీసుకొచ్చి పూర్వ సాంప్రదాయ ప్రకారం గ్రామ సంతబయలు వద్ద వేంచేయిం చారు. అక్కడ సీతారామాంజనేయస్వామి అర్చక బృందం భూదేవికి విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం పూజలను నిర్వహించారు. అక్కడ సేకరించిన పుట్టమన్నును ఆలయానికి తీసుకెళ్లి పాలికలలో అంకురాలు కలిపారు. ఎంపీపీ రాంబాబు, నాయకులు పద్మనాభం, ఎర్రినాయుడు, పైడిరాజు, నాగు, సన్నిబాబు పాల్గొన్నారు.

## పోలీస్ సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచేలా సమర్థవంతమైన పనితీరు ప్రదర్శించండి

### పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను గురువారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పనితీరును సమగ్రంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిసరాల్లోని ఖాళీ ప్రదేశాలను వ్యర్థాలతో నింపకుం డా శుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేషన్‌లో తగిన సిబ్బంది అందుబాటులో ఉండాలని, పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలని సూచిం చారు. అన్ని రిజిస్టర్లు సమయానుకూలంగా నవీకరించాలన్నారు.అనంతరం ఫిర్యాదులతో వచ్చే ప్రజలతో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా కూర్చోబెట్టి వారి సమస్యలను శ్రద్ధగా విని, పారదర్శకంగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, గంజాయి రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా అధికార దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచేలా సమర్థవంతమైన పనితీరు ప్రదర్శించాలని సీపీ సిబ్బందికి సూచించారు.

## 28 నాటికి యు.ఎఫ్.ఎస్.కుటుంబ సర్వే పూర్తి చేయాలి

### తూర్పు జోన్‌లో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ఆరిలోవ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం తూర్పు జోన్‌లో పర్యటించి పలు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామాలయం, గాంధీ నగర్ జంక్షన్, సంజయ్ గాంధీ కాలనీ-01 సచివా లయాల్లో జరుగుతున్న యు.ఎఫ్.ఎస్. కుటుంబ సర్వే పురోగతిని సమీక్షించారు. ఈ తనిఖీల సందర్భంగా పలు అంశాలపై అధికారులకు, సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. కుటుంబ సర్వేను ఫిబ్రవరి 28 నాటికి తప్పనిసరిగా 100 శాతం పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు సర్వే ప్రారంభించని సచివాలయ సిబ్బందిపై ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. తూర్పు జోన్ పరిధిలోని కొన్ని పరిమిత ప్రాంతాల్లో ప్రజలు సర్వేకు సహకరించకపోవడంపై జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజల సహకారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రజలు సచివాలయ సిబ్బందికి పూర్తిగా సహకరించి యునిఫైడ్ ఫ్యామిలీ కుటుంబ సర్వేను శాతం పూర్తయ్యేలా తోడ్పాటు అందించాలని, అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే 48వ వార్డులో ఓట్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన సంబంధిత విభాగాల అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉషారాణి, ఎన్నికల విభాగం అధికారులు పర్యటనలో పాల్గొన్నారు.

## లైంగిక దాడి పాల్పడిన యువకునికి 20 ఏళ్లు జైలు - రూ.లక్ష జరిమానా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




మైనర్ బాలికను అపహరించి ఆమెపై లైంగిక దాడి చేసి, హత్య చేసిన యువకునికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి గురువారం తీర్పు చెప్పారు. జైలు శిక్షతోపాటు లక్ష రూపాయల జరిమానా కూడా చెల్లించాలని, అందులో రూ.50 వేలు బాధితులకి ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించడం వివరాలు ఇలా ఉన్నాయి. మైనర్ బాలిక యస్ ఆర్ జిల్లా లోని చేరుముఖమం గ్రామం, జి. కె. వీధి లో నివాసం ఉండేది. 2024 జనవరి నెల నాటికి ఆమె 5వ తరగతి పూర్తి చేసి ఆరవ తరగతిలో ప్రవేశించింది. బాలిక చదువుతున్న పాఠశాలకు వెళ్ళేటప్పుడు అదే ప్రాంతానికి చెందిన నే ఒక యువకుడు ఆటో డ్రైవర్ గా పనిచేసేవాడు . వీరిద్దరి మధ్య ప్రేమ పుట్టింది. అదును కోసం చాలా రోజులు ఆగాడు 1 నెల 2వ తేదీ న 2024 సంవత్సరము లో అందరు కొత్త సంవత్సరాల వేడుకలు లో ఉండగా బాలికను ఒక ఇంట్లో కి తీసుకొని వెళ్లి, ఆమెపై లైంగిక దాడి చేసి, బాలిక మరణానికి కారణం అయ్యాడు. ఆత్మ హత్య గా సృష్టించి ఇంట్లో వేలాడ దీసాడు, బాలిక స్నేహితులు స్నాక్ కోసం ఇంటికి వచ్చి చూసి, పెద్దలకు చెప్పారు. ఆత్మ హత్య అనుకొని బాలిక ను ఖననం చేశారు. బాలిక తల్లి తండ్రులు జనవరి 5 తేదీన ఇంటికి వచ్చిన స్నేహితులు లను ఆరా తీయగా పాంగి రమేష్ సంగతి చెప్పారు. అనుమానం వచ్చి పోలీసులు ల కు పిర్యాదు చేశారు. పోలీసుల విచారణ లో నిందితుడు గుట్టు బయట పడింది. నిందితుని అరెస్టు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించింది. నిందితునికి ఇతర నేరాల్లో కూడా జైలు శిక్ష పడింది. అయితే అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు జరగాలని న్యాయమూర్తి తమ తీర్పులో స్పష్టం చేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

## వైకాపాలో శ్రీనివాసరెడ్డి పాత్ర అభినందనీయం

### -గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి



గాజువాక,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

75వ వార్డ్ వైకాపా అధ్యక్షులు గొందేశీ శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం వైకాపా అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం అని గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి పేర్కొన్నారు. జీవీఎంసీ 75వ వార్డు వైకాపా అధ్యక్షులు గొందేసి (బుజ్జి) శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం సాయంత్రం పెదగంట్యాడ ఫైర్‌స్టేషన్ జంక్షన్ వద్ద గల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి తిప్పల దేవనరెడ్డి పాల్గొని శ్రీనివాసరెడ్డిని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ గల సైనికుడిగా పనిచేస్తూ, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీనివాసరెడ్డి పోషిస్తున్న పాత్ర అభినందనీయమని దేవనరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పరదేశి, ధర్మాల శ్రీనివాసరెడ్డి, గొందేసి మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, పల్లా పెంటారావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హామీతో సహకార ఉద్యోగుల సమ్మె తాత్కాలిక విరమణ

ఆనందపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి, రాష్ట్ర ఇచ్చిన హామీతో సమ్మెను తాత్కా లికంగా విరమించినట్టు సహకార సంఘాల సిబ్బంది ప్రకటించారు. న్యాయమైన సమస్యలు పాక్షికంగా పరిష్కారమైనట్లు భావిస్తున్నట్టు వారు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేసి సమస్యలన్నీ కమిటీలో చర్చించి పరిష్కరిస్తామని మంత్రి గన్ని వీరాంజనేయులు హామీ ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం వెంటనే అమలు చేసే హామీలలో గ్రాట్యూటీ రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంపు, వేతన సవరణ నిమిత్తం 20 శాతం జీతాలు పెంపు, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరికీ ఐదు లక్షల ఆరోగ్య భీమా, ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ ముందుగానే టైం ప్రోగ్రాం ప్రకారం అమలు చేయడం, 2019 తర్వాత చేరిన ఉద్యోగులకు న్యాయం చేయడం వంటి అంశాలతో పాటు మిగిలిన అన్ని అంశాలు కమిటీలో చర్చించి మూడు నెలలు లోపే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగ యూనియన్ల ఐక్యవేదిక తెలిపారు.




## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బుచ్చయ్యపేట ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

బుచ్చయ్యపేట మండలం సెక్షన్ పరిధిలోగల రాజం సబ్ స్టేషన్ కి కింద వచ్చు గ్రామాలకు తేది 280226 న సబ్ స్టేషన్ మరమ్మతులు, లైన్ ఏ బి స్విచ్ ఏర్పాటు,చెట్టుకొమ్మలు తొలగింపులు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంలో ప్రజలు అందరూ సహకరించాలని కోరారు.

## ఏ.ఎం.ఏ.ఎల్.కళాశాలలో ఏయూ బాలుర సెంటినరీ ఖోఖో పోటీలు ప్రారంభం

**అనకాపల్లి ఫిబ్రవరి 26 ;(ప్రభాతవార్త)**



ఆంధ్ర విశ్వవిద్యాలయం 100 సంవత్సరాల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెంటినరీ ఉత్సవాల లో భాగంగా ఏయూ ఖో ఖో పురుషుల పోటీలు గురువారం ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో సుమారు 7 జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలకు కాలేజీ కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు ( శ్రీను) పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని, పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యక్షులు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, ప్రిన్సిపాల్ జి. జయాబాబు, వైస్ ప్రిన్సిపాల్ టి. నిరంజన్ కుమార్, జి.బి. మెంబర్ వాసిరెడ్డి బాలకృష్ణ, సూపరింటెండెంట్ పి.అనురాధ, సెలక్షన్ కమిటీ సభ్యులు కే. చక్రవర్తి, డా. ఆర్. కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్ డా. కె వి.ఎస్. నాయుడు, స్టాఫ్ హాజరయ్యారు.

## అనకాపల్లి చేరుకున్న రోటరీ క్లబ్ సభ్యుల సైకిల్ యాత్ర

**అనకాపల్లి ఫిబ్రవరి 26 :(ప్రభాతవార్త)**



అనకాపల్లి ఆధ్వర్యంలో .డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి, మల్లికార్జున రావు, గోపాలరాజు, బాబి పోలియో ఫండ్ రైజింగ్ సైకిల్ యాత్ర ఫిబ్రవరి 18 ఇచ్ఛాపురం నుండి బయలుదేరి విశాఖపట్నం సోమవారం చేరుకుంది. ఫేస్2 లో విశాఖపట్నం నుండి బయలుదేరి గురువారం అనకాపల్లి సుంకరమెట్ట జంక్షన్ కు చేరుకుంది. వారిని అనకాపల్లి పట్టణ రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పోలియో ఫండ్ రైజింగ్ కు ఎంతో మంచి ఆశయంతో ఆయన 57 సంవత్సరాల వయసులో ఇచ్ఛాపురం నుండి కాకినాడ వరకు అన్ని రోటరీ క్లబ్స్ నీ కలుస్తూ సైకిల్ యాత్ర మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ రోటరీ క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి కెవిపిఎస్ ప్రకాష్ రావు, కోశాధికారి బి సర్వారావు, బుద్ధ సత్యనారాయణ, సాన త్రినాథ్, క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రంగులతో 247 స్తంభాలకు రింగ్ పోల్స్ ఏర్పాటు: మాదంశెట్టి నీలబాబు

**అనకాపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**



84 వ వార్డు బైపాస్ జంక్షన్ నుండి శారద బ్రిడ్జ్ వరకు నాగులపల్లి జంక్షన్ నుండి విజయరామరాజుపేట బ్రిడ్జి వరకు చింతా వారి వీధి నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు 247 విద్యుత్ పోల్స్ కు మూడు రంగులలో జాతీయ జెండా లో ఉన్న రంగులు మాదిరిగా లైటింగ్ రింగ్ పోల్స్ ఏర్పాట్లు జరుగుతున్నాయని 84వ జోన్ కార్పొరేటర్ మాదంశెట్టి నీలబాబు తెలియజేశారు. గత కౌన్సిల్లో కార్పొరేటర్ చిన్న తల్లి ప్రతిపాదించిన మేరకు ఈ ప్రతిపాదనకు నిధులు మంజూరు చేసినందుకు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ప్రసాదుల మేరకు ఈ నిధులు మంజూరై పనులు చేపట్టడం జరుగుతుందని నీలబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ కుస్తీ పోటీలకు టెక్నికల్ రిఫరీగా జ్యోతిర్మయి ఎంపిక

**అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**



అండర్ 15, 2026 జాతీయ రెజ్లింగ్ (కుస్తీ)పోటీల ఛాంపియన్‌షిప్ తమిళనాడు సేలం పట్టణంలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహిస్తున్నారని దీనికి గాను అనకాపల్లి గ్రామానికి చెందిన సీనియర్ రెజ్లింగ్ క్రీడాకారిణి టి. జ్యోతిర్మయి టెక్నికల్ రెఫరీగా ఎంపికైనట్లు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు లిఖిత పూర్వక ప్రకటన విడుదల చేశారని జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మళ్ల మాణిక్యాలు, కార్యదర్శి హేమసాయి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆళ్ల ప్రవీణ్, సతీష్ ఇతర సభ్యులు అలాగే నేషనల్ బాడీ బిల్డర్ సెలపరశెట్టి బాబి అభినందనలు తెలిపారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ ను సత్కరించిన "మీగడ"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



విశాఖపట్నం వెళ్తూ నక్కపల్లిలో ఉన్న మెగా అభిమాని మీగడ గృహానికి గురువారం సాయంత్రం వచ్చిన మెగా అభిమాని, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కోటి సాయి ని మెగా అభిమానులు, మండల టీడీపీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ(కేబీ), తోట అప్పారావు లు కలిసి ఘనంగా సత్కరించారు. వారితోపాటు దేవస్థానం డైరెక్టర్లు పగడాల మురళి, నాగరాజులను సత్కరించారు. వారికి జ్ఞాపికను అందజేశారు.

## స్టాపర్స్ ఏర్పాటు

**(నక్కపల్లి, రూరల్ ప్రభాతవార్త)**




ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగపడేందుకు నక్కపల్లి సిఐ జూరెడ్డి మురళి వినతి మేరకు స్పందించి న నాగార్జున సిమెంట్ సంస్థ ముందుకొచ్చి 20 ట్రాఫిక్ స్టాపర్లు అందజేశారు. ఉప్మాక శ్రీనివాస కళ్యాణం బందోబస్తు ఏర్పాట్ల దృష్ట్యా, రహదారిపై ప్రమాదాలు నివారించుటకు ట్రాఫిక్ నియంత్రణ సజావుగా కొనసాగుటకు అవసరమైన ప్రదేశాలలో వాటిని వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసేందుకు ఉపయోగపడతాయని చెబుతూ నాగార్జున సిమెంట్ యాజమాన్యానికి సిఐ మురళి, ఎస్సై సన్నీ బాబు, మహిళా ఎస్సై సాహిబా అంజుమ్ లు అభినందనలు తెలిపారు.

## కాలనీకి సిసి రోడ్లు నిర్మాణం

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో నిర్మించిన సిసి రోడ్లను పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడ్డూరి లోవ రాజు, మీగడ సత్యనారా యణమూర్తి, కక్కిరాల సురేష్, దేవవరపు లోవరాజు, బీసీ నాయకులు కోసూరి శ్రీను, బద్రి ,వ్యాపారవేత్త సత్యనారాయణ ఉన్నారు.

# వైభవంగా శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయప్రతిష్ట మహోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న సుందరపు వెంకట సతీష్ కుమాం
- మాజీ ఎంపీ పప్పల చలపతిరావు... మాజీ ఎమ్మెల్యేలు... యువి రమణమూర్తి రాజు, కరణం ధర్మశ్రీ..





**ఎలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలో పెదపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అతి భారీ దేవాలయం శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. దైవజ్ఞులు రైజేటి శ్రీరామాచార్యులు చేతుల మీదుగా ప్రతిష్ట కార్యక్రమం గురువారం నాడు అతి వైభవం జరిగింది. ఈ ఆలయంలో గత మూడు రోజుల నుంచి ఇక్కడ కొలువుదీరనున్న దేవీదేవతల విగ్రహాలకు సంప్రోక్షణ జలాధివాసం, క్షీరాదివాసం, ధాన్యాధివాసం నిర్వహించి, గ్రామాల్లో ఊరేగింపు చేసి,ఈ దేవతా మూర్తుల ప్రతిష్టతో పాటు పసిడి కలశం, ధ్వజస్తంభ ఆరోహణ ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు దాహార్తిని తీర్చే మజ్జిగ చలివేంద్రం పోతల బ్రదర్స్ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ టీటీడీ చైర్మన్ పప్పల చలపతిరావు, ఉత్తరాంధ్ర జనసేన రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త సుందరపు వెంకట సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కన్న బాబురాజు, వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ, మునిసిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరావు అగ్రేపు గుప్తా, బోదుపు గోవిందు,కౌన్సిలర్లు దాసరి చిన్నమ్మలు, దుంగ అచ్చితరావు, గ్రామ పెద్దలు బొద్దపు ఎర్రయ్య దొర,దాసరి కుమార్, బొద్దపు శ్రీను,బొద్దపు నాగేశ్వరరావు,బొద్దపు రమణ, శివ,పప్పు ఈశ్వరరావు ,కమిటీ వారు,భక్తులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పరివర్తన సొసైటీ

- కోఆర్డినేటర్ శ్యామల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త)**



మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని మండల కేంద్రమైన ఎస్ రాయవరం వెలుగు ఆఫీస్ లో గురువారం పరివర్తన వ్యసన విముక్తి కేంద్రం సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ (సీడ్) ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ శ్యామల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో రకాలుగా ప్రలోభాలకు గురైన యువతులు గంజాయి. గుట్కాలు. మాదకద్రవ్యాలకు. అలవాటు పడుతున్నారని. వీటి నుండి యువకులు పరివర్తన చెంది వ్యసనముల నుండి విముక్తి కావాలని ఆమె పిలుపునిచ్చారు. పరివర్తన వ్యసన విముక్తి కేంద్రంలో డాక్టర్లు నర్సులు మానసిక వైద్యులకు అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా కౌన్సిల్స్ ఇస్తారని. డాక్టర్ల పరివేక్షణలో అన్ని జరుగుతాయని ఈ యొక్క పరివర్తన వ్యసనవిముక్తి కేంద్రం అనకాపల్లి విసినికాడ గ్రామం లో ఉందని ఆమె తెలియజేశారు. వీటిలో ఆధ్యాత్మిక పరమైన సేవలు మానసిక ఉల్లాసం కోసం ఆటలు పాటలు కార్యక్రమాలు కూడా ఉన్నాయని. అలాగే ఆధ్యాత్మిక గ్రంథాలు కూడా ఉన్నాయని ఆమె తెలియజేశారు. అనంతరం ఏపీఎం శివప్రసాద్ మాట్లాడుతూ.. వ్యసనములకు బానిస అయిన వారికి ఈ సంస్థ లో నెల రోజులు పాటు ప్రత్యేక తరగతులు ప్రత్యేక శిక్షణ ఉచితంగా భోజనంతో ఈ సంస్థ ఏర్పాటు చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి సీసీలు పాల్గొన్నారు.

## మతములకు అతీతమైన త్రైత సిద్ధాంత గ్రంథముల ప్రచారం

**ఎస్ రాయవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమండ్రీ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం మండలంలో సైతార్ పేట. జంగులూరు వేలంపాలెం గ్రామాల్లో ఇంటింటా ప్రథమ దైవ గ్రంథం భగవద్గీత, ద్వితీయ దైవగ్రంథం బైబిల్, అంతిమ దైవగ్రంథం ఖురాన్, అను సర్వమతముల త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు మూడు మతముల గ్రంథముల కు వివరణ వ్రాసి అన్నింటి లో సారాంశం ఒకటేనని అందరికీ తెలియజేశారన్నారు.త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా ప్రతి మతం లో ఒకే సిద్ధాంతం ఇమిడి ఉందని అన్ని గ్రంథాల్లో చెప్పబడిన ధర్మం ఒకటేనని అర్థం కాగలదు.ఏసు క్రీస్తు ఒక గొప్ప యోగి అని భగవద్గీత లోని కర్మయోగ విధానాన్నే తన సువార్త వాక్యాలలో తెలియజేశారని అన్నారు. మత మార్పిడి వలన దైవ సంబంధ పాపం వస్తుందని. కేవలం జ్ఞానం ను పంచమని ఏసు చెప్పాడు అని అందుకు ఆధారాలు కూడా ఉన్నాయి అన్నారు. మొత్తానికి భగవద్గీత అయినా బైబిల్ అయినా ఆత్మ జ్ఞానం ను మాత్రమే తెలియజేస్తున్నాయన్నారు . ఏ మతం లో ఉన్న వారు ఆ మతం లోనే ఉంటూ అన్ని గ్రంథాలు చదువుతూ మనుషలలో దైవత్వాన్ని ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. వేరు వేరు కాలమాన పరిస్థితులకు అనుసరించి దేవుడు మూడు మతాల వారికి మూడు గ్రంథాలను వేరు వేరు దేశాలలో జ్ఞానాన్ని గ్రంథములు గా అందజేశాడు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాస్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన కొణతాల

**అనకాపల్లి ఫిబ్రవరి 26 :(ప్రభాత వార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరను రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది. మార్చి 8న శ్రీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కలశ స్థాపన, ప్రతిష్ట మహోత్సవముల ఆహ్వానపత్రిక లను గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఆలయ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు అన్నీ కూడా ఎటువంటి లోటుపాటులు లేకుండా పరిపూర్ణంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన యువశక్తి సభ్యత్వ నమోదు డ్రైవ్

**(రాంబిల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త)**




రాంబిల్లి మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య వ్యవహారాల ప్రతినిధి సుందరపు వెంకట విజయ్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎలమంచిలి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు, జనసేన పార్టీ స్థాపన నుండి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, అవినీతి నిర్మూలన మరియు బాధ్యతాయుత పరిపాలన కోసం నిరంతర పోరాటం చేస్తుందని, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధరలు, మహిళల భద్రత మరియు సామాజిక సమానత్వం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ పనిచేస్తుందని అన్నారు, మనము కూడా మన నాయకుడు సిద్ధాంతాలను ప్రజలకు తెలిసేలా చేసి మన నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క జన సైనికుడు గ్రామస్థాయిలో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, బైలపూడి శ్రీరాందాసు, మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోటూరు శ్రీవాణి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేవీ కాలనీలో ఘనంగా ఎల్లారమ్మ పండగ

**(రాంబిల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం నేవీ పునరావాస కాలనీలో ఎల్లారమ్మ పండగ గురువారం వైభవంగా జరిగింది, భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, అమ్మవారిని పుష్పాలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు, ఆలయం లోపల బయట పుష్పాలు విద్యుత్ దీపాలతో ఆకట్టుకునేలా అలంకరించారు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు, కోలాటాలు, భజనలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి, కొందరు దాతలు ఆలయం వద్ద ప్రసాదాలను పంపిణీ చేశారు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, యువకులు ఉత్సవాలను పర్యవేక్షించారు.

## జానకిరాంపురంలో వైభవంగా తలుపులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**గొలుగొండ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**




జానకిరాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన తలుపులమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. పూజలు హోమాలతో అమ్మవారి ప్రతిష్ట ఆలయ ప్రారంభం కన్నుల పండుగ సాగింది. పప్పుశెట్టి ఏమైంది పాలెం పంచాయితీ శివారు గ్రామమైన జానకిరాంపురంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ వారు సహకారంతో మంజూరు చేసిన ఆలయం నిర్మాణం పూర్తి చేసుకొని గురువారం వేద పండితులు మంత్రాలతో అమ్మవారి యంత్ర పూజ నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల పద్మావతి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మహోత్సవమైన కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామ ప్రజలు గ్రామ ఆడపడుచులు బంధువులు ఆప్తులు అధిక సంఖ్యలో పాల్గొని యజ్ఞ అవమాలను తిలకించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ శిఖర కలశ నిర్మాణం, ప్రారంభం అనంతరం ఆలయం పై నుండి ఆడపడుచులు గ్రామస్తులు తీసుకొచ్చిన బూరెలను దొర్లించారు. వాటిని అందుకునేందుకు గ్రామస్తులు భక్తులు పోటీపడ్డారు. గ్రామం పై భాగంలో ఉన్న వనంలో గ్రామస్తులు ఎంతో కాలంగా వేప చెట్టుకు పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. గుడి నిర్మాణమని తలచి టీటీడీ సహకారంతో ఆలయాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం నుంచి వచ్చిన వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్టించారు. గ్రామ పెద్దలు, జానకిరాంపురం యువత, శ్రీ కోదండరామ స్వామి ఆలయ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బంధువు ఘనంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అనంతరం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసి భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



కోట ఉరట్లమండలం గొట్టివాడ పంచాయతీ లో, రాష్ట్ర హోంశాఖ మాత్యులు వంగలపూడి అనిత ఆశీస్సులతో ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనులు సుమారు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం కోట ఉరట్ల పిఎసిఎస్ డైరెక్టర్ సుంకర బాబ్జి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందనాడ మాణిక్యం, గొట్టువాడ పార్టీ అధ్యక్షులు బండి రమణ, పాల సంఘం అధ్యక్షులు చందనాడ అర్జున, సీనియర్ నాయకులు బాల్యం రామారావు, రామచంద్రపురం ,వందూరు, చౌడువాడ, కైలాస పట్నం గ్రామాల నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంజి శ్రీను ,గంజి అప్పలనాయుడు, తుంపాల చెల్లారావు ,సఖి రెడ్డి శివ, పాలకొండ రమణ, భీముని మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

- పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన కొణతాల


**అనకాపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాత వార్త)**




జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గురువారం నుంచి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన స్థానిక రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నుండి ప్రారంభించారని తెలిపారు. పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో, ఎవరైతే పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకుంటున్నారో వారు క్షేత్రస్థాయిలో పని చేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించి అప్పుడే వారు పార్టీలో సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు అని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సాధకులు గ్రామస్థాయి.,మండల స్థాయి, వార్డు స్థాయిలలో , అందరూ ప్రధానపాత్ర వహించి ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా కొణతాల రామకృష్ణ జనసేన పార్టీ తొలి క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం రామకృష్ణ చేతుల మీదగా తగరంపూడి మహిళలు, జనసేన నాయకులు,మాజీ సైనికులు,సభ్యులకు క్రియాశీలక సభ్యత్వం అందించారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల ఉద్యోగుల సంఘానికి సొంత భవనం కోసం వినతి

**అనకాపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**



మాజీ సైనికుల ఉద్యోగుల సంఘానికి సొంత భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ మాజీ సైనిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనకాపల్లిలో దాదాపు 8000 మంది మాజీ సైనికులు ఉన్నారని, వారందరూ అనకాపల్లి సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను స్థాపించి, ఒక ప్రైవేట్ కార్యాలయాన్ని తీసుకొని వారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని . ప్రభుత్వం మాకు భూమిని ఇస్తే, మేము అక్కడ ఒక జిల్లా సొసైటీ భవనాన్ని నిర్మించుకుంటామని, అక్కడ మేము యుద్ధ స్మారక చిహ్నం సొసైటీ భవనాన్ని నిర్మించి సైనిక్ కార్యక్రమాలను నిర్వహిస్తాము వినతి పత్రంలో పేర్కొన్నారు. 10 నుండి 15 సెంట్ల భూమిని ఇప్పించవలసిందిగా వినత పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## పోలీస్ కేసులపై అవగాహన పెంపొందించుకున్న న్యాయ కళాశాల విద్యార్థులు

**అనకాపల్లి ఫిబ్రవరి 26; (ప్రభాత వార్త)**



పట్టణ పోలీస్ స్టేషన్ ను శిరిడి సాయి న్యాయ కళాశాల విద్యార్థులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ కేసులు నమోదు, వాటి వివరాలు, మానవ హక్కుల కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారి వెంట కళాశాల ప్రిన్సిపల్ బి శంకర్, కరస్పాండెంట్ వెంకట వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.




# వస్తువులు కొనుగోలుపై జిఎస్‌టి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి
## : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తన క్యాంప్ కార్యాలయం కార్యాలయం నుండి నిన్న రాత్రి వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అల్లూరి జిల్లా, పోలవరం జిల్లాకు సంబంధించిన అన్ని శాఖలతో కమర్షియల్ టాక్సెస్ అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్. బుధవారం సాయంత్రం వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగము, మెడికల్ విభాగము, పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, స్టాంప్స్ అండ్ రెవెన్యూ, డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, లీగల్ మెట్రాలజీ, మైండ్సెన్ జువాలజీ విభాగము, లీడ్ బ్యాంకు మేనేజర్, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ మేనేజర్, మైన్స్ డిపార్ట్మెంట్, డీఈవో, మార్కెటింగ్ శాఖ మరియు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా లో జీఎస్టీ రెవెన్యూ పెంచటానికి అన్ని శాఖలు కలిసికట్టుగా పని చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ వర్కులు చేసే కాంట్రాక్టర్లు బిళీగి పరిధిలో ఉన్నట్లయితే వారి ఎకౌంట్లు పరిశీలించి జిఎస్టి చెల్లించే విధంగా చూడాలన్నారు. పాత బకాయిలు జిఎస్టి ఉన్నవారి యొక్క డీలర్లు ఆస్తులు వివరములు ఇచ్చి జీఎస్టీ అధికారులతో అటాచ్మెంట్స్ అవ్వాలని సూచించారు. లీళిశి ఉన్న వస్తువులను బిళీగి రేట్ తో కలిపి తగ్గింపు ధరలు అమ్మకలు జరిగేలా చుడాలని తెలిపారు. జిఎస్టి తో కలిపి రెట్టింపు ధరలు అమ్మకలు జరిగిన ఎడల అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు, కాంట్రాక్టర్లు నెలవారీ రిటర్న్లు వేసి నిబంధనల ప్రకారం టాక్స్ కట్టేవిదంగా చుడాలని సూచించారు. ఇంటి పన్ను చెల్లించేవారు, కొత్త బిల్డింగులు కట్టుటకు అనుమతులు పంచాయతీ నుండి తప్పనిసరిగా తీసుకోవాలని, అందుకు సంబంధించిన విధివిధానాలు రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తద్వారా పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని తెలిపారు. ఇంటి పన్ను వాటర్ టాక్స్ బకాయిలు వసూలు లో స్పీడ్ పెంచాలన్నారు. డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డిఎంహెచ్ఓ, లీగల్ మెట్రాలజీ సకల సమన్వయంతో షాపులు,మెడికల్ ఫార్మా పై పర్యవేక్షించి తనిఖీలు నిర్వహించి లైసెన్సుల రెగ్యులర్టిని పరిశీలించి చూడాలన్నారు. అలా లేని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి నెలకు ఒకసారి వీటిపై సమీక్ష నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ రమేష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కే కృష్ణవేణి, రెండు జిల్లాల ఇంజనీర్ విభాగ అధికారులు,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీరాజ్ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



## సచివాలయ సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందించాలి
**- టిడిపి అరకు ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర**

**హుకుంపేట, ఫిబ్రవరి 26,(ప్రభాతవార్త)**



సచివాలయం సేవల ద్వారా ప్రజలకు మరింత దగ్గరి చేర్చల సచివాలయం సిబ్బంది పని చేయాలని టీడీపీ అరకు నియోజకవర్గం ఇంచార్జి, విజయనగరం జోనల్ 1 ఏపీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. మండలం లోని సంతారి పంచాయతీ సచివాలయం లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సిబ్బంది వివరాలు సమయపాలన హాజరు పట్టిక అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.సచివాలయం సేవల గురించి వెల్ఫేర్ అసిస్టెంట్ వంపూరు శిరీష ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్,వెల్ఫేర్ అసిస్టెంట్ ఇద్దరే ఉండడం పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సిబ్బంది సకాలంలో హాజరై ప్రజలకు సేవలు పూర్తిస్థాయిలో అందించాలని ఆయన అన్నారు. సమయపాలన పాటించకుండా ప్రజలు కు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే విషయంలో విఘాతం కలిగిస్తే సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో చేర వెయ్యాలన్నారు. గ్రామసభలు ప్రభుత్వ పథకాల అవగాహన కార్యక్రమంలో కూటమి నాయకుల ద్వారానే నిర్వహించాలన్నారు. సిబ్బంది అందరూ అంతా అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సర్పంచ్లు ఎంపీటీసీలు, నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయితో భవిష్యత్తు చిత్తు

**హుకుంపేట ఫిబ్రవరి 26,(ప్రభాతవార్త)**



గ్రామ పంచాయతీ లో గల దాలిగుమ్మడి గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సీఐ సన్యాసి నాయుడు నేతృత్వంలో కాసో ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత తమ భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దని హెచ్చరించారు. గ్రామంలో విస్తృతంగా సోదాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో గంజాయి పెడ్లర్లపై నిఘా పెట్టడం, గ్రామంలో బయటి ప్రాంతాల నుంచి వచ్చి నివసిస్తున్న వారి వివరాలు సేకరించడం, నాటుసారా తయారీ మరియు అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో నివసించే ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు నమోదు చేసి, అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి బయటి ప్రాంతాల నుంచి వచ్చే అనుమానాస్పద వ్యక్తులను గ్రామంలోకి అనుమతించవద్దని, ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి రవాణా, గంజాయి వినియోగం, నాటుసారా తయారీ మరియు విక్రయం చట్టరీత్యా నేరమని స్పష్టం చేస్తూ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కొమ్మురమతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిండ్ర కాలనీ సోలార్ పైలట్ ప్రాజెక్టును జిల్లా అధికారి పరిశీలన

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం కింద్రకాలనీ గ్రామంలో గురువారం పోలవరం జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ దేవదానం పర్యటించారు. గంపా నాగరాజు వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసిన సోలార్ పైలెట్ ప్రాజెక్టును పరిశీలించారు. ఎత్తిపోతల పథకం పంపు షెడ్డును చూసారు. పైలెట్ ప్రాజెక్టు విజయ వంతమైతే జైన్ కంపెనీ ద్వారా రైతులకు విద్యుత్తు అవసరం లేకుండా సోలార్ పంపులు పంపిణీ చేసి డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పిస్తామన్నారు.



పోలవరం జిల్లాలో రాజవొమ్మంగి మండలంలో కింద్రకాలనీ, వై.రామవరం మండలంలో కోట, గంగవరం మండలంలో శరభవరం, రంపచోడవరం మండలంలో పెద్దగెడ్డాడ ప్రాంతాల్లో ఈ సోలార్ పైలెట్ ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈకా సన్యాసిరావు, నువ్వ ఎర్రయ్య రైతులు సాగుచేసిన కూరగాయల తోటలను పరిశీలించారు. హార్టికల్చర్ లో వచ్చే పూర్తి సబ్సిడీని వినియోగించుకోవాలని గిరిజన రైతులకు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి మండల ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ,సర్పంచ్ బూసరి సత్యనారాయణ, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శాంతకుమారి, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ కుమార్, హార్టికల్చర్ అసిస్టెంట్ అప్పలస్వామి, రామరాజు, శోభన్, హార్టికల్చర్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు

## మండల సి. పి. ఐ (ఎం. ఎల్ ) వినోద్ మిశ్రా నూతన కమిటీ ఎంపిక

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం బోర్నగూడెంలో గురువారం సి.పి.ఐ. ఎం.ఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు అధ్యక్షతన మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండలకార్యదర్శిగా సోమల కుశల, సహాయ కార్యదర్శులుగా పప్పుల కళావతి, నాగులపల్లి అర్జునుడు, కమిటీ మెంబర్స్ మాడెం బాబురావు, బూడిద అచ్యుతం, రెడ్డి రాజారెడ్డి డిప్పల చిన్నబ్బాయి, గర్రం వీరలక్ష్మిని ఏకసభ్యుల ఎన్నిక కావడం జరిగింది. ఈసందర్భంగా గణేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు, విద్యార్థులు, కమ్యూనిస్టులు గిరిజనులు రోడ్డు ఎక్కి పోరాటాలు చేస్తే రమణయ్యపేట జె.అన్నవరం రోడ్డు పనులను మొదలు పెట్టారన్నారు. కానీ మేమే సాధించామంటూ అధికార పార్టీ నాయకులు చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కొండ పోడు భూముల్లో జీడిమామిడి తోటలను సాగు చేసుకుంటున్న బోరుగుపల్లి గ్రామ ఆదివాసీలకు అటవీ హక్కుల చట్ట ప్రకారం పట్టాలు సంవత్సరాలు గడిచినా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. శాంతినగర్ నుండి బొరుగుపల్లి గ్రామం వరకూ రోడ్డు పరిస్థితిని అధికార పార్టీ వారు పట్టించుకోలేదని ఆరోపిస్తూ ప్రకటనలో పేర్కొన్నారు. నూతన పెన్షన్ అమలు కాలేదన్నారు. విద్యుత్ ప్రైవేటీ కరణచేసి పేదలకు భారం చేశారన్నారు. గిరిజనులు అందరూ ఐక్యతతో ముందుకు వెళ్ళినానాడే దోపిడి వర్గానికి భయం పుడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సోమల కుశల, నూతన కమిటీ పాల్గొన్నారు. .

## ఏడు మద్యం బాటిళ్ళతో ఒకరుపై కేసు నమోదు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త**



ఊర్లకులపాడు గ్రామంలో ఏడు మద్యం బాటిళ్లతో ఒకరిని గురువారం మధ్యాహ్నం పట్టుకొన్నట్లు ఎక్సైజ్ సి.ఐ. శ్రీధర్ తెలిపారు. కేసు నమోదు చేస్తామన్నారు. మరో ఇద్దరు అనుమానితులను గుర్తించి రాజవొమ్మంగి తహసీల్దారు కోర్టులో హాజరు పర్చాల్సి ఉందన్నారు. ఇప్పటివరకూ జిల్లాలో ఏ. 4 షాపుల నందు 177 డెకాయి ఆపరేషన్లు నిర్వహించి 22 లిక్కర్ సాంపిల్స్ తీసి పరీక్షలు చేయించగా ఏవిధమైన కల్తీ లేదని నిర్ధారణ అయ్యిందన్నారు. బెల్ట్ షాపులకు సంబంధించి ఏవిధమైన సమాచారం ఉన్నా మాధ్యస్థికి తెస్తే చట్టపరంగా చర్యలు తీసుకొంటామని అన్నారు. గత ఏడాది అక్టోబర్ ఒకటో తేదీ నుండి నేటివరకూ 129 బెల్ట్ షాప్ కేసుల్లో 128 మందిని అరెస్టు చేసామని సి. ఐ. అన్నారు. 177.26 లీటర్ల మద్యం, 11.70 లీటర్ల బీరు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఒక వాహనాన్ని సీజ్ చేసామన్నారు.

## పోక్సో కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష
**:కోర్టు తీర్పుపై జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ హర్షం: పోలీసులకు, కోర్టుపీపీ లను అభినందించిన ఎస్పీ**

**పాడేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.కె.వీధి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక దారుణమైన పోక్సో కేసులో గురువారం విచారణ పూర్తి చేసుకున్న ప్రత్యేక పోక్సో కోర్టు, నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.ఈ తీర్పు పట్ల అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ సంతృప్తి వ్యక్తం చేస్తోంది. కేసు వివరాలు: గతంలో జి.కె.వీధి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో మైనర్ బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసిన కేసులో నిందితుడు పాంగి రమేష్ అలియాస్ పోయి రమేష్ ను అరెస్ట్ చేసి, చార్జిషీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు నిందితుడిపై ఐపిసి సెక్షన్ 302 (హత్య), 376 (అత్యాచారం) మరియు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(), 5(ు), 5() (తీవ్రమైన లైంగిక దాడి)తో పాటు సెక్షన్ 6 కింద కేసు నమోదు చేశారు. కోర్టు తీర్పు: ఈ కేసులో విచారణ జరిపిన ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి పి.మంగ కుమారి , నిందితుడు పాంగి రమేష్ నేరస్థుడని నిరూపితమైందని పేర్కొంటూ అతడిని దోషిగా తేల్చారు. గురువారం వెలువడిన తీర్పులో నిందితుడికి సి.ఆర్.పి.సి సెక్షన్ 235(2) ప్రకారం యావజ్జీవ కారాగార శిక్ష విధించడమే కాకుండారూ/.50 వేల రూపాయలు జరిమానా కూడా విధించారు. జరిమానా వివరాలు: రూ/5 వేల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించాలని మిగిలిన రూ/.45 వేల రూపాయలు బాధిత బాలిక తల్లిదండ్రులకు పరిహారంగా అందించాలని కోర్టు ఆదేశించింది. ప్రత్యేక ప్రస్తావన: ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పోక్సో) బత్తి రాజశేఖర్ కృషి మరియు సమర్థవంతమైన వాదన కారణంగా నేరస్థుడికి తగిన శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించారనీ అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అభినందించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ "మహిళలు మరియు పిల్లలపై జరిగే నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అయన హెచ్చరించారు. నేరస్థులకు కఠినశిక్ష పడేలా చూడటం మావిధి. ఈ కేసుదర్యాప్తులో భాగంగా సేకరించిన బలమైన సాక్ష్యాధారాలు, నేరస్థుడి ఫింగర్ ప్రింట్స్ మరియు పి.పి సమర్థవంతమైన వాదన వల్ల ఈ తీర్పు సాధ్యమైందన్నారు.. ఇలాంటి నేరాలకు పాల్పడే వారికి ఇది హెచ్చరికగా భావించాలి. జిల్లా పోలీసులు ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించడానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ఈ కేసు దర్యాప్తు, విచారణలో సహకరించిన జీకేవీధి పోలీసులు, న్యాయవాదులు మరియు ఇతర అధికారులను జిల్లా పోలీస్ శాఖ తరుపున ప్రత్యేక అభినందనలు జిల్లా ఎస్పీ. అమిత్ బర్దర్ తెలియజేశారు.

## స్వచ్ఛతకు తోడ్పాటు నిద్దాం సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుదాం: ఎంపీడీవో ప్రేమ్ సాగర్

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 26:( ప్రభాతవార్త)**




స్వచ్ఛతకు తోడ్పాటునిచ్చి గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా ముందుకు సాగి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఎంపీడీఓ ప్రేమ్ సాగర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పంచాయతీలకు సైకిల్ రిక్షాలు, చెత్త సేకరణకు బుట్టలు మండలానికి చేరాయి. పంచాయతీ కార్యదర్శులకు సైకిల్ రిక్షాలు, చెత్త బుట్టలను ఆయన గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛత దివాస్ కార్యక్రమంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతకు తోడ్పాటునిచ్చి ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్నాయన్నారు. పంచాయతీ పరిధి గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అడ్మిస్ట్రేటివ్ అధికారి విశ్వనాథం, పోతంగి పంచాయతీ కార్యదర్శి గౌతమి, పలు పంచాయితీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు వేగవంతం

**గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 26(ప్రభాతవార్త)**



మండలంలోని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గూడెం కొత్త వీధిలో ఘనంగా నిర్వహించబడింది. పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ,సాధక్‌లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రతి జనసైనికుడు గ్రామ స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు మరియు కార్యకర్తలకు అందిస్తున్న ఇన్సూరెన్స్ సదుపాయాలపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామీణ స్థాయికి చేర్చే బాధ్యత ప్రతి జనసైనికుడిదేనని స్పష్టం చేశారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నారు. నాయకత్వం ఇచ్చిన దిశానిర్దేశాల మేరకు మండల వ్యాప్తంగా మరింత వేగంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల సిద్ధార్థ మార్క్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్,పెదవలస సర్పంచ్ కృష్ణ వంశీ,కొయ్యం ఇమ్మానుయేల్( సిద్దు),జనసేన పార్టీ నాయకులు గడుతూరి పరమేశ్వరరావు,గబులంగి గణేష్,సాగిన బ్రాహ్మజీ పడాల్,కళ్యాణ్ చక్రవర్తి, నాడేలా సత్యారావు, వీరబాబు,మొట్టడం సత్య సురేష్,కృష్ణ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంపులలో సీసీ డ్రైనేజీకి శంకుస్థాపన

**గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 26(ప్రభాతవార్త)**



మండలంలోని పెదవలస పంచాయతీ పరిధిలోని రంపుల గ్రామంలో సీసీ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.జడ్పిటిసి నిధుల నుంచి రూ.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు ఎంపీపీ బోయిన కుమారి కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ,వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు.గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్,మండల పార్టీ కార్యదర్శి సిరిబాల రామారావు,వార్డ్ సభ్యులు విరోజి సత్తిబాబు, పార్టీ నాయకులు లంబసింగి రమేష్,చల్ల నరేష్, శ్రీరాములు,గ్రామ పెద్దలు గబులంగి వీరయ్య దొర, పూజారి బాలరాజు, పోతురాజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో మర్రివాడ రామాలయం ప్రారంభం

**కొయ్యూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



మండలంలోని మర్రివాడ పంచాయతీ, మర్రివాడ గ్రామంలో గురువారం ఆధ్యాత్మిక వాతావరణంలో సీతారామాలయాన్ని వేద పండితులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోనే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతేగాక అటుపై గ్రామంలో పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. రామాలయం ప్రారంభం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక పండగ వాతావరణం నెలకొంది.

## ఎమ్మెల్యే చొరవతో కొత్తవిద్యుత్ స్థంభం ఏర్పాటు

**అడ్డతీగల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



అడ్డతీగల లోని వాల్మీకి నగర్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ సమీపంలో గత కొంతకాలంగా విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొనడంతో అక్కడి ప్రజలు భయాందోళనల్లో రోజులు గడిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు సంచరించే ప్రదేశం కావడంతో ఇది ప్రాణాపాయ సమస్యగా మారింది. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు బీర వెంకటలక్ష్మి, బాలయోగి ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి దృష్టికి తెలియజేయగా ఆమె వెంటనే స్పందించారు. చరవాణి ద్వారా విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి సమస్య తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, ప్రమాదకరంగా మారిన పాత స్తంభాన్ని తొలగించి కొత్త విద్యుత్ స్థంభాన్ని ఏర్పాటు చేశారు. అలాగే కొత్త లైన్లను కూడా అమర్చడంతో జరిగింది.ఈ వేగవంతమైన చర్యలపై వాల్మీకి నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జీసీసీలో సిబ్బంది కొరత, కాఫీ కొనుగోలుకు అదనపు నిధులు
**- ప్రజాదర్బార్ వినతుల్లో అరకు, పాడేరు సమస్యల పరిష్కారంపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని కోరిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:**

**పాడేరు,ఫిబ్రవరి26, ప్రభాతవార్త**



అమరావతి సచివాలయంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసి) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నీ కలిసి గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రికి వినతులు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌లో నెలకొన్న సిబ్బంది కొరత, పరిపాలనా మరియు నిర్మాణాత్మక సమస్యలపై విస్తృతంగా మంత్రి తో చైర్మన్ శ్రావణ్ కుమార్ చర్చించారు. గత కొన్ని దశాబ్దాలుగా ప్రత్యక్ష నియామకాలు జరగకపోవడం వల్ల కీలక విభాగాల్లో సిబ్బంది లోటు ఏర్పడి సంస్థ పనితీరుపై ప్రభావం పడుతోందని చైర్మన్ వివరించారు. ముఖ్యంగా మార్కెటింగ్, ట్రాన్స్‌పోర్ట్, ఇంజినీరింగ్, ఫైనాన్స్ వంటి విభాగాల్లో నిపుణుల కొరత కారణంగా నిర్ణయాల అమలు ఆలస్యమవుతున్నట్లు తెలిపారు.రాబోయే కాలంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ, తక్షణ నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. అలాగే దీర్ఘకాలంగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గిరిజన రైతుల నుంచి కొనుగోలు చేసే కాఫీ కోసం జీసీసీకి కొత్తగా అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నిధులు మంజూరైతే కాఫీ కొనుగోలు ప్రక్రియ మరింత బలపడడంతో పాటు గిరిజన రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని తెలిపారు.ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వస్తున్న వినతులను ప్రస్తావిస్తూ, ముఖ్యంగా అరకు మరియు పాడేరు నియోజకవర్గాల్లో రోడ్లు మరియు త్రాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన వినతుల మేరకు ఈ సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కోరారు. ఈ అంశాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

## పలు గ్రామాల్లో కలెక్టర్ దినేష్ కుమార్ సుడిగాలి పర్యటన

**అనంతగిరి,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త**



అనంతగిరి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సుడిగాలి పర్యటన చేశారు. గురువారం ఉదయం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగముచే చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను,పనుల ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతగిరి మండలం, పెద్దబిడ్డ పంచాయతీ నందు డముకు నిమ్మల పాడు నుండి పెద్దబిడ్డ వరకు తారు రోడ్డు నిర్మాణం పనులు,రోడ్డు పొడవు 2.10 కి.మీ. ప్రస్తుతం వరకు పూర్తి కాబడిన పనులు రోలింగ్ చేయుటకు సిద్ధంగా ఉన్న పనులను పరిశీలించారు. వీటిని త్వరితగతిన పూర్తి చేసి తారు రోడ్డు వేయాలని ఆదేశించారు.




అదే మండలానికి చెందిన గుమ్మ పంచాయతీ నందు గుమ్మ నుండి చీడివలస వరకు, నిమ్మవూట, మిర్తుతుంగడ, మద్దిపాడు, బూరుగుల పాడు, కరకవలస, బూసిపాడు, పొర్లువలస మీదుగా నిర్మితమవుతున్న తారు రోడ్డు నిర్మాణం పనులను, రోడ్డు పొడవు 11 కిలోమీటర్లు కాగ ప్రస్తుతం కిలోమీటర్లు 6 కిలోమీటర్ల జిఎస్ బి లేయర్ వరకు పూర్తి కాబడిన పనులను రోలింగ్ జరుగుతున్న పనులు పరిశీలించారు. వాటిని వీలైనంత త్వరితగతిన తారు రోడ్డు వేయాలని ఆదేశించారు. వివిధ దశల్లో ఉన్న రోడ్ల పనుల లేయర్ల తీక్నెస్ ను రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు.ఈ రోడ్డు వేయుట వలన జరుగుతున్న లబ్ధిని గూర్చి గ్రామస్థులతో చర్చించారు, ఈ రోడ్డు వేయుట వలన చుట్టుపక్కల గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, నూతన సెల్ టవర్ నిర్మాణ పనులను ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పెద్ద వర్షాలు వచ్చినప్పుడు రోడ్డు కల్వర్టు అప్రోచ్ ల వద్ద రోడ్డు కొట్టుకు పోకుండా, సి సి ర్యాంప్ వేయుట మరియు స్టోన్ ప్యాకింగ్ వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతగిరి మండలం, చెరుకు బిడ్డ గ్రామం లో ఎంపీపీ స్కూల్ ను పరిశీలించి పిల్లలతో ముచ్చటించి, పిల్లల విద్య బోధనపై ఆరా తీశారు. ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. వేణు గోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.అభిషేక్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.గణేష్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలం 137,138 బూత్ పరిశీలకులుగా ఎంపీటీసీ నాగమణి

**గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**



చింతపల్లి మండలం 137,138 బూత్ పరిశీలకులుగా గూడెం కొత్త వీధి మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ని నియమించారు. నారా లోకేష్ సూచనల మేరకు రాష్ట్రంలో అన్ని బూత్ లలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడేలా కృషి చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలో చింతపల్లి 137,138 బూత్ లలో పరిశీలకులుగా నాగమణిని నియమించారు. అధిష్టానం ఆదేశాలను శిరసా వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల అధ్యక్షులు పూర్ణచంద్రరావు, పిఏసిఎస్ చైర్మన్ అబ్బాయి నాయుడు, ఏఎంసి డైరెక్టర్ పాలకొండ, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, అరకు పార్లమెంట్ కార్యదర్శి రమణ, ఏఎంసీ డైరెక్టర్ కేశవ, చౌడుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

ong-12_ong-12.qxd 2/26/2026 11:50 PM Page 1



# ఉద్యోగికి చేసిన సేవలే చిరస్మరణీయ గుర్తింపు

**మాకవరపాలెం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు అందించిన సేవలే మంచి గుర్తింపు తెస్తాయని పీహెచ్సీ వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా ఆరు సంవత్సరాలు విధులు నిర్వహించి ఉన్నత చదువు(పీజీ)కు ఎంపికైన డాక్టర్ సీతారామలక్ష్మిని తోటి వైద్యులు ఆరోగ్య సిబ్బంది ఘనంగా సత్కరించారు. వైద్యాధికారి సీతారామలక్ష్మికి ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఆమె ఆసుపత్రిలో అందించిన సేవలను పలువురు ప్రశంసించారు. వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు సంవత్సరాల పాటు సుదీర్ఘ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించడంలో సీతాలక్ష్మి మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వైద్యాధికారి శరిష్మా మాట్లాడుతూ మాకవరపాలెం పిహెచ్సి తోపాటు మండల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వైద్యాధికారి సీతారామలక్ష్మి పలు సందర్భాల్లో తమకు తగిన సూచనలు, సలహాలు అందజేశారు అన్నారు. వైద్యాధికారి శరన్, కోటవురట్ల వైద్యాధికారులు పాల్గొన్న కార్యక్రమంలో పలువురు సీతారామలక్ష్మి సేవలను ఆత్మీయ సభలో కొనియాడారు. ఆత్మీయ వీడ్కోలు సభలో సన్మాన గ్రహీత డాక్టర్ సీతారామలక్ష్మి మాట్లాడుతూ మాకవరపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు ఆరు సంవత్సరాల పాటు వీధుల నిర్వహించిన తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాకవరపాలెం ప్రజలు ఎంతో మంచివారిని ఇక్కడ నుండి వెళ్లడం బాధకరంగా ఉందన్నారు. ఉన్నత చదువుకు అర్హత సాధించడానికి, మండల ప్రజలు తోటి సిబ్బంది ఆశీర్వాదంగా భావిస్తున్నట్లు సీతారామలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో యూ డి సి శ్రీనివాస్, సూపర్వైజర్ ప్రభాకర్, పీహెచ్ న్ సరస్వతి, మాకవరపాలెం,బూరుగుపాలెం కోటఉరట్ల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బంది, ఎం ఎల్ హెచ్పిలు, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని వేరువేరుగా పూలమాలలు సాలువతో సత్కరించారు.

# బ్లూ జెట్ కంపెనీ గ్రౌండ్ బ్రేకింగ్ కార్యక్రమం

**(రాంబిల్లి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలం లాలం కోడూరు పంచాయతీ సీతపాలెం గ్రామంలో బ్లూ జెట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రౌండ్ బ్రేకింగ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ విస్తృత భద్రత ఏర్పాట్లు చేపడుతుంది, ఈనెల 28 వ తేదీన భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరియు ప్రజా ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు, సీసీ కెమెరాలు అమరిక, డ్రోన్ పర్యవేక్షణ, అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఈ కార్యక్రమ ప్రాంగణంలో పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ అతిధుల రాకపోకలు వంటి అంశాలపై నిర్వాహకులతో చర్చించామన్నారు, ముఖ్య అతిధుల వాహనాలు పార్కింగ్ కు ప్రత్యేక ప్రదేశాలు కేటాయించడం జరిగిందన్నారు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు, ప్రజల రాకపోకలు సక్రమంగా జరిగేలా బారికేట్లు, భద్రత సిబ్బంది నియామకం అత్యవసర సేవల వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి తగిన మార్గదర్శకాలు జారీ చేశామన్నారు, ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులు కు సూచించారు, ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

# పరీక్షల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

**అనకాపల్లి ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**

పరీక్ష నిర్వహణ లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు అన్నారు. అనకాపల్లి భీముని గుమ్మం జీవీఎంసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీఓఎస్ఎస్) ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ చీఫ్ సూపర్ డిపార్ట్మెంట్లు, అధికారులు, సిబ్బంది సమావేశం జరిగింది. మార్చి 2 నుండి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, నిబంధనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పొన్నాడ అప్పారావు వివరించారు. పరీక్షలు విభాగం సహాయ కమిషనర్ ఏ శ్రీధర్ రెడ్డి, ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయకర్త తుంపాల వెంకటరమణ, ప్రతినిధులు పెనుమత్స కృష్ణంరాజు, దాడి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి ఏపీటీఎఫ్ ధర్నా

**చోడవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**




దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చోడవరం తాలూకా కేంద్రంలో ధర్నా నిర్వహించారు. చోడవరం, చీడికాడ, బుచ్చయ్యపేట, మాడుగుల, రావికమతం, కె కోటపాడు, దేవరాపల్లి మండలాల ఏపీటీఎఫ్ ప్రతినిధులు సుమారు 150మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ ప్రారంభించి మాట్లాడారు. 12వ పీఆర్సీ కమిషన్ను వెంటనే నియమించాలని, అంతవరకూ 30 మధ్యంతర భృతిని చెల్లించాలని, బకాయి ఉన్న నాలుగు కరువు భత్యాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను నిర్వీర్యం చేస్తుందని ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో కలపడం సరికాదని పిఎస్ హెచ్ఎం పోస్టును అర్హత గల ఎస్ జి టి లకు మాత్రమే ఇవ్వాలని అలాగే 2009 ముందు నియమించిన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ్ అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్ దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులు మోసూరి మహాలక్ష్మి నాయుడు జిల్లా కార్యదర్శి ఏ ప్రసాదరావు,రాష్ట్ర కౌన్సిలర్ విజయలక్ష్మి, శ్యాం కుమార్, చోడవరం మండల శాఖ గౌరవ అధ్యక్షులు గొల్లు శ్రీనివాసరావు అధ్యక్షులు ఆర్ చిరంజీవి ,పూర్వ ప్రధాన కార్యదర్శి బి వి కె కిషోర్, బుచ్చయ్యపేట మండల శాఖ అధ్యక్షులు పి శేషు కుమార్, మరియు చీడికాడ ప్రధాన కార్యదర్శి ఎం టివి ఫణి కుమార్, రావికమతం అధ్యక్షులు హరిప్రసాద్, సుధీర్ కుమార్ ,మాడుగుల సన్యాసిరావు, కోటపాడు శ్రీనివాసరావు,లలిత ప్రసాద్, దేవరాపల్లి శ్రీనివాసరావు, సింహాచలం నాయుడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఆంక్షలు.. భక్తులు సహకరించాలి.!

**- భారీ పోలీసు బందోబస్తు: డి.ఎస్.పి శ్రీనివాస్.!**

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా ఉండేటట్లు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ముందు నుంచే బందోబస్తు ఏర్పాట్లను రథ ఉత్సవం జరిగే ప్రాంతాలను సిఐ జిలాని మురళితో కలసి పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో కళ్యాణ ఉత్సవాల విధుల్లో పాల్గొన్నా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉత్సవాలు విజయవంతం సిబ్బందితో చర్చించారు . ఈ ఏడాది కళ్యాణోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని అంచనాలతో అన్ని ఏర్పాట్లను కలిగి ఉండాలని అలర్ట్ చేశారు. భక్తులు సహకరించాలని కోరారు. ద్విచక్ర వాహనంతో సహా ఏ ఒక్క వాహనాన్ని కూడా లోపలికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. బందోబస్తు భారీగా ఏర్పాటు చేశామని డి.ఎస్.పి శ్రీనివాస్ తెలిపారు. సీఐ జిలానీ మురళి పర్యవేక్షణలో సిఐలు, ఎస్సైలు, ఏఎస్ఐలు ,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, హోంగార్డులు, మహిళా పోలీసులు 350 మంది వరకు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇదే కాకుండా బంధార సరిసు వద్ద గట్ల ఉత్సవాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

నేడు హోం మంత్రి అనిత రాక.! ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ శుభకాంక్షలు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం ఉపమాక కు చేరుకోనున్నారు. కళ్యాణం రోజు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. హోం మంత్రి అనిత కళ్యాణ ముగిసేంతవరకు దగ్గరుండి ఉత్సవాల జయప్రదం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

# ఘనంగా శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

**ఎలమంచిలి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



మన్యపాలెం పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి గ్రామ ప్రజలు కాకుండా చుట్టుపక్క ప్రాంతాల నుండి వేలాది భక్తులు తరలివచ్చి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం స్వామివారి అన్న ప్రసాదం అన్న ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దంట్ల వెంకటస్వామి, బొద్దపు నాగేశ్వరరావు, జెర్రిపోతుల అప్పారావు, బొద్దపు శ్రీనివాసరావు, బొద్దపు అశోక్ కుమార్, పాల్గొన్నారు.

# సుబ్రమణ్య స్వామి.గణపతి విగ్రహ ప్రతిష్ఠ ప్రత్యేక పూజలు

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త )**

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉపాలయాలు సుబ్రమణ్య స్వామి.గణపతి స్వామి విగ్రహ ప్రతిష్టలో భాగంగా గురువారం రాత్రి గణపతి పూజ. జలావాసం.ధాన్యావాసం పూజ.విశేషణ పూజ. అంకురార్పణ పూజలు పండితులు చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సచివాలయ ఉద్యోగి గణపతి కుటుంబాన్ని పరామర్శ

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కర్రీము ఖిపుట్ పంచాయతీ తాంగుల గ్రామంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ కిల్లో గణపతి తండ్రి కిల్లో పోతన్న అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న దారెలా సర్పంచ్, టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి గురువారం తాంగుల గ్రామానికి చేరుకొని కిల్లో పోతన్న పార్దివా దేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు .అనంతరం



గణపతి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని దారెలా సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకుడు భరోసా ఇచ్చారు ఈ కార్యక్ర మంలో సెక్రటరీ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గజ్జల పూజ మహోత్సవం ప్రారంభం

**పాడేరు,ఫిబ్రవరి26, ప్రభాతవార్త**



పాడేరు ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రం పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సన్నిధిలో నాట్యగురువు హెచ్ కేకె చైతన్య ప్రభు ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్యం నేర్చుకుంటున్న చిన్నారులకు శ్రీ నటరాజ స్వామి వారి దివ్య ఆశీస్సులతో గజ్జల పూజ మహోత్సవం ఇప్పుడు ఘనంగా ప్రారంభించారు. ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు సిహెచ్ రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, సంయుక్త ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి కొండలరావు, ఉపాధ్యక్షులు కీముడు ప్రభాకర్‌రావు కాత్యాయని, గౌరవ అధ్యక్షులు తుడుము బాబురావు, గిరిజన ఉద్యోగుల సంఘం, మాజీ అధ్యక్షులు ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి,రొబ్బి నిర్మల, కొండపల్లి సత్యవతి తదితరులు పాల్గొన్నారు. గజ్జల పూజ మహోత్సవములో చిన్నారుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పూజలో పాల్గొన్నారు.

# గత్తుమలడ గ్రామంలో ఘనంగా రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ట

**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**ముంచంగిపుట్టు ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని పెద గూడ పంచాయితీ గత్తుమలడ గ్రామల శ్రీ రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ట గురువారం ఘనంగా జరిగింది. విగ్రహ దాతలు కూడ మత్య రాజు సుందరమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేపట్టారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల భక్తులు ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు విగ్రహదాతలు కుటుంబ సభ్యులు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెదగూడ పంచాయితీ సర్పంచ్ బాబురావు, మాజీ సర్పంచ్ లకే. బాలన్న, గణపతితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కోఆర్డినేషన్ కమిటీ ద్వారా ఇరు కుటుంబాల భూ సమస్యలు పరిష్కారం

**గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**




మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మండలంలోని లకవరపుపేట పంచాయతీకి చెందిన మొట్టడం బాలయ్య దొరబంగారమ్మల మధ్య నెలకొన్న భూవివాదాన్ని, అలాగే సండికోరి గ్రామం సుబ్బారావుచంద్ర నీలమ్మ మధ్య నెలకొన్న భూవివాదాన్ని అధికారులు పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించారు. పరస్పర అవగాహనతో సమస్యను ముగించుకోవాలని సంబంధిత పక్షాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీ.కే వీధి సిఐ సుధాకర్ ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు, ఆర్ఐ మరియు సర్వేయర్, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సంస్థ ద్వారా పంచాయతీలకు ట్రైసైకిళ్లు, డస్ట్‌బిన్లు పంపిణీ

**గూడెం కొత్తవీధి, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)**






గూడెం కొత్త వీధి మండలంలోని గ్రామ పంచాయతీలకు స్వచ్ఛత చర్యలను బలోపేతం చేసే దిశగా ట్రైసైకిళ్లు, డస్ట్‌బిన్లు అందజేయనున్నట్లు ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సంస్థ ద్వారా మండలంలోని ప్రతి పంచాయతీకి అవసరమైన ట్రైసైకిళ్లు, డస్ట్‌బిన్లు సరఫరా చేసినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రైసైకిల్‌తో పాటు ఆరు డస్ట్‌బిన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో వివరించారు. ఈ చర్యల ద్వారా గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చడంతో పాటు చెత్త నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# బస్సు నుండి ప్రమాదవ శాత్తూ జారిపడిన వ్యక్తి మృతి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి గ్రామశివారున వారి గ్రామం వచ్చిందని నిద్రమత్తులో వేగంగా వెళుతున్న ఆర్టీసీ బస్సు నుండి ప్రమాదవశాత్తూ జారిపడిన వ్యక్తి మరణించినట్లు జడ్డంగి ఎస్.ఐ చినబాబు తెలిపారు ఎస్. ఐ చినబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్ సమీప నివాస వాసి అయిన బాశెట్టి సుబ్రమణ్యం (32) సం. 25 తేదీన తన మిత్రుడు వ్యాన్ మరమ్మత్తులకు కోసం ఏలేశ్వరం వ్యాన్ తో వెళ్ళాడన్నారు. అక్కడ నుండి రాజమండ్రి సామాన్లు కోసం వెళ్లి ఏలేశ్వరం వచ్చేసరికి చీకటి పడటంతో ఏలేశ్వరం నుండి రాజవొమ్మంగి బస్సు ఎక్కాడన్నారు. ఉదయం నుండి అలసటగా ఉన్న సుబ్రమణ్యం జడ్డంగి గ్రామశివారున బస్సు చేరుకొనే సరికి రాజవొమ్మంగి వచ్చిందని ఒక్కసారి బస్సు దిగటానికి ప్రయత్నంలో దూకి పడిపోవడంతో తీవ్ర గాయాలు కాగా జడ్డంగి పి. హెచ్. సి కి తరలించారు. అక్కడ నుండి కాకినాడ రిఫర్ చేయగా సుబ్రమణ్యం మార్గమధ్యంలో మరణించారన్నారు. మృతుని సోదరుడు వీరబాబు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి కుటుంబీకులు సమక్షంలో పోస్టమార్టం చేయడం జరిగిందన్నారు. అనంతరం భౌతిక దేహాన్ని బంధువులకు అప్పగించా మన్నారు. కార్యక్రమంలో ఎస్. ఐ. చినబాబు, హెడ్‌కానిస్టేబుల్ శాస్త్రి, కానిస్టేబుల్ సురేష్, వీఆర్వో సీతారపు నానాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుని కళ్యాణం... కమనీయం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**





జడ్డంగి గ్రామానికి చెందిన వూర కామేశ్వరావు, కళావతి దంపతులు వారి నివాసం వద్ద గురువారం ఏర్పాటు వెంకటేశ్వరస్వామి కళ్యాణానికి భక్తులు పోటెత్తారు. రాజమండ్రి నుండి తీసుకొని వచ్చిన విగ్రహాలు, వేదపండితులుతో స్వామి వారి కళ్యాణం కమనీయంగా సాగింది. గోవింద నామస్మరణతో వేడుకల ప్రాంతం మారుమ్రోగింది. 12 పుష్కరాలు పూర్తి అయిన రీత్యా 108 కృష్ణుడు విగ్రహాలు, 108 తులసి మొక్కలుతో పూజలను చేసిన పిదప కామేశ్వరరావు, కళావతి దంపతులు వాటిని భక్తులకు అందించారు. భక్తులకు అల్పాహారం, విందును ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వూర సత్యనారాయణ, వూర వీర్రాజు, వూర సూరిబాబు, పాపారావు, నానాజీ, గ్రామ పెద్దలు కొంగర మురళీ కృష్ణ, సింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పదోతరగతి ఫలితాల్లో పాఠశాలకు మంచిపేరు తేవాలి

**- హెచ్.యం ప్రసన్నకుమారి**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



వచ్చే నెల 16 తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ప్రణాళిక బద్దంగా పరీక్షలను వ్రాసి అత్యున్నత మార్కులను సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. కె. వి. ప్రసన్నకుమారి అన్నారు. గురువారం జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ జరి గింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలను విద్యార్థినులు చేశారు. ఈసందర్భంగా హెచ్. ఎం. మాట్లాడుతూ పరీక్షలల్లో ఇబ్బంధికరంగా ఉన్న సబ్జెక్ట్ చెబితే అదనపు తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. నూరు శాతం పాస్ కావాలన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ, హెచ్. యం ప్రసన్నకుమారి, పి. దేవుడు, సి. హెచ్. శ్రీనివాస్, ఎల్. సింహాద్రిరావు, సి.హెచ్. దేవుడమ్మ, జి. సూర్యనారాయణ, యం. చిన్నబ్బాయి, ఎస్. వెంకన్నదొర, లక్ష్మణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు

**- పరిష్కారం కొరకు వినతి పత్రం: బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యులు:**

**పాడేరు,ఫిబ్రవరి26, ప్రభాతవార్త**



పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకీ మర్యాదపూర్వకంగా కలిసి ఉపాధ్యాయ సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తెలిపారు. ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావలసిన 12వ పియర్సి కమిషన్ వెంటనే 30 ఇప్పటివరకు ఇవ్వలేదని , పెండింగ్లో ఉన్న డి ఏ లు, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ ని మళ్లీ అమలు చేయాలని 2023 డీఎస్సీ 57 ప్రకారం వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత చదువుల కొరకు ఉద్దేశించిన జీవో నెంబర్ 342ను అనుగుణంగా పర్మిషన్లు జిల్లా శాఖ కార్యాలయంలోనే పర్మిషన్లు ఇవ్వాలని , అలాగే 2025 డీఎస్సీ లో గిరిజనులకు జరిగిన అన్యాయం గురించి అనేక ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే గారు తమ వంతు సాయం చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ తరపున ఎమ్మెల్యే గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయులను రావలసిన బకాయిలను తిరిగి ఇవ్వడం లేదు ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని మీ సమస్యలకు నా మద్దతు తప్పకుండా ఉంటుందని అన్నారు, ఈ విషయాలన్నిటినీ అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి సహకారం అందిస్తానని ఉపాధ్యాయుల సంఘాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు,

# అది చిరుతపులి పిల్ల కాదు సుమీ..చిరుత పిల్లి పిల్ల..!

**- మర్రివాడలో కలకలం.. గ్రామానికి అటవీశాఖ అధికారులు**

**కొయ్యూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



చిరుత పులి పిల్ల గ్రామంలోనికి ప్రవేశించిందంటూ ప్రచారం సాగడంతో గురువారం మండలంలోని మర్రివాడ గ్రామంలో కలకలం రేగింది. గ్రామానికి దారిలోని అటవీ ప్రాంతం నుండి చిరుత పులి పిల్లను పోలిన ఒక జంతువు గ్రామంలోనికి ప్రవేశించడంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోయి, ఎట్టకేలకు దానిని ఒక బోనులో బంధించారు. దీనితో చుట్టుపక్కల ప్రజలు ఆసక్తితో ఆ జంతువును తిలకించారు. అయితే ఆ పిల్ల తల్లి కూడా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ ఉంటుందని అనుమానించి గ్రామస్తులు మరింత ఆందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని పెదవలస అటవీ రేంజ్ అధికారిణి ప్రశాంతి కుమారి దృష్టికి తీసుకు వెళ్లడంతో, ఆమె కొయ్యూరు శిక్షణ ఫారెస్ట్ అధికారులతో కలిసి మర్రివాడ గ్రామాన్ని సందర్శించి, అప్పటికే అనూహ్యంగా మృతి చెందిన ఆ జంతువు పిల్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే ఆ జంతువు చిరుత పులి పిల్ల కాదని, చిరుత పులి పిల్లి పిల్ల( లెపోర్డ్ కేట్ ) అని ప్రాథమికంగా గుర్తించారు. ఈ జాతి రంపచోడవరం, ఒడిస్సా అటవీ ప్రాంతంలో ఉంటుందని అభిప్రాయపడ్డారు. అయితే అది చిరుత పులి పిల్ల కాదని ఫారెస్ట్ అధికారులు నిర్ధారించడంతో, మర్రివాడ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# అడ్డతీగల సీహెచ్‌సీలో అప్రమత్తతతో ప్రాణాపాయం తప్పింది

**- సమయోచిత చర్యలతో పేషెంట్‌కు వైద్యం - డాక్టర్ల సేవా స్ఫూర్తి ప్రశంసనీయం**

**అడ్డతీగల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



అడ్డతీగల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గురువారం ఉదయం అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. సాధారణ వైద్య సేవల కోసం వచ్చిన రోగులను పరీక్షిస్తున్న సమయంలో ఒక పేషెంట్ అకస్మాత్తుగా కళ్లుతిరిగి కింద పడిపోవడంతో ఆసుపత్రి వాతావరణం క్షణాల్లో ఉద్రిక్తమైంది. అయితే అక్కడే విధుల్లో ఉన్న వైద్యులు అప్రమత్తంగా స్పందించి, వెంటనే అత్యవసర చికిత్స అందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం ప్రకారం, ఓ పేషెంట్ సాధారణ పరీక్షల కోసం ఓపీ విభాగానికి వచ్చారు. వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో అతనికి ఒక్కసారిగా తలనిర్మళం కలిగి, స్పృహ కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనను గమనించిన వైద్య సిబ్బంది వెంటనే స్పందించి, పేషెంట్‌ను సురక్షిత ప్రదేశానికి తరలించి ప్రాథమిక చికిత్స ప్రారంభించారు. ఆక్సిజన్ సహాయం,రక్తపోటు, షుగర్ స్థాయిల పరిశీలన వంటి అత్యవసర చర్యలు తీసుకున్నారు. కొద్ది సేపటిలోనే పేషెంట్ స్థితి స్థిరపడినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మత్తు వైద్యులు డాక్టర్ మహేష్ రెడ్డి, డాక్టర్ ప్రసన్న మాట్లాడుతూ వైద్య వృత్తి కేవలం ఉపాధి కాదు, అది ఒక బాధ్యత అని స్పష్టం చేశారు. మా వద్దకు వచ్చే ప్రతి పేషెంట్ మా కుటుంబ సభ్యుడిలానే. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ప్రజలకు సేవ చేయడం మా ధర్మం. అప్పుడప్పుడు అనుకోని సంఘటనలు జరుగుతాయి. అలాంటి వేళల్లో వేగంగా స్పందించడమే ప్రాణాలను కాపాడుతుంది అని వారు పేర్కొన్నారు. ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించినందుకు దైవానుగ్రహంగా భావిస్తున్నామని చెప్పారు.

# మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు సంతూర్ మహిళ స్కాలర్షిప్స్

**కొయ్యూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో చదువుతున్న 35 మంది విద్యార్థినులు ప్రతిష్టాత్మకమైన సంతూర్ స్కాలర్షిప్ ప్రోగ్రాము క్రింద ఒక్కొక్కరు రూ.30,000 చొప్పున ఒక సంవత్సరానికి స్కాలర్‌షిప్ పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కర్రి సుధ తెలిపారు. శ్రీవాసవి వన్ రూపీ ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ ఫౌండర్ గ్రంధి రమణ బాబు మరియు కో ఫౌండర్ సుత్తపల్లి శ్రవణ్ కుమార్ ప్రోత్సాహం, సహకారంతో విద్యార్థులు స్కాలర్షిప్ లకు అప్లై చేయగలిగారని తెలిపారు. కార్యాలయ సిబ్బంది ఇ. సతీష్ కుమార్, వి.వీర భద్రరావు, సౌమిత్రి, వసంత కుమారి సహకారంతో విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసి విజయాన్ని సాధించారు. ఇలాంటి స్కాలర్షిప్ వలన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందడం ద్వారా ముందడుగు వేయగలరని అభిప్రాయ పడ్డారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినులు మరిన్ని ఇలాంటి విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు.

# ఊర్లకులపాడులో త్రాగునీరులో లోపం లేదు...

**- ఆర్. డబ్ల్యూ ఎస్. జె. ఈ సీతారాం నాయక్**

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం మారేడు బాక పంచాయితీ ఊర్లకులపాడు గ్రామంలో కిడ్నీ సమస్య మరణాలపై జిల్లా వైద్యాధికారిణి డా. సరిత ఆదేశాలతో జడ్డంగి పి. హెచ్. సి డా. పావని ఆధ్వర్యంలో ఉచిత ప్రభుత్వ వైద్య శిభిరాలు కొనసాగుతున్నాయి. ఈ గ్రామంలో 14 చేతిపంపులు, ఒక త్రాగు నీటి పథకం నుండి నీటి సాంపిల్స్ ను తీసుకొని కాకినాడ ల్యాబ్ కు పంపగా నీటిలో లోపం లేదని వచ్చిందని ఆర్ డబ్ల్యూ. ఎస్. జె. ఈ సీతారాం నాయక్ గురువారం వెల్లడించారు. నీటిలో హెవీ మెటల్స్ లేవన్నారు. వీటి వల్లే కిడ్నీ సమస్య వస్తుందన్నారు. ప్రభుత్వ వైద్యులు సేకరించిన నీటి సాంపిల్స్ వివరాలపై జిల్లా వైద్యాధికారిణిని వెల్లడి చేయాల్సి ఉంది. ఇదే రోజు త్రాగునీటి పథక పైభాగం ఎక్కి డా. పావని పరిశీలించారు.

# ఉపమాక వెంకటేశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాల పూలదండలు.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**

మండలం లోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ వేడుకల్లో భాగంగా విశాఖపట్నం కి చెందిన చిగురుపాటి శ్రీనివాసరావు, అజిత తోపాటు నక్కపల్లి కి చెందిన మేడేటి శంకరు, భాగ్య దంపతులు సుగంధ ద్రవ్యాలతో కూడిన పూలదండలను స్వామివారికి సమర్పించారు. నెమలిపించాలు, వట్టివేళ్లు, యాలకులతో తయారుచేసిన దండలను కానుకగా ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులచే స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్ ,గింజల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి ,కోసూరి శ్రీనివాసరావు, కక్కిరాల సురేష్, కొత్త శ్రీనివాసరావు లతోపాటు పలువురు ఉన్నారు.

## ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సాయం అందజేసిన వైస్ ఎంపీపీ దంపతులు



దత్తిరాజేరు, ప్రభాతవార్త

మండలంలోని నూతన ఆలయ నిర్మాణాలకు వైఎస్సార్ పార్టీ నాయకులు మండల వైస్ ఎంపీపీ మిత్తి రెడ్డి రమేష్ నాయుడు పోరలి గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి దంపతులు పలు ఆలయాలకు విరాళాలు అందజేశారు టీ బూర్జు వలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయానికి లక్ష రూపాయలు విరాళంను గ్రామ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. అదేవిధంగా చిన్నరాజేరు రామాలయానికి 38 వేల రూపాయలు విలువచేసే గేట్లు ఇచ్చానన్నారు కోమటిపల్లిలో శ్రీ దుర్గాదేవి ఆలయానికి 28వేలు విలువచేసే ముఖద్వారం గేటు ఇచ్చానన్నారు. దాసుపేట రామాలయ నిర్మాణానికి లక్ష 50, వేలు గడసాం బంగారమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం 60వేలు ఆర్థిక సాయం అందించామన్నారు. మండలంలోని ఇప్పటివరకు కట్టిన నూతన ఆలయ నిర్మాణాల కోసం నాకు కలిగిన సహాయాన్ని దంపతుల పేరు మీద విరాళాలు అందించడం జరిగిందన్నారు భగవంతుడు మా కుటుంబానికి ఆయురారోగ్యాలు ఐశ్వర్యాన్ని సిద్ధించాలని మనసారా దేవుని వేడుకుంటున్నామన్నారు.

## హామీలను గాలిలో కలిపారు..

### మళ్లీ ప్రజలను మోసం చేయడానికి మీ పర్యటన. ప్రశ్నించిన వైసీపీ నాయకులు

చీపురుపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ఎన్నికల పర్యటనలో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలిలో కలిపేసి సరికొత్త మోసాలతో ప్రజలను మోసం చేయడానికి మళ్లీ చీపురుపల్లి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారా ముఖ్యమంత్రి అంటూ చీపురుపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి పర్యటన పైన ఆరోపణలు చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. సీఎం గతంలో ఇచ్చిన వాగ్దానాలు గాలిలో కలిసిపోయింది మల్లి ఏ వాగ్దానాలు ఇవ్వడానికి చీపురుపల్లి వస్తున్నారు అంటూ వారు ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చీపురుపల్లి నియోజవర్గం వచ్చినప్పుడు ఇచ్చిన వాగ్దానాలు గాలిలో కలిసిపోయావని చీపురుపల్లి మండల వైయస్సార్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం మీసాల వరహాల నాయుడు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ప్రధాన అంశాలు ఐదు గతంలో చంద్రబాబు నాయుడు చీపురుపల్లి ఎన్నికల ప్రచారంలో వచ్చేటప్పుడు ముఖ్యమంత్రి కాగానే ఆర్ సి ఎస్ని తీసుకు వచ్చే బాధ్యత నాది అన్న మాట ఏమైంది అన్నారు. పార్టీ వచ్చి రెండు సంవత్సరం అయింది నారా లోకేష్ ఎమ్మెల్యే బాలకృష్ణ స్థానిక ఎమ్మెల్యే కళా వెంకట్రావు కనకమహాలక్ష్మి సాక్షిగా మేము అధికారంలోకి 30 రోజుల్లో ఆర్ఇసిఎస్ తీసుకొని వస్తామని ఇక్కడ ప్రజలకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. చీపురుపల్లి ఏరియా హాస్పిటల్ని 100 పడకల ఆసుపత్రిగా చేస్తామన్నారు వాగ్దానం చేసారు. వైయస్సార్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు 28 కోట్ల నిధులను మంజూరు చేసి 23 మంది డాక్టర్లను నియమించినప్పటికీ ఏరియా హాస్పిటల్లో ఎలాంటి అభివృద్ధి లేకపోవడం దుర్మార్గమైన అంశం అని ప్రజలు వాపోతున్నారు అన్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చీపురుపల్లి ఏరియా హాస్పిటల్కు జిల్లా హాస్పిటల్గా చెయ్యమని కోరినప్పటికీ ఇంతవరకు దాని ఊసే లేదు జిల్లా హాస్పిటల్ రాజాం వెళ్లే పరిస్థితి కనబడుతుంది అని ఆరోపించారు.చీపురుపల్లిలో జిల్లా హాస్పిటల్గా ఏర్పాటు అయితే స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావుకే ఘనత దక్కుతుంది ఈ విషయంలో బాధ్యత వహించాలని కోరుకుంటున్నాము అన్నారు. అదేవిధంగా తోటపల్లి కాలువ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే తోటపల్లి కాలువని పూర్తి చేస్తామని ఇక్కడ ప్రజలకి మాట ఇచ్చారు కనీసం తోటపల్లి పిల్ల కాలువలో పూడికలు కూడా తీసే పరిస్థితి లేదు అని విమర్శించారు. చీపురుపల్లి నియోజకవర్గంలో గరివిడి ఫెకర్ మూత పడడముతో కొన్ని వందల కుటుంబాలు రోడ్డు అయినప్పటికీ కూటమి పాలకులు ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే ఫేకర్ యాజమాన్యతో మాట్లాడి ఫేకర్ తెరిపించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చి ఇంతవరకు కనీసం ఆ ఊసు మెదపడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను పూర్తి చేయడంలో స్థానిక శాసనసభ్యులు కృషి జరుపుతారని ఎదురు చూసి మోసపోయామని వారు వాపోయారు. మీ పర్యటనలో నియోజకవర్గ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రజల సమస్యలు పరిష్కరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ పట్టణ అధ్యక్షులు పతివాడ రాజారావు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, ఎంపీటీసీలు రేగిడి రామదాసు, ముళ్ళు పైడ్రాజు కార్లశీ రామలింగాపురం వైసు సర్పంచ్ ఇప్పిలి రాము, సర్పంచ్ బాణాల శ్రీనివాసరావు సొసైటి మాజీ అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు, ప్రభాత్ కుమార్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోపాలు జరగకూడదు : శాసనసభ్యులు కిమిడి కళ వెంకటరావు



చీపురుపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఈ నెల 28న చీపురుపల్లి నియోజక వర్గం, చీపురుపల్లి మండలం, రాయవలస పంచాయతీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఎటువంటి లోపాలు జరగకూడదని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అధికారులకు సూచించారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించ నున్న స్థలాన్ని ఆయన అధికారుల బృందంత పరిశీలించారు. సీఎం ప్రోగ్రామర్ వెంకటేష్, విజయనగరం జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, శ్రీకాకుళం ఎస్పీ మహేశ్వర్ రెడ్డితో కలిసి సీఎం సభా ప్రాంగణాన్ని, ప్రజావేదికను, హెలిపాడ్ ఏర్పాటు చేయనున్న స్థలాలను వారు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భద్రతాపరంగా, ఏర్పాట్లు పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు పలు కీలక సూచనలు చేశారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు స్థానిక అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

స్థానిక డా.బి ఆర్.అంబేద్కర్ గురుకులంలో మార్చి 1న ఆదివారం 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 9.30 నుండి 11 గంటల వరకు, అలాగే జూనియర్ ఇంటర్మీడియట్ 12.00 నుండి 1.30 వరకు, అదే విధంగా జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఐఐటీ, నీట్ కోర్సు ప్రవేశ పరీక్ష అదే రోజు మధ్యాహ్నం 3.00 నుండి 4.30 వరకు జరుగుతుందని నెల్లిమర్ల గురుకుల పాఠ శాల ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు. కావున వారికి సంబంధించిన హాల్ టికెట్స్ ఎపిబిఆర్ఎఐఎస్.జిఓవి.ఇన్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక గంటముందుగానే పరీక్ష హాల్ కి హాజరు కావాలని సూచించారు. నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్స్ మాత్రమే వాడాలని సూచించారు. జెల్ పెన్నులు వినియోగించరాదని అన్నారు. సంబంధిత విద్యార్థి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తప్పని సరిగా తీసుకు రావాలని ప్రిన్సిపాల్ ఉషారాణి తెలియజేశారు.

## చింతలవలసలో ఆడ దూడలప్రదర్శన

దత్తిరాజేరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భ ధారణ జనిత ఆడ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో ఎస్.చింతలవలస గ్రామం లో గురువారం నిర్వహించారు. జిల్లా పశు గణాభివృద్ధి వైద్యులు డాక్టర్ జగదీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలవలస గ్రామాన్ని మిగతా గ్రామాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు ముఖ్యంగా పోటీలో 52 ఆడ దూడలు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మెరుగైన ఆడపెయ్యలను ప్రథమ ద్వితీయ తృతీయ బహు మతులను అందజేశారు ప్రథమ బహుమతి బొత్స తిరుపతికి ద్వితీయకంది రమణ తృతీయగెద్ద పెంటమ్మ గ్రామ పెద్దలు, మాజీ ఎంపీపీ మీసాల గ్రామ పెద్దలు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మిగతా ఉన్న రైతులకు ప్రోత్సాహకాలు అందించడం జరిగిందన్నారు ఆడ పెయ్యలు పుట్టడమే ధ్యేయంగా గ్రామంలో ఇకనుంచి ఆడపెయ్యలు పుట్టే విధంగా ఇంజక్షన్లు వేయించు కోవాలని గ్రామంలో ఉన్న రైతులు పాడి పరిశ్రమలో ముందుండాలని రైతులకు తెలిపారు ఈ ఏడాది పశువుల శాఖ సహాయ సహకారాలు మా గ్రామానికి అందించాలని రైతులు కోరారు ఆదేవిధంగా రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సలహాలు సూచన రైతులకు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పశువైద్య సిబ్బంది అల్లి గణపతి రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన పి.ఎం. శ్రీ పథకం నోడల్ అధికారి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలను పీఎం శ్రీ పథకం కేంద్ర నోడల్ అధికారి నీరజ్ కుమార్ గాయగి గురువారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను, పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పిఎల్ ల్యాబ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, పాల్ ల్యాబ్లను పరిశీలించారు. ల్యాబ్లలో ఉన్న సదుపాయాలను, పరికరాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాస విధానంపై ఆరా తీశారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభపై ప్రశంసలు తెలిపారు. పి.ఎం. శ్రీ పథకం కింద పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పాఠశాల అభివృద్ధికి, వసతి గృహ సదుపాయాల మెరుగుదలకు సమర్థవంతంగా వినియోగించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ జె. పద్మలత ను అభినందించారు.అనంతరం వసతి గృహాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని రుచి చూసి భోజనం నాణ్యత చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి యు. మాణిక్యం నాయుడు , సర్వ శిక్ష ఎ.పి.సి దా .ఎ. రామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంలో మండల విద్యా శాఖాధికారి యు.సూర్యనారాయణ మూర్తి పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు..

## నిన్న కురిసిన వర్షాలు గాను 130 ఎకరాలు పంట నాశనం - వ్యవసాయ అధికారి అమర శివ

రామభద్రపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



నిన్న కురిసిన అకాల వర్షం, గాలులకు గాను రామభద్రపురం మండలంలో పరిధిలో ఉన్న గ్రామాలు అరికాతోట, రామ భద్రపురం, ఇట్ల మామిడిపల్లి, నర్సాపురం, తరపురం వివిధ గ్రామంలో, ఉన్న మొక్కజొన్న పంట పడిపోవడం, నేలకు వొర గడం జరిగినది. ప్రాథమిక నష్ట వివరాలను జిల్లా అధికారులకు అందజేయడం జరిగినది. ప్రాథమికంగా సుమారు 130 ఎకరా ల్లో పంట నష్టం జరిగినది. నోటికి అందవాలిసిన కూడు నెలమాట్టమ్ అయ్యిందని రైతులు బోరున విలపి స్తున్నారు. అప్పులు చేసి పంట పండించే రైతులకు అప్పే మిగిలింది రైతు కన్నీటిని ప్రభుత్వం ఆదుకోవాలని మొరపెట్టుచున్నారు పడిపోయిన పంటలను రైతు సేవా కేంద్ర సిబ్బంది క్షేత్ర సందర్శన చేస్తున్నారు. క్షేత్ర సందర్శనలో పి.వెంకటరమణ, రైతు సేవా కేంద్ర సిబ్బంది బి రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ఏపి మోడల్ స్కూల్ను సందర్శించిన నీరజ్ కుమార్ గోయగి

భోగాపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఈ రోజు భోగాపురం గ్రామంలో పీఎంశ్రీలో ఉన్న ఎపి మోడల్ స్కూల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన సెంట్రల్ నోడల్ ఆఫీసర్ నీరజ్ కుమార్ గోయగి సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, ప్రత్యేకంగా లాబ్స్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆటస్థలాలు, ఎండీఎం హాస్టల్ వసతులను పరిశీలించారు. పదవతరగతి పిల్లలతో చర్చించారు. అలాగే పాల్ ల్యాబ్, పనితీరును చూసారు. అటల్ ల్యాబ్లో పిల్లలు తయారు చేసిన వర్కింగ్ మోడల్స్ను స్వయంగా పరిశీలించారు. పాఠశాలను పిల్లలు ముస్తాబు చేసిన తీరుకు, పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, ప్రిన్సిపల్ పనితీరును చూసి మిక్కిలి హర్షం వ్యక్తం చేసారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో లోటుపాట్లు, అవసరాల గూర్చి అడిగి తెలుసుకున్నారు, విద్యార్థుల నైపుణ్యాలు అన్ని విభాగాల్లోని అభివృద్ధి చెందాలని విలువైన సూచనలు చేసారు. విద్యాశాఖ ఆర్జే డి.విజయ భాస్కర్, విజయనగరం జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్ష ఏపిసి రామారావు మరియు విద్యాశాఖకు సంబంధించిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 118 మంది రైతుల 140 ఎకరాల మొక్కజొన్న పంటనష్టం

### మండల వ్యవసాయ అధికారి కె.శిరీషా

సాలూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



సాలూరు మండంలో ఈమధ్య కురిసిన అకాలవర్షం కారణంగా మొక్కజొన్న పంట భారీగా నష్టపోయిందని మండల వ్యవసాయ అధికారి శిరీషా విలేకరులకు తెలిపారు.ఆమె గురువారం తెలియజేసిన వివరాల ప్రకారం శివరాంపురం ఇంకా పెదబోరంద అలాగే సాలూరు అర్బన్-2 రైతుసేవ కేంద్రం పరిధిలో సుమారు 118 మంది రైతులకు సంబంధించిన 140 ఎకరాల మొక్కజొన్న పంట నష్టపోయినట్టు గుర్తించామన్నారు. అలాగే ప్రాథమిక అంచనా వేసి పంట పొలాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని క్లారిటీ ఇచ్చారు.ఆయా గ్రామాల రైతులు అలాగే వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజరాజేశ్వరి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలంలోని దేవుని నెలివాడ గ్రామంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి 11వ వార్షికోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు గమిడి కోటేశ్వరరావు, లెంక రామసత్యనారాయణ దంపతులు శత కుండాత్మక చండీహోమంతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, జిల్లా టిడిపి అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, సువ్వాడ రవిశేఖర్, మజ్జి సిరి సహస్ర తో పాటు టిడిపి స్థానిక నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, కోటపాటి తిరుపతిరావు, పద్మలత, తాడ్డి సత్యనారాయణ పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## మొక్కుబడిగా ఉపాధి ప్రజావేదిక సభలు

గరివిడి ఫిబ్రవరి,26 ప్రభాతవార్త

ఉపాధిహామీ పథకంకి సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభ లు మొక్కుబడి సాగుతున్నాయి. క్షేత్ర స్థాయిలో జరిగిన వాస్తవ పరిస్థితులను లోతుగా పరిశీలించే దాఖలాలు కన్పించడం లేదన్న వ్యాఖ్యానాలు బాహాటంగా వినిపిస్తునే ఉన్నాయి. సిబ్బంది చెప్పింది ఉన్నతాధికారులు రాసుకోవడం, క్షేత్ర స్థాయి సిబ్బంది కి సున్నితంగా మందలించి చేతులు దులుపు కోవడానికే పరిమితం అవుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. అలాగే క్షేత్ర స్థాయిలో జరిగిన అవినీతి, అక్రమాలు, వేతన దారుల సమస్యలు పై ప్రజా వేదిక లో ప్రజా ప్రతినిధులు ప్రశ్నించక మౌనం వహిస్తున్నారన్న ఆక్షేపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏడాది పాటు నిర్వహించిన 1488 పనులకు 27 కోట్ల,36 లక్షల,48 వేల 796 రూపాయలు ఖర్చు చేశారు. ఆయా పనుల నిర్వహణ కై 30 పంచాయతీ ల పరిధి లో 17 హెబిటేషన్లలో ఏ మేరకు పనులు జరిగాయి, ఎంత వ్యయం జరిగిందన్న దానిపై క్షేత్ర స్థాయి లో గ్రామ సభలు నిర్వహించి నివేదికలు ప్రజా వేదికలో ఉన్నతాధికారులకి వెల్లడించే సిబ్బంది ఆయా పనుల్లో లోపాలు లోటుపాట్లు, అవినీతి, అక్రమాలు,పై ప్రశ్నించాల్సిన ప్రజా ప్రతినిధులు మౌనం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే లోపాలు పై ఉన్నతాధికారులు సిబ్బంది చెప్పింది రాసుకోవడానికే పరిమితం అయితే సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడం ఎందుకు దండగ అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 17 హెబిటేషన్ లలోనూ లోపాలు ప్రజా వేదిక సభ లో డుమా పి డి సమక్షంచ లోనే సాక్షాత్కరించాయి. ఫీల్డ్ అసిస్టెంట్ ల నిర్లక్ష్యం, వేతన దారులు రాకుండా మస్తర్లు వేయడం, వేతన దారులు కి వేతనాలు అందాల్సిన మేరకు అందక పోవడం, పనులకు సంబంధించి కొలతల్లో తేడాలు, మస్తర్లులో లోపాలు, అవినీతి అక్రమాలు రాజ్యమేలినా , అనేక అంశాల్లో లొసుగులు చోటుచేసుకున్నప్పటికి ప్రజా వేధిక కార్యక్రమం మమ అనిపించి చేతులు దులుపు కున్నారన్నది వాస్తవమని బాహాటంగా ఆరోపణలు వ్యక్త మవుతున్నాయి. ఉన్నతాధికారులు ఎం జి ఆర్ ఎన్ ఆర్ జి ఎస్ పనుల పై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తే ప్రభుత్వ ధనం వృథా కాకుండా నిరోధించే అవకాశం ఉంటుంది. మొక్కుబడి ప్రజా వేదిక లు నిర్వహించడం వలన సమయం వృధా ని అరికట్టే అవకాశం ఉంటుంది.

## ఫిట్నెస్ లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవు :ఎం వి ఐ ఇన్స్పెక్టర్ ప్రసాద్

మక్కువ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



పార్వతిపురం మన్యం జిల్లా రవాణా శాఖ అధికారి టి దుర్గా ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మక్కువ మండల కేంద్రంలో సాలూరు రవాణా శాఖ అధికారి జేవిఎస్ఎస్ ప్రసాద్ వాహనదారులకు స్పెషల్ డ్రైవ్ గురువారం నిర్వహించారు. వాహనదారులు విధిగా టాక్స్లు పెండింగ్ లేకుండా చూడాలని ఫిట్నెస్ పర్మిట్ ఇన్సూరెన్స్ వాహనానికి అవసరమాకు అన్ని రికార్డులను ఉంచుకోవాలని వాహనదారులకు ఆయన సూచించారు. ఫిట్నెస్ లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామని వాహనదారులందరూ తప్పక నిబంధనలు పాటించాలన్నారు. మక్కువ లో ట్రాక్టర్లను పరిశీలించి డ్రైవర్ల లైసెన్సులను వాహనాల ఫిట్నెస్ లను ఆయన పరిశీలించారు. ఈయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయకపోతే రద్దు చేయడానికి వెనుకాడబోము

### -మండల స్పెషలాఫీసర్ ప్రశాంత్ కుమార్

రామభద్రపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



రామభద్రపురం మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ కోరారు. మండల పరిధిలోని కోటశిరాంగ్రామంలో గురువారం హౌసింగ్ లబ్దిదారులతో మాట్లాడారు. ఈ ఇళ్లు మంజూరు చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఈ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిన వారికి పాత గ్రాంటుతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బీసీలకు రూ.50వేలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.70వేల వంతున అందిస్తుందని, ఈ అవకాశాన్ని హౌసింగ్ లబ్దిదారులు వినియోగించుకోవాలని కోరారు. ఉగాదిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయకపోతే లబ్దిదారులుకు నోటీసులు ఇచ్చి రద్దు చేస్తామని హెచ్చరించారు. మండలంలో స ఎమారు 307 ఇళ్లు అసంపూర్తిగా ఉన్నట్టు గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం. రత్నం, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి క్రింద యువకుడు అనుమాన స్పద మృతి

లక్క వరపు కోట ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలో ఎల్ కోట ఖాసా పేట రహదారి మధ్య లో గల వంతెన క్రింద నీటిలో ఒక వ్యక్తి మృతి చెంది వున్నా ఘటన గురువారం వెలుగు చూసింది పోలీసులు అందించిన సమాచారం ప్రకారం మృతి చెందిన యువకుడు వేపాడ మండలం గుడివాడ గ్రామం కి చెందిన జి కిషోర్ గా లభించిన ఆధారాలు ప్రకారం తెలిసింది అని ఇతని వయసు 19 ఏళ్ళు ఉంటుంది అని ఇతను మృతి చెందిన చోట పల్సర్ ద్విచక్ర వాహనం కూడా పడి ఉండడం తో ఇది హత్యా లేక ప్రమాదామా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం తెలుపుతాము అని ఎల్ కోట ఎస్ ఐ నవీన్ ప డాల్ విలేకరులకు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## క్లస్టర్ వారీగా పన్నులు వసూలు చేయండి : డిఎల్డివో రమేష్ రామన్

మక్కువ ఫిబ్రవరి 26 ప్రభాత వార్త



మండల కేంద్రంలో పన్నులు వసూళ్లు త్వరితగతిన వసూళ్లు చేయాలని డి ఎల్ డి ఓ రమేష్ రామన్ సిబ్బందికి సూచించారు. సచివాలయాల క్లస్టర్ల వారీగా ప్రతి పన్నును వసూలు చేయాలని స్థానిక ఈవో బెహరా శ్రీనివాస్ కు ఆయన గురువారం ఆదేశించారు. ఇప్పటివరకు వసూలు అయిన పన్నును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈవో డి ఎల్ డి ఓ కు వివరిస్తూ మొత్తం ఏరియర్స్ తో కలిపి 15 లక్షల వరకు ఉందని ఇప్పటివరకు సుమారు 7 లక్షల వరకు వసూ చేశామని ఆయనకు తెలిపారు. ఇంకా వసూలు కానటువంటి ఫిబ్రవరి మొదటి వారంలోగా వసూలు చేయమని ఆయన ఆదేశించారు. అంతరం వెంకట భైరపురం సచివాలయాన్ని ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి వినియోగంపై ఉక్కుపాదం: కలెక్టర్ ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. గురువారం జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమీక్షా సమా వేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖలతో జాయింటు ఆపరేషను నిర్వహించాలని అన్నారు. బస్సు, రైల్వే స్టేషన్ లలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలు రవాణా, విక్రయం, సరఫరా చేసేవారికి కఠిన శిక్షలు పడేలా బలమైన ఆధారాలు సేకరించాలన్నారు. గంజాయి విక్రయించినా, వినియోగించినా బెయిల్ రాకుండా బైండోవర్ కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గుట్కా, సిగరెట్లను పిల్లలకు అమ్మితే ఆయా దుకాణాలను మూసి వేయడమే కాకుండా దుకాణదారుడి పైన కేసులు నమోదు చేయాలన్నారు. అలాగే నాటు సారా ఎక్కడైనా తయారు చేసిన లేదా వినియోగిస్తున్నట్టు తెలిస్తే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. రవాణా శాఖ గంజాయి రవాణాపై ఎలాంటి చర్యలు చేపట్టిందో కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అలాగే ప్రతీ పాఠశాల, కళాశాలల్లో పిల్లలకు మత్తు పదార్ధాల వినియోగం, బాల్య వివాహాలపై, బాల కార్మికులపై క్విజ్ పోటీలను నిర్వహించాలని జిల్లా విద్యా శాఖాధికారిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో పని చేసే శానిటేషన్ సిబ్బందికి ఎక్కడైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలేసులకు సమాచారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పావని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పట్టణంలో వాహనదారుడు హెల్మెట్ వాడకం, మైనర్ డ్రైవింగ్ పై అవగాహనా కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతీ ఒక్కరు గంజాయి రహిత జిల్లాగా అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 70ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం

దత్తిరాజేరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలోని 70 ఎకరాల్లో అకాలవర్షం ఈదురు గాలులకు 70ఎకరాలో మొక్కజొన్న పంట రైతులకు నష్టం జరిగినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి యమ్ లీలాకృష్ణ పోరలి గ్రామ వ్యవసాయ సహాయకులు కూర్మా రావు అన్నారు గురువారం వ్యవసాయ అధికారి గోవిందమ్మ గ్రామ వ్యవసాయ నాయకులు రైతులుతో కలిసి నష్టం జరిగినమొక్కజొన్న పంటను పరిశీలించారు. పోరలి 22 మంది రైతులువి 19 ఎకరాలు సరైవలస నలుగు రైతులకు గాని రెండు ఎకరాలు దాస్ పేట 14 రైతులకు 12 ఎకరాలు భూపాల రాజపురం .మూడు ఎకరాలు బలభద్రరాజాపురం రెండు ఎకరాలు దత్తి కొత్తవలస మరడా శ్రీ రైతు సేవ కేంద్రంలో ఉన్న గ్రామాల్లో కూడా మొక్కజొన్న పంట నష్టం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



కురుపాం, ఫిబ్రవరి 26ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు హామీలు వెంటనే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మర్రాపు మహేష్ అన్నారు. గురువారం కురుపాం తాలూకా కార్యక్రమం వద్ద రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. పలు సమస్యలు తో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ జయకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకుల జగదీశ్వరరావు మండల నాయకులు, ఉపాధ్యాలు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి : ప్రత్యేక అధికారి

లక్కవరపుకోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలం లో వేసవి దృష్ట్యా అన్ని గ్రామాలలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బంది తలెత్త కుండా తగిన చర్యలు తీసుకోవాలి అని ఎల్ కోట మండల ప్రత్యేక అధికారి జి సత్యన్నారాయణ అధికారులకు సూచించారు గురువారం ఎంపీడీఓ ఆఫీస్లో అయన మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డ్రింకింగ్ వాటర్, శానిటేషన్, యూఎస్ ఎఫ్ సర్వే, అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు అందరు అధికారులు సమన్వయంతో పని చేసి ఎటువంటి సమస్య లు లేకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు ప్రభుత్వ పధకాల అమలకి సంబందించిన సర్వే లు వేగం గా పూర్తి చేయాలి అన్నారు చందులూరు గ్రామంలోని సచివాలయంను సందర్శించి రికార్డులు పరిశీలించి అక్కడి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అల్లు భాస్కరరావు ఏంఈఒ కూర్మారావు ఇంచార్జి తహసీల్దార్ టీ రమేష్ మిగిలిన శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ : ఎన్. విజయగీత



సాలూరు పిబ్రవరి 26 ప్రభాతవార్త

ఏపీఎస్ఆర్టీసీ సాలూరు డిపోను జోన్-1 వి.జెడ్.ఎం ఎస్.విజయగీత సందర్శించారని డిపో మేనేజర్ పి.ఆచారి స్థానిక విలేకరులు తెలిపారు. ఆయన గురువారం తెలియజేసిన వివరాలు ప్రకారం డిపోలో ఉన్న అన్ని విభాగాలు గ్యారేజ్, ట్రాఫిక్, పర్సనల్, అకౌంట్స్ సంబంధించిన సెక్షన్లను,రికార్డులను పరిశీలన చేశారన్నారు.అంతేకాకుండా బస్ కాంప్లెక్స్ అలాగే పాచిపెంట బస్ స్టేషన్ వద్ద లోకల్ టెండర్స్ ద్వారా కమర్షియల్ గా షాపులు పెట్టుకొనుటకు అవకాశం కల్పించాలని పలు సూచనలు చేశారన్నారు.డిప్యూటీ సిటిఎం (ఓఅండ్ సి) సత్యనారాయణ, డిపీటీవో శ్రీనివాసరావు,డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్ క్విజ్ పోటీల విజేత గరుగుబిల్లి జడ్పిహెచ్ఎస్



మెరకముడిదాం, పిబ్రవరి 26 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ క్విజ్ పోటీల్లో గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్ మరియు టి ధర్మ శ్రీను, గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఆదినారాయణమూర్తి, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పనిని నాణ్యతగా చేద్దాం !



ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం ఎలా అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు.

✦ ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నవేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అనిపిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం. ✦ మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి. ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు. ✦ ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితో సమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు. మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి.

## ముఖం అందంగా ఉండాలంటే ..



ముఖం అందంగా ఉండాలంటే పార్లర్ల వద్దకే వెళ్లాల్సిన పనిలేదు. మన ఇంట్లో దొరికే వాటితోనే చక్కటి నిగారింపును సొంతం చేసుకోవచ్చు. పైగా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అందుకోసం ముఖంపై కాస్త శ్రద్ధ పెట్టి ఇంట్లో ఉంటే సహజసిద్ధమైన వాటిని అప్లై చేసి మచ్చలేని చందమామలా ఉండే ముఖాన్ని సొంతం చేసుకుండి. అందుకు ఈ సింపుల్ రెమిడీస్‌ని ఫాలోకండి. ● రోజూ పెదవులకు కాస్తంత మీగడ రాసిన సున్నితంగా మర్దన చేస్తే పదవులు పగడలకుండా గులాబీ రేకుల్లా మెరుస్తాయి. ● ముఖాన్ని రోజుకు రెండు మూడుసార్లు గోరువెచ్చటి నీటితో కడుక్కుని పొడి టబల్‌తో చక్కగా తుడిచేస్తే మొటిమల వంటివిరావు. ● లేత కొబ్బరిని మెత్తగా మెదిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని, ఆరిన తర్వాత కడిగేసుకుంటూ ఉండాలి. ఇలా చేస్తుంటే ముఖం చక్కగా అందంగా కనబడుతుంది. ●. రకరకాల షాంపూల బదులు కుంకుడు కాయరసం లేదా సీకాయ పొడితో తలస్నానం చేయడం వల్ల చుండ్రు, కేశ సంబంధమైన సమస్యలు రాకుండా జుట్టు ఆరోగ్యంగా నిగనిలాడుతుంది. ●. తల స్నానం పూర్తయిన తర్వాత, చివరి మగ్గు నీటిలో కొంచెం నిమ్మరసం కలిపి తలమీద పోసుకుంటే జుట్టు, చర్మ

# తన రచనల్ని లోక్ సభలో చదివి వినిపించారు !




**పెన్ను సరిగ్గా పట్టుకుని నాలుగు అక్షరాలు రాయలేదు. కానీ, ప్రేమ... కలలు... లక్ష్యాలు... ఇలా ఆమె కవితల్లో జాలువారే అంశాలెన్నో! నాలుగు అడుగులు వేయాలన్నా కష్టమే. అయితేనేం తన కలలకు రెక్కలు కట్టి, కావాల్సిన తీరాలకు తీసుకెళ్లగలదు. మాట సరిగ్గా రాదు... కానీ ఎంతోమందిలో స్థైర్యం నింపగలదు. వినయనా ఖురానా... స్ఫూర్తికి చిరునామా ఆమె!**

ప్రతి ఒక్కరికీ జీవితంలో సవాళ్లు ఉంటాయి కదా! నా విషయంలో మాత్రం జీవితమే సవాలు అంటుంది వినయన. అవును మరి నడవలేదు. చేతులతో ఏది సరిగ్గా పట్టుకోలేదు. అంతెందుకు, మాట కూడా స్పష్టంగా చెప్పలేదు. దీనికి తోడు జాలి చూపులు, ఈ అమ్మాయి ఎలా బతుకుతుంది? ఎవరు పెళ్లి చేసుకుంటారంటూ మాటలు. వినయనాకి సెరిబ్రల్ పాల్సీ అయితేనేం, అది నన్ను ఆపలేదు అంటుందీమె. వినయనది ఢిల్లీ. సెరిబ్రల్ పాల్సీ కారణంగానే కాళ్లు, చేతులూ, మాట సమస్యలు. చిన్నప్పుడు నడవడం అసాధ్యం అన్నారు డాక్టర్లు. అలాగని ప్రయత్నించకుండా ఉండలేక పోయాను. రోజూ గోడ కుర్చీ పట్టుకుని సాధన చేసేదాన్ని. ఇప్పటికీ అడుగులు వేయ గలను కానీ, ఎక్కువ దూరాలు నడవలేను. 11ఏళ్ల కష్టమది. అంటే... ప్రయత్నించే ఏదైనా మార్చొచ్చు అనేగా! కన్ను, చేయి సమన్వయం కష్టమే అయినా తినడం, తాగ డం, రాయడం ప్రయత్నిస్తుంటా. రాయడం కష్టమవుతోందని కంప్యూటర్ వాడినా... చాలా త్వరగా అలసిపోతుంటా. ఎందుకంటే వేళ్లతో సాధ్యం కాదని ముక్కునీ ఉపయోగిస్తే నొప్పికి తోడు కీబోర్డు మీద ఒక్కో అక్షరం చూసుకుని నొక్కడానికి చాలా సమయం తీసుకుంటుంది. దాంతో విపరీతంగా కోపమొచ్చేది. అయినా పట్టుదలగా కొనసాగిస్తా. అప్పుడే నా ఆలోచనలు, భావోద్వేగాలు ప్రపంచానికి తెలియజేయగలిగేది అనే వినయన... కవితలు, చిన్న కథలు బాగా రాస్తూ పేరు తెచ్చుకుంది. పుస్తకాలూ రాసింది. తన రచనల్ని లోక్ సభలోనూ చదివి వినిపించారు. టీవీ ద్వారా అవి అందరికీ చేరువైనప్పుడు సాధించా అనకుండట వినయన. ఆ క్షణం నిస్సహాయత ఆవరించింది. తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నా అనుకున్నప్పుడు మరో దెబ్బ. ఈసారి అనారోగ్యంతో మంచానికే పరిమితమైందామె. వినయనకి ఆ క్షణం నిస్సహాయత ఆవరించేసిందట. ఓఅప్పుడు తల్లి తనకు అండగా నిలిచింది. తన ఆలోచనలకు అక్షర రూపమిచ్చింది. ఈ స్థితిలోనూ చదువుని ఆపలేదు వినయన. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ, ఎంఏ, ఇంగ్లిష్‌లో ఎంఫిల్ పూర్తి చేసింది. తన కాళ్లమీద తను నిలబడాలను కుంది. ఉద్యోగానికి ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు మీరొక్కరే వచ్చారా? ఈ లోపం నుంచి బయట పడగలరా? సాయం లేకుండా పనులు చేయగలరా? జీతం తక్కువైనా పర్లేదు కదా? వంటి ప్రశ్నలు అడుగుతుంటారు. ప్రతి ఒక్కరూ నా అంగవైకల్యాన్ని చూసేవారు తప్ప నా సామర్థ్యాలను కాదు. అయితే ఇది నా ఒక్కదాని సమస్యే కాదు, నాలాంటి చాలామందికి అర్థమైంది అనే వినయన తరవాత లైఫ్ కోచ్‌గా మారింది. అందరిలోనూ ఆత్మవిశ్వాసం నింపడమే కాదు. తనలాంటి వాళ్లకి ధైర్యమిస్తోంది. యూనిసెఫ్ నుంచి ఆహ్వానం, అక్కడ ప్రసంగించింది. రాష్ట్రపతి ప్రత్యేకంగా తనని పిలిపించుకుని మరీ మాట్లాడారు. ఢిల్లీ యూనివర్సిటీలో గెస్ట్ లెక్చరర్‌గా పనిచేస్తోంది. ఎంతోమందికి మెంటారింగ్ చేస్తోంది. సోషల్ మీడియా ద్వారా స్ఫూర్తిని నింపుతుంది. ఈ అవార్డులూ రాష్ట్రపతి ప్రత్యేకంగా తనని పిలిపించుకుని మరి మాట్లాడారు. అందుకుంది. అవును పెన్ను పట్టుకోలేను. ఏకదాటిగా మాట్లాడలేను. అయితేనేం, నాకంటూ ఆలోచనలున్నాయి. సృజనాత్మకత ఉంది. అంతకుమించి నాపై నాకు నమ్మకం, సాధించాలన్న తపన ఉంది. నిజానికి ఎవరికైనా ఇవి చాలు... కోరుకున్నదేదైనా సాధించొచ్చు. నేను చెప్పేదీ ఇదే నాంటోన్న వినయన అందరికీ స్ఫూర్తిదాయకమే అంటే కాదనగలమా?

## చిన్న వయస్సులో పీఠాధిపతి

శృంగేరీ 34వ పీఠాధిపతి చంద్రశేఖర భారతీ తీర్థ మహాస్వామి. కర్ణాటకలోని శృంగేరీ వాస్తవ్యులు గోపాలశాస్త్రీ, లక్ష్మమ్మ దంపతుల 14వ సంతానం చంద్రశేఖర భారతీస్వామి. అసలు పేరు నరసింహ శాస్త్రి, మిగిలిన 13 మంది అనారోగ్యంతో బాల్యదశలోనే చనిపోయారు. ఈ బాలుడైనా బతికితే చాలనుకున్న తల్లిదండ్రులు.. తాము పెంచకుండా శృంగేరీ మఠాధిపతి శ్రీ కంఠశాస్త్రికి అప్పజెప్పారు. అతడు చిన్నతనంలోనే దైవంపట్ల అపార భక్తితో ఉంటూ ఎక్కువ సమయం దేవాలయంలోనే ఏకాంతంగా గడిపేవాడు. శృంగేరీలో విద్యనభ్యసిస్తున్న ఆ బాలుడిపై అప్పటి పీఠాధిపతి సచ్చిదానంద శివాభినవ నృసింహ భారతీ స్వామి దృష్టి పడింది. ఆయన సూచన మేరకు శృంగేరీ పీఠం నిర్వహిస్తున్నారు వేద పాఠశాలలో చేర్చారు. అక్కడ వేదాధ్యయనం పూర్తయిన తర్వాత, తర్క, మీమాంస శాస్త్రాలు అభ్యసించేందుకు వారి ఆధ్వర్యంలో బెంగళూరు వేద పాఠశాలకు పంపారు. అతడి అపార తెలివితేటలను గుర్తించిన పీఠాధిపతి తదుపరి ఉత్తరాదికారిగా నియమించాలని నిర్ణయించారు. ఈలోగా పీఠాధిపతి సచ్చిదానంద శివాభినవ నృసింహభారతీ స్వామి తమకి నిర్యాణ కాలం సమీపిస్తున్నదని గ్రహించారు. వెంటనే నరసింహ శాస్త్రిని బెంగళూరు నుంచి తీసుకురమ్మని వర్తమానం పంపారు. ఆయన వచ్చేలోగా ఉత్తరాధికారిగా నియ మిస్తున్నట్లు మైసూర్ మహారాజుకు, తల్లిదండ్రులకు, పీఠంలోని మఠాధిపతికి సమాచారం ఇచ్చారు. బతికివున్న ఒక్కగానొక్క కొడుకును దైవ సేవకు అంకితం చేయడం తల్లిదండ్రులకు బాధకలిగిం చినా వ్యతిరేకించలేదు. నరసింహ భారతీ తీర్థ స్వామి పొందారు. ఆయన అంత కుముందే తన నిర్ణయం వెల్లడిం చినందున సమస్య ఉత్పన్నం కాలేదు.

## తినేటప్పుడు ఫోన్ చూస్తున్నారా..



ఈ రోజుల్లో చాలామంది తల్లులు పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తుంటారు.క్రమంగా ఈ అలవాటే వ్యసనంగా మారి, వారిలో కొన్ని రకాల మానసిక సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ✦ అదే పనిగా ఫోన్‌చూస్తుండడం వల్ల కళ్లు బలహీనంగా మారతాయి.రెటీనాపై ప్రభావం పడి, చిన్నవయసులోనే దృష్టిలోపాలు వచ్చే అవకాశం ఉంది. ఫోన్‌చూస్తూ తింటుంటేసరిగ్గా నమలకుండా తొందరగా మింగేస్తుంటారు పిల్లలు.దానివల్లఆహారం తేలిగ్గా జీర్ణమవదు. తద్వారాగ్యాస్, మలబద్ధకం, కడుపుబ్బరం వంట సమస్యలు తలెత్తుతాయి. ✦ పిల్లలు ఫోన్ చూస్తూ తినడం వల్ల ప్లేట్‌లో ఏముందో కూడా అంతగా పట్టించరుకోరు. అవసరానికి మించి తింటుంటారు. దీని వల్ల ఊబకాయంవచ్చే ముప్పంది. ఎప్పుడైనా పిల్లలు ఏం తింటున్నాం. ఎంత తింటున్నా అన్న స్పృహతో తిన్నప్పుడే వారు ఆరోగ్యంగా ఎదుగుతారు. లేదంటే ఫోన్ మాయలో పడి చుట్టూ ఏం జరుగుతున్నా పట్టనట్లు ఉంటారు.ఎవరితోనూ కలవడానికి ఒప్పుకోరు. ఈ అలవాటు మంచిది కాదు. ఇదే కొనసాగితే భవిష్యత్తులోనూ ఒంటరితనాన్నే కోరుకుంటారు. అందుకే భోజనం చేసేటప్పుడు కుటుంబం మొత్తంకలిసి తినేలా చూసుకోండి.

## బొప్పాయి కూట్



**కావల్సిన పదార్థాలు:** సగం పండిన బొప్పాయి ఒకటి కందిపప్పు: చిన్న కప్పుధనియాలు: ఒక టేబుల్ స్పూన్‌పచ్చి కొబ్బరి: కొద్దిగా జీలకర్ర: అర స్పూనుమిరియాలు: అర స్పూను పల్లీలు: అర కప్పుఎండు మిరపకాయలు: నాలుగైదుఆవాలు: అర స్పూనుఇంగువ: చిటికెడునూనె: నాలుగు టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి తగినంత.

**తయారీ :** ముందుకు బొప్పయిని చెక్కు తీసి చిన్న చిన్న ముక్కలుగా తరుక్కోవాలి. పల్లీలను వేయించి పక్కకు పెట్టుకోవాలి. పప్పును ఉడికించుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్‌లో పచ్చికొబ్బరి, ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండు మిరపకాయలు, వేయించిన పల్లీలు వేసి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. దీంతోపాటు నాలుగైదు బొప్పాయి ముక్కల్ని కూడా మిక్సీ తిప్పుకొని ఆ ముద్దను పక్కకు పెట్టుకోవాలి. బాణట్లో కొద్దిగా నూనె వేసి తరిగిన బొప్పాయి ముక్కలు వేసి కొద్దిగా నీళ్ల చల్లి మూత పెట్టి మగ్గనివ్వాలి. తర్వాత ఇందాక పట్టి పెట్టుకున్న మసాలా ముద్ద, పసుపు, సరిపడా ఉప్పు, ఉడికించి పెట్టుకున్న పప్పుతో పాటు ఒక గ్లాసుడు దాకా నీళ్ల పోసి బాగా మరగనివ్వాలి. చివర్లో జీలకర్ర, ఆవాలతో ఇంగువ పోపు వేస్తే కర్ణాటక స్టయిల్ బొప్పాయి కూట్ సిద్ధమైపోతుంది.

# నాగార్జున శోభు మిహిరా విజువల్ ల్యాబ్స్



హాలీవుడ్ టెక్నాలజీ ఫిల్మ్ డిజైన్‌తో కలిసి స్థాపించిన A M మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీని లాంచ్ చేసిన ఎస్.ఎస్ రాజమౌళిఅన్నపూర్ణ స్టూడియోస్‌లో భారతీయ సినీ పరిశ్రమకు కొత్త అధ్యాయం ప్రారంభ మైంది. దేశంలో అత్యాధునిక మోషన్ క్యాప్చర్ సదుపాయాన్ని ఆవిష్కరిస్తూ, భారతీయ సినిమాల సృజనాత్మకతకు, సాంకేతికతకు కొత్త దిశను చూపింది. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్, విజనరీ ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ స్థాపించిన మిహిరా విజువల్ ల్యాబ్స్ కలిసి ఏర్పాటు చేసిన ఈ ఫెసిలిటీకి A M MoCap Lab అని పేరు పెట్టారు. హాలీవుడ్‌లో ప్రముఖ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ భాగస్వామి అయిన Animatrik Film Design ఈ ల్యాబ్‌కు సాంకేతిక శక్తిని అందించింది. ఫిబ్రవరి 20న ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా ఈ ఫెసిలిటీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహేష్ బాబు, ప్రియాంక చోప్రా జోనాస్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కు తున్న తన కొత్త చిత్రం 'వారణాసి'లో కీలక సన్నివేశాలను ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో చిత్రీకరించినట్టు ఆయన వెల్లడించారు.

# 'సన్ ఆఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత, హీరో సాయి సింహాద్రి..



సాయి సింహాద్రి సైన్మా బ్యానర్ మీద సాయి సింహాద్రి హీరోగా, నిర్మాతగా చేసిన చిత్రం 'సన్ ఆఫ్'. ఈ మూవీని బత్తుల సతీష్ తెరకెక్కించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27న రిలీజ్ చేయబోతో న్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మాత, నటుడు అశోక్ కుమార్, రామ సత్య నారాయణ రాజు, లైన్ వెంకట్, కన్నా రవి, రామకృష్ణ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో....నిర్మాత, హీరో సాయి సింహాద్రి మాట్లాడుతూ.. ..'సతీష్ గారు సన్ ఆఫ్ కథను నాకు చెప్పినప్పుడు షాక్ అయ్యాను. ఆయన చెప్పిన కథను విన్న తరువాత నా జీవితంలో జరిగినట్టుగానే ఉంది కదా అని అనిపించింది. యదార్థ ఘటనలతో ఈ మూవీని తెరకెక్కించారని కూడా చెప్పుకోవచ్చు. ..నటుడు, నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ.. .. సన్ ఆఫ్ టైటిల్ చాలా బాగుంది. అందరికీ కనెక్ట్ అవుతుంది. తండ్రీ కొడుకుల సెంటిమెంట్‌తో సినిమా ఉంటుందని టైటిల్ చూస్తేనే తెలుస్తోంది. అన్నారు... డిస్ట్రిబ్యూటర్ శోభా రాణి మాట్లాడుతూ.. .. సాయి సింహాద్రి సన్ ఆఫ్ రిలీజ్ విషయంలో ఇబ్బంది పడ్డాడు. ఆ టైంలో సింహాద్రి నా వద్దకు వచ్చాడు. ఐదు థియేటర్లో రిలీజ్ చేస్తే చాలు అని సింహాద్రి అన్నాడు. కానీ ఇప్పుడు ఈ చిత్రాన్ని 300 థియేటర్లలో విడుదల చేస్తున్నాం.

## తెర







# వాళ్లిద్దరూ... ఒక్కటయ్యారు!

### ఉదయ్‌పూర్‌లో వైభవంగా విజయ్ దేవరకొండ-రష్మికల వివాహం

మన టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ అలాగే నేషనల్ క్రష్ రష్మిక మందన్నల వివాహం రోజు సినీ వర్గాలు ఇంకా సోషల్ మీడియాలో హడావుడి జరుగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఈ ఫిబ్రవరి 26 ఉదయం ఎట్టకేలకి ఈ జంట భార్యాభర్తలుగా ఒక్కటయ్యారు. అయితే ఈ వార్తలు బయటకి వచ్చేసాయి.చిన్న లీక్ కూడా బయటకి రాకపోవడంతో వారి పెళ్లిలో ఆనంద క్షణాలు చూడాలని ఎదురు చూస్తున్న వారికి మరింత సస్పెన్స్‌గా మారింది. కానీ ఫైనల్‌గా విజయ్ దేవరకొండ తమ పెళ్లిలో మధుర క్షణాలని పంచుకున్నాడు. రష్మికతో కలిసి ఏడడుగులు నడిచిన ఆ ఎమోషనల్ మూమెంట్స్‌ని సోషల్ మీడియాలో పంచుకోవడంతో అభిమానులు మరింత ఎమోషన్ అవుతున్నారు. ఇక ఈ ఫోటోలలో ఇద్దరి నడుమ భావోద్వేగం కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీనితో ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి.

# 'వృషకర్మ' ఫస్ట్ గ్లింప్స్ మార్చి 5న రిలీజ్



తండేల్ బ్లాక్ బస్టర్ విజయంతో అద్భుతంగా సాగుతున్న యువ సామ్రాట్ నాగ చైతన్య, తన తొలి బ్లాక్‌బస్టర్ ఖవిరూపాక్షఖతో ఆకట్టుకున్న ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండుతో కలిసి ప్రతిష్టాత్మక మిథికల్ థ్రిల్లర్ ఖవృషకర్మఖ చేస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఖీజుదిది, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి, బాపినీడు ఈ ప్రాజెక్ట్‌ను సమర్పిస్తున్నారు. బిహైండ్ ది సీన్ వీడియోలు, ఫస్ట్ లుక్ తో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. గ్లింప్స్ వృషకర్మ ఆధ్యాత్మిక ప్రపంచంలోకి మొదటి స్నీక్ పీక్ ఇవ్వడానికి మార్చి 5న విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నాగ చైతన్య ఒక చీకటి గుహలో నిలబడి, పైనుండి దూసుకు వస్తున్న పదునైన కాంతి కిరణాలతో తడిసి ముద్దవుతున్నట్లు కనిపిస్తోంది. అతని కండలు తిరిగిన శరీరం, ఇంటెన్స్ లుక్ అద్భుతంగా వుంది. నడుముకు కట్టుకున్న క్లైంబింగ్ గేర్, చేతిలో ఉన్న తవ్వే ఆయుధం అతని పాత్ర ఎంత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లిందో సూచిస్తున్నాయి. చుట్టూ ఉన్న రాళ్లు, తాళ్లు, అసమానమైన భూభాగం ఈ కథలో అడ్వెంచర్, థ్రిల్ స్థాయిని మరింత పెంచుతున్నాయి.ఈ పాత్ర కోసం నాగ చైతన్య మ్యాసీవ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రా, రగ్గడ్ లుక్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని, అనేక థ్రిల్లింగ్ స్టంట్స్ ను స్వయంగా చేస్తున్నారు. దర్శకుడు కార్తిక్ దండు తన బ్లాక్‌బస్టర్ డెబ్యూ తర్వాత వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకుని, వృషకర్మను మరింత ఇమర్సివ్‌గా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ వివీ తీసుకుంటున్నారు.

# 'హేబల్‌వంత్' చిత్రం బ్రేక్ ఈవెన్ సాధించింది



ప్రామి సింగ్ కథా నాయకుడు సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'హే బల్‌వంత్'. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడి యోస్ పతాకంపై బి.నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసు కొచ్చారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల అభినందనలతో పాటు, విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకపోతుంది. నిర్మాత బి.నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ మా బ్యానర్‌లో వచ్చిన తొలి సక్సెస్ ఇది. చూసిన ప్రతి ఒక్కరూ ఎంతో సంతృప్తి చెందారు. ఓ మంచి సినిమా తీశానని అభినందించారు. కొన్ని థియేటర్స్‌కి వెళ్లి నేను ఆడియన్స్ మధ్యలో సినిమా చూశాను. సినిమా ను అందరూ ఎంతగానో ఎంజాయ్ చేస్తు న్నారు. దర్శకుడు గోపీ అచ్చెర మాట్లాడుతూ ఈ మూవీ చూసిన అందరూ ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. హీరోయిన్ శివానీ నాగారం మాట్లాడుతూ ఈ సినిమాకు విజయం అందించిన ప్రేక్షకులకు కృత జ్ఞతలు. సుహాస్ మాట్లాడుతూ అంబాజీ పేట సినిమా తరువాత నా సినిమాల కలెక్షన్లు మినిమమ్ నెంబర్లు కూడా కనబడకపోవడంతో భయమేసింది. వంశీ నందిపాటి మాట్లాడుతూ చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాకు బ్రేక్ ఈవెన్ కావడం నాకు ఎంతో హ్యాపీనెస్ ఇచ్చే విషయం.

# 'విష్ణు విన్యాసం' ష్యూర్ షాట్ హిట్: శ్రీవిష్ణు



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసర్గో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం, విష్ణు విన్యాసం సినిమా మొదలవడానికి మొదటి కారణం చారి గారు. ఆయన ద్వారానే మారుతి పరిచయమయ్యారు. కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. అలాగే మన నిర్మాతలు సుబ్రమణ్యం గారు సుమంత్ గారు సినిమాని అద్భుతంగా ప్రొడ్యూస్ చేశారు.హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా బ్యాక్ బోన్ నిర్మాతలు.



## ఘనంగా కుంకుమ పూజలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
డబ్బూరి వీధి దక్షిణ కాళికా మాత మందిరం మూడవ వార్షికోత్సవం పంచముఖ ఆంజనేయ విగ్రహప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశేష పూజలు హోమాలు అభిషేకాలు నిర్వహించారు.

## విశ్రాంత డిప్యూటి తహశీల్దార్ రామారావు మృతి



ఆముదాలవలస, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)
డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన పొన్నాడ రామారావు (75) గుండెపోటుతో మరణించారు. మెట్టెక్కి వలస తన గృహములో బుధవారం రాత్రి గుండెపోటు రావడంతో ఒత్తిడికి లోనై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈయన జిల్లాలో పలు మండలాల్లో రెవిన్యూ ఉద్యోగిగా విధులు నిర్వహించారు. రెవిన్యూ సమస్యలపై మంచి పట్టు సాధించడంతో రెవెన్యూ సమస్యలను తీర్చిన ఉద్యోగిగా రామారావుకు ఉద్యోగ వర్గాల్లో మంచి గుర్తింపు పొందారు. ఈయనది మండలంలోని కణుగులవలస గ్రామానికి చెందిన వారు కావడంతో ఈయన మృతదేహాన్ని స్వగ్రామం కణుగులవలస తరలించారు. ఈ కార్యక్రమంలో బంధువులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలో టీడీపీ బలోపేతం



ఆమదాలవలస, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)
నియోజవర్గం స్థాయిలో టిడిపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆముదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. అమరావతిలోని తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నియోజవర్గ క్లస్టర్ ఇన్‌చార్జీలు రెండు రోజులు శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ శుక్రవారం పాల్గొని పలు సూచనలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, పార్టీ క్రమశిక్షణ, నాయకులు, కార్యకర్తల బాధ్యతలు వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని, ఆవశ్యకతను ఆయన బలంగా చెప్పారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకెళ్లే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. పార్టీపై నమ్మకంతో పనిచేసే గ్రామస్థాయి, మండల స్థాయి, మున్సిపల్ స్థాయి, జిల్లా స్థాయి నాయకులు మరియు కార్యకర్తలే రానున్న రోజుల్లో పార్టీకి బలమని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన సమిష్టి కృషి ద్వారానే తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయవచ్చని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, ఆనెపు రామకృష్ణ, అంబాళ్ళ రాంబాబు, కూన సత్యారావు, సనపల డిల్లేశ్వరరావు, చిగురుపల్లి రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

## మనిషి జీవనం సైన్సుతో ముడిపడి ఉంది



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త) :
మనిషి జీవనం సైన్సుతో ముడిపడి ఉందని మండల విద్యాశాఖాధికారి డి.గోవిందరావు అన్నారు. గురువారం మండలం హరిశ్చంద్రపురం జంక్షన్‌లోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేవలం విద్యార్థులకే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పిల్లలు ఏదైన ప్రశ్న వేస్తే సమాధానం చెప్పిన నాడే విద్యార్థి భవిష్యత్ బాగుంటుందని ఆయన అన్నారు. మనిషి జీవితం ముడిపడిఉన్న సైన్సుకు సంబందించిన పలు విషయాలను విద్యార్థులను అడిగి సమాధానం రాబట్టారు. మన పరిసర ప్రాంతాల్లో కూడా సైన్సు దాగి ఉందని గమనించాలన్నారు. పెద్దబమ్మిడి, నిమ్మాడకు చెందిన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు, హంసవాహిని, వంశధార పాఠశాలలకు చెందిన విద్యార్థులు 27 ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. నిమ్మాడ ఉన్నత పాఠశాలకు చెందిన సీనియర్స్ విభాగంలో మొదటి స్థానంలో నిలవగా, రెండో స్థానం సరస్వతి పాఠశాల, మూడో స్థానం వంశధార విద్యార్థులు నిలిచారు. జూనియర్ విభాగంలో హంసవాహిని పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, సరస్వతి పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ ప్రాజెక్టులకు న్యాయనిర్ణేతులుగా ప్రభుత్వ పాఠశాలకు చెందిన బలగ యర్రన్నాయుడు, కొత్తపల్లి సోమశేఖర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మాడ వైద్యులు డాక్టర్ జి.సురేష్, ఎత్తురాళ్ళపాడు సర్పంచ్ తలగాన గణపతి, ఉపాధ్యాయులు సనపల గుర్రయ్య, పాఠశాల కరస్పాండెంట్ చాప భవాని శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు గురువెళ్ళి అప్పన్న, ప్రిన్సిపాల్ టి.లక్ష్మణరావు, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్చి 2న విజయవాడలో మహా ధర్నా

### భారీగా తరలివచ్చి విజయవంతం చేయండి..సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇందిర



వీరఘట్టం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త
అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం మార్చి 2న విజయవాడలో జరిగే మహాధర్నా కార్యక్రమానికి భారీగా తరలివచ్చి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిర పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వీరఘట్టం మండలంలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు అందరూ విజయవాడ తరలి రావాలన్నారు. రాష్ట్రంలో పేద గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారు. కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడీ వేతనాలు తదితర సమస్యలు పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్ నెలలో 42 రోజులు పాటు చారిత్రక సమ్మె చేయటం జరిగిందన్నారు. 2024 జూలై నెలలో జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం మినిట్స్ కాపీ కూడా ఇచ్చింది. అయినా నేటికీ జీతాలు పెంచలేదు మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌గా అప్ గ్రేడ్ చేయడాన్ని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు సంతోషిస్తూనే మిగిలిన మినీలను మెయిన్‌గా మార్చాలని 2024లో గ్రాడ్యుయేట్ జీవో 8 ఇచ్చారు. నేటికీ సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం రూల్స్ రూపొందించలేదు. కావున అంగన్వాడీల సమస్యలు, పరిష్కారం కోసం అందరూ కలిసికట్టుగా రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.సింహాసనం. అంగన్వాడీలు లత, పద్మ, శ్రీలత, మాధవి పాల్గొన్నారు.

## కలెక్టర్ పిలుపుతో ముస్తాబు గ్రామంగా సిద్ధమైన ఇప్పగూడ

సీతంపేట ఫిబ్రవరి26 ప్రభాతవార్త

ప్రారంభోత్సవానికి రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం సీతంపేట మండలంలోని ఇప్పగూడ మరో ముస్తాబు గ్రామంగా సిద్ధమైంది. ప్రస్తుతం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. 'గ్రామ ముస్తాబు' పనుల్లో భాగంగా వీధులన్నీ శుభ్రం చేస్తూ, భవన ప్రారంభోత్సవానికి గ్రామస్థులు ఘనంగా ఏర్పాట్లను సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలువు, స్ఫూర్తి, ప్రోత్సాహం, ఆలోచనలతోనే ఆ గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ మేరకు ముస్తాబు గ్రామం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సవర తోట మోఖలింగం వారి బృందం నుంచి జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం అందింది. గ్రామంలో నూతనంగా నిర్మించిన సవర సాంస్కృతిక సామాజిక భవనాన్ని ప్రారంభించి, గ్రామస్థులను ఉద్దేశించి ప్రసంగించాలని వారు కోరారు. కలెక్టర్ స్ఫూర్తితో తమ గ్రామంలో ఇటువంటి అభివృద్ధి పనులు చేయగలుగుతున్నామని ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. తమ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే క్రమంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేసి, గ్రామంలో బహిరంగ మల, మూత్ర విసర్జన లేని వాతావరణానికి శ్రీకారం చుట్టినట్లు వారు వెల్లడించారు. ప్రకృతితో మమేకమై గ్రామాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం, పర్యావరణ హితమైన జీవనశైలిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్‌కు వివరించారు.



## హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణపై పిఓ అసంతృప్తి

సీతంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణపై ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఆయన పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలకు అనేక రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. వీటి ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుటకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో అన్ని మరుగుదొడ్లను పరిశీలించి మరింత శుభ్రంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి బోధిస్తున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. విద్యార్థుల సైన్సు ల్యాబ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంధాలయాన్ని పరిశీలించి విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమావాణి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఇవో ఆకస్మిక తనిఖీ

రణస్థలం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలోని పైడిభీమవరం మంచి నీటి ట్యాంకులను జిల్లా పరిషత్ సీఈవో డి.సత్యనారాయణ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ట్యాంకు క్లోరినేషన్, క్లీనింగ్ ఎప్పుడు చేశారని అడిగి తెలుసుకున్నారు. కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని, బీసీ హాస్టళ్లను పరిశీలించారు. అనంతరం కోష్ఠ గ్రామ పంచాయతీ పల్లె పేట గ్రామంలో సీ సీ రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్, ఏఈ రేవతి, పంచాయతీ కార్యదర్శులు బి.లక్ష్మణరావు, వి.చంద్రశేఖర్ మరియు సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## ఆధునికరించిన డీజీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన స్థానిక నాయకులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండ లం దండు గోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంను ఇటీవల డాక్టర్ రెడ్డీస్ వారి సౌజన్యంతో పూర్తిస్థాయి ఆధునీకరణ పనులు చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి లో వైద్య ఆరోగ్య సేవలను పూర్తిగా అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు పీహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ ఎం.విశ్వనాథ్ గంగాధర్ ఆహ్వానం మేరకు వాటిని పరిశీలించిన స్థానిక ప్రజా ప్రతినిధులు స్వయంగా ఆరోగ్య కేంద్రాన్ని గురువారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్శనలో స్థానిక నాయకులు ఆరంగి వసంతరావు, పొందల రామకృష్ణ, మార్పు నాగభూషణం, కోత సతీష్, అట్టాడ తిరుపతిరావు, కోత మధుసూదన్ రావు, చాట్ల అప్పలస్వామి, బెండి అరుణ్ కుమార్, బాలక కృష్ణరావు, బాలక చంద్రశేఖర రావు, హాస్పిటల్ సిబ్బంది, ఆశ వర్కర్లు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రోటీన్ వారోత్సవం

టెక్కలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త
తమ "ప్రోటీన్ వారోత్సవం" ప్రారంభంతో అమెజాన్ డాట్ ఇన్ భారతదేశపు వెల్ నెస్ విప్లవాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సంబరం చేయడానికి ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుంది. దేశంలో అత్యంత విశ్వసించిన బ్రాండ్స్ నుండి వే ప్రోటీన్, ప్లాంట్ మరియు ఈస్ట్ ఆధారిత ప్రోటీన్, సప్లిమెంట్లు, ప్రోటీన్ బార్స్ మరియు రెడీటుడ్రింక్ ఎంపికల్లో అగ్ర ఎంపికలపై 45 శాతం వరకు తగ్గింపును ఆనందించవచ్చు. మీరు ప్రొఫెషనల్ అథ్లెట్ కావచ్చు లేదా జీవనశైలి ఔత్సాహికులు కావచ్చు. అమెజాన్ డాట్ ఇన్ ప్రతి లక్ష్యం కోసం అనుగుణంగా ఉండే ఎంపికను రూపొందించింది. అంతర్జాతీయంగా ప్రశంశించబడిన వే ఐసోలేట్స్ మరియు దిగ్గజపు ఆప్టిమమ్ న్యూట్రిషన్ గోల్డ్ స్టాండర్డ్ వంటి మిశ్రమాలు నుండి లక్ష్యభరితమైన మాస్ గైనర్స్ వరకు, కష్టమర్లు ప్రతి ఫిట్ నెస్ లక్ష్యానికి సరిపోలే విస్తృతమైన ఉత్పత్తుల శ్రేణిని కనుగొనవచ్చును.

## జనసంద్రంలో మర్రిపాడు జామి యాత్ర

### ఎల్లమ్మను దర్శించుకున్న భక్తులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త
మండలంలో చిన్న మర్రిపాడులో భక్తుల కోర్కెలు తీర్చే జామి ఎల్లమ్మ యాత్రకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. దీంతో యాత్ర జనసంద్రమైంది. గురువారం జాతరకు ఉదయం నుండే మర్రిపాడు స్థానిక ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని జోగి సమర్పించారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న చివరి రోజు గురువారం జరిగిన యాత్రలో సుమారుగా 30 వేలమంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకున్నారని, ఎల్లమ్మతల్లి ఆలయం వద్ద మర్రిపాడు, చిన్న మర్రిపాడు, సెలగ పేట, కలింగ లేబర్ యూనియన్ ఈ జాతరను ఘనంగా నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. ఈ యాత్రకు జిల్లా నలుమూలల నుంచి యాత్రికులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు, యువకులు, లేబర్ యూనియన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రంగుల రాట్నం, జెయింట్ వీల్, ఎలక్ట్రానిక్ రైలు వచ్చిన యాత్రికులకు పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక బారికేడ్‌ల ద్వారా ప్రత్యేక లైన్లు కట్టారు. వచ్చిన భక్తులకు సత్యసాయి సేవా సమితి సభ్యులు మజ్జిగ వాటర్ ప్యాకెట్లను అందజేశారు. ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో విజేతలకు మాజీ పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు, మర్రిపాడు సర్పంచ్ ప్రతినిధి అట్టాడ రాంప్రసాద్ చేతుల మీదగా నగదు, షీల్డ్‌ను అందించారు. దర్శనానికి వచ్చిన యాత్రికులకు ఎటువంటి ఆవాంచనీయ ఘటనలు జరగకుండా టెక్కలి రూరల్ సిఐ శ్రీనివాసరావు, నౌపడ, సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు నారాయణస్వామి సింహాచలం గట్టి బందోబస్తు నిర్వహించారు.



# శ్రీకాకుళం వార్త



## అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష వాయిదా



పాతపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
పాతపట్నంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల ఖాళీ సీట్ల భర్తీకి సంబంధించి మార్చి 2న జరగాల్సిన ప్రవేశ పరీక్ష వాయిదా పడినట్లు ప్రిన్సిపల్ పి.పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుండి 10 తరగతుల బ్యాక్‌లాగ్ ప్రవేశ పరీక్షను మార్చి 8వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 5వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 1న (ఆదివారం) యధాతథంగా జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలని ప్రిన్సిపల్ పద్మావతి కోరారు.

## శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ ఆదాయం రూ.27 లక్షలు



రాజాం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త
రాజాం పట్టణంలో వెలిసి యున్న శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి 100వ జాతర అనంతరం హుండీలు లెక్కించగా సుమారు 27 లక్షలు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈ వో మాధవరావు తెలిపారు. మొక్కుబడి రూపంలో 1.75 లక్షలు, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ద్వారా 4.62 లక్షలు, శీఘ్ర దర్శనం టికెట్లు ద్వారా 3.42 లక్షలు, కానుకలు రూపంలో 1.78 లక్షలు, అద్దం భరణి రూపంలో 5 వేలు, ప్రసాదం రూపంలో 92 వేలు, హుండీ నుంచి వచ్చిన ఆదాయం 27.15 లక్షలు చేకూరిందని సూచించారు.

## పాఠశాలలో దేవాన్ష్ అక్షరాభ్యాస వేడుక



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త
మండలంలోని ఆరికివలస ప్రాథమిక పాఠశాలలో గురువారం ఒక చక్కని సేవా కార్యక్రమం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సాధు చిన్నారావు, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు దేవాన్ష్ అక్షరాభ్యాసం సందర్భంగా పాఠశాలలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు దేవాన్ష్ తల్లిదండ్రులు మిఠాయి, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. పిల్లల చదువుకు చేసే చిన్న సహాయం కూడా వారి భవిష్యత్తుకు పెద్ద బాట అవుతుంది. దేవాన్ష్ విద్యాభ్యాసం విజయవంతంగా సాగాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, సహ ఉపాధ్యాయురాలు హరిప్రియ, గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.

## అడ్డంగిలో పసుపు సాగుపై అవగాహన సదస్సు



కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
కొత్తూరు మండలం అడ్డంగి పంచాయతీలో వెలుగు అసోసి యేషన్ ఆధ్వర్యంలో పసుపు సాగుపై గిరిజన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ మరియు ఉద్యానవన శాఖ సమన్వయంతో రాబోయే ఖరీఫ్ సీజన్‌లో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో పసుపు సాగు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీతంపేట ఐటీడీఏ ఉద్యానవన అధికారి గణేష్ మాట్లాడుతూ, గిరిజన రైతుల అభివృద్ధి కోసం ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు. ముఖ్యంగా పసుపు సాగు చేసే రైతులకు 90 శాతం రాయితీపై విత్తనాలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. పసుపులో కొత్త రకాలైన రోమా మరియు సేలం రకాలను సాగు చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని, వీటిని మెట్టు మరియు కొండ ప్రాంతాలలో బోదుల పద్ధతిలో వేసుకోవడం వల్ల ఒక కేజీ విత్తనానికి సుమారు 10 కేజీల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. వీటితోపాటు రైతులకు అవసరమైన టార్పాలిన్లు, బ్యాటరీ స్ప్రేయర్లను కూడా అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ బి.సంజీవరావు మాట్లాడుతూ రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ ఆదాయాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు. విహెచ్ఏ దివాకర్, వెలుగు అసోసియేషన్ ఏరియా కోఆర్డినేటర్లు సవర ఆనందరావు, నారాయణ, రామకృష్ణ, వెంకటేష్, మహేష్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## అటవీ ఉత్పత్తులు అడ్వాన్స్ టెండర్ స్వీకరణ

సీతంపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:
గిరిజనుల నుంచి జిసిసి సేకరించిన అటవీ ఉత్పత్తులను అడ్వాన్స్ టెండర్ల ద్వారా అమ్మకాలు చేపట్టడానికి టెండర్ దారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పవర్ స్వప్నల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండ చీపుర్లు, కుంకుడుకాయలు, పసుపుకొమ్ములు, జీడిపిక్కలు జిసిసి ద్వారా అమ్మకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల టెండర్‌దారులు మార్చి 4 ఉదయం 10:30 గంటలకు ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో అడ్వాన్స్ స్టాండర్డు నిర్వహించడం జరుగుతుందన్నారు. తదుపరి వివరాల కోసం 8897223650 ఫోన్ నెంబర్‌కి సంప్రదించాలని అన్నారు.

27-02pg10.qxd OK:27-02pg10.qxd 1/1/02 7:52 AM Page 1



ఆట



# గెలిచి నిలిచారు!

## ధనాధన్ బ్యాటింగ్ ● జింబాబ్వేపై ఘనవిజయం ● సెమీస్ ఆశలు సజీవం



*గెలిస్తేనే నిలుస్తాం... ఇది టీమిండియాకు పక్కా తెలుసు. అందుకే జింబాబ్వేపై మూకుమ్మడిగా దాడి చేశారు. అభిషేక్ నుంచి మొదలుకుంటే సంజూ శాంమ్సన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ వరకు అందరిదీ హిట్టింగ్ మంత్ర. వచ్చిన వాళ్లు వచ్చినట్టే.. వచ్చిన బంతిని వచ్చినట్టే ఫోర్ లేదంటే సిక్స్.. ఏ బౌలర్‌ను వదల్లేదు. చూస్తుండగానే 250 ప్లస్... 17 ఫోర్లు మరో 17 సిక్స్‌లు.. బౌండరీల రూపంలోనే 170 రన్స్. ఇలా బాదితేనే ఉంటామన్నది తెలుసు కాబట్టి అందరూ తమ రోల్ చక్కగా పోషించారు. కొండంత లక్ష్యాన్ని జింబాబ్వేల ముందు ఉంచి వారికి ఉక్కిరిబిక్కిరి చేశారు. ప్లాన్ పక్కా వర్కవుట్ చేసి మెన్ ఇన్ బ్లూ అనుకున్నది సాధించారు. గెలిచి నిలిచారు. టీమిండియా ముందు సంచలనాల జింబాబ్వే పప్పులు ఉడకలేదు.*

**చెన్నై:** చావోరేవో పోరులో భారత జట్టు జూలు విదిల్చింది. టాపార్డర్ ఆకాశమే హద్దుగా చెలరేగి రికార్డు స్కోరందించగా..ఆ తర్వాత జింబాబ్వేను 184 రన్స్ బౌలర్లు కట్టడి చేశారు. 72 రన్స్‌తో నెగ్గి సెమీస్ ఆశలు సజీవం చేసుకుంది.

లక్ష్య ఛేదనలో జింబాబ్వే ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్(97 నాటౌట్), మరుమని(20)లు దూకుడుగా ఆరంభించారు. పవర్ ప్లేలో వీరిద్దరూ 40 రన్స్ చేశారు.అయితే.. అక్షర్ పటేల్ ఓవర్లో మరుమని షాట్ ఆడి ఇషాన్ చేతికి చిక్కాడు. కాసేపటికే డియన్ మైయర్స్(6)ను వరుణ్ చక్రవర్తి వెనక్కి పంపాడు.

అనంతరం కెప్టెన్ సికిందర్ రజా(31) జతగా బెన్నెట్ భారీ షాట్లు ఆడాడు. వీరిద్దరూ సిక్సర్లతో అలరిస్తూ అర్ధ శతకం భాగస్వామ్యం నెలకొల్పారు. రజాను అర్షదీప్ ఔట్ చేయగా.. మున్యోగా( 11), ముసెకివా(7)లు త్వరగానే పెవిలియన్ చేరారు. ఓవైపు వికెట్లు పడుతున్నా బెన్నెట్ మాత్రం తగ్గేదేలే అన్నట్టు చెలరేగి సెంచరీకి చేరువయ్యాడు. కానీ.. చివరి ఓవర్లో సిక్స్, ఫోర్ రావడంతో జింబాబ్వే 184కే పరిమితమైంది.

ఈ పరిస్థితుల్లో చివరి నాకౌట్ పోరు భారత్, కరీబియన్ జట్టుకు కీలకం కానుంది. గెలిచిన జట్టు ముందంజ వేస్తుంది.ఒకవేళ మ్యాచ్ రద్దైతే.. మెరుగైన రన్‌రేటుతో విండీస్ సెమీస్ చేరుతుంది.

**సంక్షిప్త స్కోర్లు**

**భారత్-256/4(20 ఓవర్లలో)** (అభిషేక్ 55, పాండ్య 50, తిలక్ 44, ఇషాన్ 38, సూర్య 33, సంజూ 24, సికిందర్ రజా 1/29)

**జింబాబ్వే-184/6 (20 ఓవర్లలో)** (బెన్నెట్ 97, సికిందర్ రజా 31, అర్షదీప్ 3/24, వరుణ్ 1/35, అక్షర్ 1/35, దూబె 1/46)

### హార్దిక్, తిలక్ విధ్వంసకర బ్యాటింగ్

టీమిండియా ఇన్నింగ్స్‌లో మరో హైలైట్ హార్దిక్ పాండ్యా(23 బంతుల్లో 50),తిలక్ వర్మ(16 బంతుల్లో 44) విధ్యంసకర బ్యాటింగ్. 172 రన్స్ వద్ద సూర్య అవుటైన తర్వాత హార్దిక్‌తో కలిసిన హైదరాబాదీ వస్తూనే బౌండరీతో ఖాతా తెరిచాడు. ఇద్దరూ పోటీపడుతున్నట్లుగా సిక్స్‌లు, బౌండరీలతో జింబాబ్వే బౌలర్లకు చుక్కలు చూపారు. ఎంతగా అంటే కేవలం 31 బంతుల్లోనే 81 పరుగుల మెరుపు భాగస్వామ్యం. ఫస్ట్ డౌన్ బదులు ఫోర్త్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్ మెరుపులు మెరిపించాడు. వీరిద్దరి ధాటికి 18 ఓవర్లో ముజర్బానీ 19 రన్స్,19వ ఓవర్లో గరవ 21 రన్స్, 20వ ఓవర్లో ఇవాన్స్ 15 రన్స్ ఇచ్చుకున్నారు. ఇవాన్స్ చివరి రెండు బంతులను హార్దిక్స్‌లుగా మలిచి హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. హార్ధిక్ రెండు ఫోర్లు, 4 సిక్స్‌లు బాదితే.. తిలక్ బ్యాట్ నుంచి మూడు ఫోర్లు, 4 సిక్స్‌లు వచ్చాయి. దీంతో భారత్ స్కోరు 250 మార్కు దాటింది.

### రైట్ టైమ్.. రైట్ పంచ్

విధ్వంసక ఓపెనర్ రైట్ టైమ్‌లో రైట్ పంచ్ ఇచ్చాడు. వరుసగా వైఫల్యాలకు చెక్ పెడుతూ ఎట్టకేలకు మునుపటి మెరుపులు మెరిపించాడు. రెండు ఓవర్ల వరకు అభిషేక్‌కు ఛాన్స్ ఇవ్వకుండానే సంజూ 23 రన్స్ చేశాడు. ఎట్టకేలకు మూడో ఓవర్‌లో బ్యాటింగ్ ఛాన్స్ వచ్చిన అభిషేక్.. మొదటి బంతిని డాట్‌గా ఆడాడు. ఆ వెంటనే ట్రాక్‌లోకి వచ్చి మపోసా బంతికి సిక్స్ బాదేశాడు. ఇక అక్కడి నుంచి అభి బ్యాటింగ్ టాప్ గేర్‌లోకి చేరింది. మధ్యలో లైఫ్ లైన్ తీసుకుని 30 బంతుల్లోనే నాలుగు ఫోర్లు మరో నాలుగు సిక్స్‌లతో 55 రన్స్ చేశాడు. సంజూతో ఫస్ట్ వికెట్‌కు 48 రన్స్, ఇషాన్ కిషన్‌తో సెకండ్ వికెట్‌కు 72 రన్స్, సూర్యతో మూడో వికెట్‌కు 30 రన్స్ జోడించాడు. అభిషేక్ దెబ్బకు మొదటి ఆరు ఓవర్లలో భారత్ ఖాతాలో 80 రన్స్ చేరితే.. 13వ ఓవర్‌కు 150 మార్కు దాటింది.

## సఫారీల గర్జన : విండీస్ చిత్తు



**అహ్మదాబాద్:** టీ20 ప్రపంచకప్‌లో సఫారీలు ఎదురులేకుండా కొనసాగుతున్నారు. సూపర్-8 గ్రూప్-1లో మరో ఘనవిజయం ఖాతాలో వేసుకుంది. తొలి మ్యాచ్‌లో టీమిండియాను 76పరుగులతో చిత్తుచేసిన దక్షిణాఫ్రికా...రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ భరత పట్టింది. ఏకంగా 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తద్వారా సెమీస్ బెర్త్ దాదాపు ఖాయం చేసుకుంది.జింబాబ్వేపై చెలరేగిన విండీస్ బ్యాటింగ్ సఫారీల బౌలింగ్ ముందు తేలిపోయింది.

విండీస్ ఉంచిన 177 పరుగుల లక్ష్యాన్ని సఫారీలు 16.1 ఓవర్లలోనే ఉఫ్ మనేశారు. ఇందుకోసం ఒకే ఒక వికెట్ కోల్పోయింది. ఓపెనర్లు మార్క్‌రమ్,డీకాక్ ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. తొలి ఓవర్‌నుంచే ఇద్దరూ విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. తొలి ఓవర్లో 11, రెండో ఓవర్లో 12 రన్స్.. ఇలా ఓవర్‌కు పదికి పైగా పరుగులు రాబట్టారు. సిక్స్‌లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ తొలి వికెట్‌కు 8 ఓవర్లలోనే 95 రన్స్ జోడించి విజయానికి బాటలు వేశారు.ఈ దశలో 24బంతుల్లో 47 రన్స్ చేసిన డీకాక్‌ను ఛేజ్ అవుట్ చేశాడు. క్రీజ్‌లోకి వచ్చిన రికల్టన్ కూడా జోరు చూపడడంతో పరుగులు వరదలా పారాయి.మరో 23 బంతులు ఉండగానే ఇద్దరూ విజయాన్ని అందించారు. ఈ క్రమంలో మార్క్‌రమ్ 82, రికల్టన్ 45 రన్స్‌తో అజేయంగా నిలిచారు.

అంతకుముందు విండీస్ ఇన్నింగ్స్‌ను బ్రాండెన్ కింగ్, షాయ్ హోప్ ధాటిగా ఆరంభించారు. రెండు ఓవర్లలోనే 29 రన్స్ చేశారు. రబడ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి కట్టడి చేశాడు. మొదట హోప్(16), ఆ తర్వాత హెట్‌మైర్(2)ను అవుట్ చేశాడు.వస్తూనే ఎంగిడి.. కింగ్స్(21)ను పెవలియన్ చేరాడు. ఆఓవర్ చివరి బంతికి ఛేజ్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. అదే ఊపులో పావెల్(9)ను కూడా తక్కువ పరుగులకే ఎంగిడి పెవిలియన్‌కు పంపాడు. మరోఎండ్‌లో బాచ్ కూడా వెంట వెంటనే రూథర్‌ఫోర్డ్(12), మాథ్యూ ఫోర్డ్(11)లను అవుట్ చేయడంతో వెస్టిండీస్83 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది.

కష్టాల్లో పడ్డ విండీస్‌ను జేసన్ హోల్డర్, రొమరియో షెపర్డ్ ఆదుకున్నారు. ఇద్దరూ ధనాధన్ ఇనింగ్స్ ఆడడంతో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 176 పరుగుల పటిష్టస్కోరు చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగిడి ఎంగిడి 3, రబాడ 2, బాచ్ 2 వికెట్లు పడగొట్టారు.

**సంక్షిప్త స్కోర్లు**

**వెస్టిండీస్-176/8(20 ఓవర్లలో)** (హోల్డర్ 49, షెపర్డ్ 52, బ్రాండన్‌కింగ్ 21, ఎంగిడి 3/30. రబాడ 2/22, బాచ్ 2/31);**దక్షిణాఫ్రికా- 177/1 (16.1 ఓవర్లలో)** (మార్క్‌రమ్ 82నాటౌట్, డీకాక్ 47, ర్యాన్ రికల్టన్ 45 నాటౌట్, ఛేజ్ 1/46

## రోనాల్డో మరో ఇన్నింగ్స్

**స్పెయిన్:** ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో... మరో క్లబ్‌కు యజమాని అయ్యాడు. స్పానిష్ క్లబ్ యుడ్ అల్మేరియాలో 25 శాతం వాటాను కొనుగోలు చేశాడు. ప్రస్తుతం ఈ క్లబ్ సౌదీ అరేబియా ఇన్వెస్టర్ల ఆధీనంలో ఉంది. 41 ఏళ్ల క్రిస్టియానో రోనాల్డో... 2022 నుంచి సౌదీ అరేబియాకు చెందిన అల్ నసర్ తరపున ఆడుతున్నాడు. అయిదుసార్లు ప్రతిష్టాత్మక బాలెన్ అందుకున్న రోనాల్డో... క్లబ్‌లో వాటాలు పెట్టడానికి ముందుకు వచ్చాడు. క్రిస్టియానో తమ క్లబ్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందని యుడ్ అల్మేరియా యజమాని పేర్కొన్నాడు. ప్రస్తుతం అల్మేరియా క్లబ్ స్పానిష్ సెకండ్ డివిజన్ టోర్నీలో మూడో స్థానం పొందింది.



## మయాంక్ అగర్వాల్ అజేయ సెంచరీ



**హుబ్లీ:** ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ ఫైనల్లో జమ్మూ కశ్మీర్ జోరు చూపుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 584పరుగుల భారీస్కోరు చేసిన జమ్మూ కశ్మీర్... ఆ తర్వాత కర్ణాటకు కట్టడి చేసింది. మయాంక్ అగర్వాల్ అజేయ శతకంతో మూడో రోజు ఆటముగిసేసరికి కర్ణాటక తొలి ఇనింగ్స్‌లో 5 వికెట్లకు 220 రన్స్ చేసింది. కర్ణాటక ఇంకా 364 పరుగులు వెనకబడి ఉంది. చేతిలో 5 వికెట్లు ఉన్నాయి.

ఓవర్ నైట్ స్కోరు ఆరు వికెట్లకు 527 పరుగులతో మూడోరోజు ఆటకొనసాగించిన జమ్మూ కశ్మీర్ మిగతా 4 వికెట్లకు 47 పరుగులు జోడించింది. 584 పరుగుల భారీ స్కోరు వద్ద ఆలౌటైంది. సాహిల్ లోత్రా అర్ధసెంచరీతో రాణించగా,యుధీవర్ వేగంగా 30 రన్స్ చేశాడు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ 5వికెట్లు పడగొట్టాడు.

తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక ఆరంభంలో తడబడింది. లంచ్‌కు ముందు రాహుల్ వికెట్ కోల్పోయిన కర్ణాటక.. టీవిరామానికి మరో మూడు వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ పడిక్కల్(11) నిరాశపరచగా, కరుణ్ నాయర్, స్మరణ్ డకౌట్‌లుగా వెనుదిరిగారు. దీంతో 57 రన్స్‌కే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. టీ తర్వాత మయాంక్ జోరు చూపాడు. తనే ఎక్కువగా బ్యాటిగ్ చేస్తూ శ్రేయాస్ గోయల్(27) తో కలిసి 5వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం, కృతిక్ కృష్ణ (27)తో కలిసి 6వ వికెట్‌కు అజేయంగా 58రన్స్ జోడించాడు.ఈ క్రమంలో శతకం పూర్తి చేసిన మయాంక్ 130 పరుగులతో అజయంగా క్రీజ్‌లో ఉన్నాడు. జమ్మూ కశ్మీర్ బౌలర్లలో అకిబ్ నబీ 3 వికెట్లు పడగొట్టాడు.

# వాణిజ్యం

## రూ.7400 తగ్గిన వెండి

### రూ.1300 సడలిన పసిడి ధరలు




**ముంబయి, ఫిబ్రవరి 26:** బంగారం వెండిధరలు స్వల్పంగా తగ్గి కస్టమర్లకు ఊరటనిచ్చాయి. కిలో వెండిధరలు రూ.7400 తగ్గి రూ.2.70 లక్షలకు చేరితో బంగారం ధరలు కూడా పదిగ్రాములకు రూ.1300 తగ్గి రూ.1.62 లక్షల రూపాయలకు చేరింది. అఖిలభారత సరాఫా అసోసియేషన్ వివరాలను చూస్తే వెండిధరలు 3శాతం తగ్గి రూ.2,70,500కి చేరాయి. అంతకుముందురోజు కిలో ఒక్కింటికి రూ.2,77,900గా నడిచింది. బంగారంధరలు 99.9శాతం స్వచ్ఛత కలిగిన బంగారం రూ.1300 తగ్గింది. అంటే ఒకటిశాతం క్షీణించి పదిగ్రాములు రూ.1,62,900కి చేరింది. అంతకుముందురోజు మార్కెట్లలో పదిగ్రాములు రూ.1,64,200గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ ధరలు వెండి 1.91 డాలర్లు క్షీణించి ఔన్స్ ఒక్కింటికి 87.28 డాలర్లుగా నిలిచింది. అలాగే బంగారం కూడా ఔన్స్ ఒక్కింటికి 5176.21 డాలర్లుగా కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీనపరడిన ధోరణులు స్వల్పంగా లాభాల స్వీకరణలతో ధరలు కొంతమేర తగ్గాయి. ఈ వారంలోనే ఒకదశలో ధరలు మూడువారాల గరిష్టాన్ని కూడా చేరాయి. ఇక 22 క్యారెట్ల బంగారందరలు పదిగ్రాములు రూ.1,47,600గా కొనసాగాయి. రూ.800 మార్పు కనిపించింది. చెన్నైలో రూ.1,49,200గాను, ముంబయిలో 1,47,600గాను కొనసాగితే 24 కేరట్ల బంగారం చెన్నైలో 1,62,770 గాను కొనసాగాయి. ఇక హైదరాబాద్‌లో అయితే 24 కేరట్ల బంగారం రూ.1,61,020గాను, 22 కేరట్ల ధరలు 1,47,600గాను కొనసాగాయి.



## ఇడి ముందు హాజరయిన అనిల్ అంబాని

### మరోవైపు ఇల్లు, ఆఫీసుల్లో సిబిఐ సోదాలు

**ముంబయి, ఫిబ్రవరి 26:** రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి కష్టాలు ముదురుతున్నాయి. మనీలాండరింగ్, బ్యాంక్ లోన్ల మోసం కేసులో గురువారం ఆయన ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. సరిగ్గా ఒకరోజు ముందే ముంబైలోని ఆయన విలాసవంతమైన నివాసం అబోడ్‌ను ఈడీ జప్తు చేయడం గమనార్హం. ముంబైలోని పాలి హిల్ ప్రాంతంలో ఉన్న 17 అంతస్తుల ఈ భవనం విలువ సుమారు రూ.3,716 కోట్లు ఉంటుందని అంచనా. రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) సంస్థకు సంబంధించిన బ్యాంక్ రుణాల మళ్లింపు, నిధుల దుర్వినియోగం ఆరోపణలపై 66 ఏళ్ల అనిల్ అంబానీని అధికారులు రెండో విడత విచారించారు. ఒకప్పుడు ప్రపంచ కుబేరులలో ఒకరిగా ఉన్న అనిల్ అంబానీ, గత రెండు దశాబ్దాలుగా తన వ్యాపార సామ్రాజ్యంలో వరుస నష్టాలను ఎదుర్కొంటున్నారు. విద్యుత్ నుండి రక్షణ రంగం వరకు విస్తరించిన ఆయన వ్యాపారాలు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నిఘాలో ఉన్నాయి. తాజాగా ఈడీ జరిపిన ఈ ఆస్తుల అటాచ్‌మెంట్ మరియు సుదీర్ఘ విచారణ పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముకేశ్ అంబానీ తమ్ముడిగా అందరికీ తెలిసిన అనిల్ ఇప్పుడు తన ఉనికిని కాపాడుకునేందుకు న్యాయపరమైన పోరాటం చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి చర్యలు ఎలా ఉంటాయనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. ఇదిలా ఉండగా సిబిఐ అధికారులు అనిల్‌అంబాని ఇల్లు, హెడ్డాఫీసు, ఇతర కార్యా లయాలన్నింటిలోనూ తనిఖీలుచేసారు. బ్యాంక్ ఆఫ్ బరోడాను మోసంచేసారని 2223.17 కోట్లు రుణాలు ఎగవేసారన్న అభియోగాలపై సిబిఐ కేసునమోదుచేసిన సంగతి తెలిసిందే.

## ట్రేడింగ్ ఆసాంతం ఒడిదుడుకులే!

### స్వల్ప నష్టాలతో సరిపెట్టుకున్న సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, ఫిబ్రవరి 26:** రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనైన స్టాక్ మార్కెట్లు చివరికి నిలకడగా ముగిశాయి. హెల్త్‌కేర్, పీఎస్‌యూ బ్యాంకుల షేర్లు లాభపడగా, మీడియా, ఎఫ్‌ఎంసీజీ షేర్లు నష్టాలను చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బెంచ్‌మార్క్ నిఫ్టీ 14.05 పాయింట్ల స్వల్ప లాభంతో 25,496.55 వద్ద స్థిరపడింది. మరోవైపు, సెన్సెక్స్ 27.46 పాయింట్లు నష్టపోయి 82,248.61 వద్ద ముగిసింది. రంగాల వారీగా చూస్తే, హెల్త్‌కేర్ రంగం మార్కెట్‌లో మంచి పనితీరు కనబరిచింది. నిఫ్టీ హెల్త్‌కేర్ ఇండెక్స్ 1.24 శాతం, నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ 1.08 శాతం మేర లాభపడ్డాయి. పిఎస్‌యు బ్యాంకుల షేర్లలో సానుకూల ధోరణి కనిపించింది. అయితే మీడియా, ఎఫ్‌ఎంసీజీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీ మీడియా ఇండెక్స్ 0.68 శాతం, నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ ఇండెక్స్ 0.16 శాతం మేర నష్టపోయాయి. బీఈఎల్, సన్ ఫార్మా, అదానీ పోర్ట్స్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడగా, ట్రెంట్, పవర్ గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బ్రాడర్ మార్కెట్లు కూడా మిశ్రమంగానే ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.58 శాతం క్షీణించగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఫ్లాట్‌గా 0.01 శాతం నష్టంతో ముగిసింది. మరోవైపు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్‌ఐఐ), దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐ) మార్కెట్లకు అండగా నిలిచారు. ఫిబ్రవరి 25న ఎఫ్‌ఐఐలు రూ. 3,024.50 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయగా, డీఐఐలు రూ. 3,639.97 కోట్ల విలువైన ఈక్విటీలను కొన్నారు. మార్కెట్ పరిమిత శ్రేణిలో కదలాడిందని, హెల్త్‌కేర్ వంటి డిఫెన్సివ్ రంగాలలో మాత్రమే ఎంపిక చేసిన కొనుగోళ్లు జరిగాయని విశ్లేషకులు తెలిపారు. అంతర్జాతీయ సానుకూల సంకేతాలతో మార్కెట్ ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ, అధిక స్థాయిలలో లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయని పేర్కొన్నారు. టెక్నికల్‌గా నిఫ్టీ 25,700 స్థాయిని గట్టిగా దాటితేనే మార్కెట్ గమనంలో మార్పు వస్తుందని, అంతవరకు 25,400 మద్దతుగా ఉన్నంతకాలం దిగువ స్థాయిలలో కొనుగోళ్లు కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## యెస్ బ్యాంకులో కస్టమర్ల క్రెడిట్ కార్డు డేటా చోరీ!

ముంబయి, ఫిబ్రవరి 26: ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో డేటా లీక్, మోసపూరిత లావాదేవీలు పెరుగుతున్నాయి. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో ప్రభుత్వ అకౌంట్లలో నగదు అక్రమ బదిలీ ఉదంతం మరవకముందే మరో ప్రైవేట్ బ్యాంకులో అనధికారిక లావాదేవీలు జరిగినట్లు వెలుగుచూసింది. బుక్ మైఫారెక్స్ తో కలిసి యెస్ బ్యాంక్




జారీ చేసిన ఫారెక్స్ కార్డుల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు బ్యాంక్ గుర్తించింది. కస్టమర్ల సీవీవీ చోరీ చేసి అనధికారికంగా ట్రాన్సాక్షన్లు చేసినట్లు బ్యాంక్ ప్రకటించింది. ఈ ఘటనపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరణ కోరినట్లు తేలింది. యెస్ బ్యాంకు జారీ చేసిన మల్టీ కరెన్సీ ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులను ఉపయోగించి దాదాపు 2,80,000 డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.2.35 కోట్లు విలువైన ట్రాన్సాక్షన్లు జరిగినట్లు బ్యాంక్ గుర్తించింది. ఐదువేల మంది కస్టమర్లకు చెందిన కార్డుల వివరాలను ఉపయోగించి ఈ ట్రాన్సాక్షన్లు జరిగినట్లు ఎక్స్చేంజీలకు సమాచారం ఇచ్చింది. లాటిన్ అమెరికా దేశం నుంచి ఫిబ్రవరి 24వ తేదీ ఉదయం 3.30 నుంచి 8.30 గంటల వరకు 15 మర్చంట్ అకౌంట్ల నుంచి ఈ ట్రాన్సాక్షన్లు జరిగాయి. ఆ దేశంలో ఇకామర్స్ ట్రాన్సాక్షన్లకు 2ఫ్యాక్టర్ అథెంటికేషన్ లేకపోవడం ఈ మోసానికి మూల కారణమని తెలిపింది. మోసం ఘటన వెలుగు చూసిన వెంటనే లాటిన్ అమెరికా దేశం నుంచి ఇకామర్స్ ట్రాన్సాక్షన్లు జరగకుండా యెస్ బ్యాంక్ నిలిపివేసింది. ఆపై కూడా అనధికార ట్రాన్సాక్షన్ల కోసం 688 ప్రయత్నాలు జరిగినట్లు యెస్ బ్యాంక్ తెలిపింది. మోసానికి గురైన కస్టమర్లకు ఎలాంటి ఆర్థిక నష్టం ఉండబోదని తెలిపింది. బ్లాక్ చేసిన కార్డుల స్థానంలో కొత్త ఫారెక్స్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపింది.




## విమాన ప్రయాణీకులకు డిజిసిఎ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** విమాన ప్రయాణికులుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉపశమనం కల్పించింది. విమాన టికెట్ రద్దు నిబంధనలను సవరించింది. టికెట్ రీఫండ్, మార్పులకు సంబంధించి ఈ రూల్స్ ఎయిర్ ఫ్లైయర్స్‌కు ఎంతో ఊరటనివ్వనున్నాయి. విమాన ప్రయాణీకులు ఇప్పుడు టికెట్ బుకింగ్ చేసిన 48 గంటలలోపు అదనపు ఛార్జీలు చెల్లించకుండా వారి టిక్కెట్లను రద్దు చేసుకోవచ్చు లేదా సవరించవచ్చు. బుకింగ్ చేసిన 24 గంటల్లోపు ఏదైనా తప్పు జరిగితే, ప్రయాణికుడు తన పేరును సరిదిద్దుకోవడానికి విమానయాన సంస్థకు అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ సౌకర్యం విమానయాన సంస్థ వెబ్‌సైట్ నుంచి నేరుగా టికెట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. ఒక వేళ ప్రయాణికుడు ట్రావెట్ ఏజెంట్ లేదా మేక్‌మై ట్రిప్, ఈజీమైట్రిప్ వంటి థర్డ్ పార్టీ పోర్టల్స్ ద్వారా బుక్ చేసుకున్నా, రీఫండ్ ఇచ్చే బాధ్యత విమాన సంస్థలదే అని, ఎందుకంటే వీరు విమానయాన సంస్థ ప్రతినిధులుగా పనిచేస్తున్నారని డీజీసీఏ కొత్త రూల్స్‌లో పేర్కొంది. ఈ రీఫండ్ 14 వర్కింగ్ డేస్‌లో పూర్తి చేయాలని చెప్పింది.

## వచ్చే యేడాది భారత్ వృద్ధిరేటు 7.2%

### ఎర్నెస్ట్ అండ్ యంగ్ అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ స్థూలదేశీయోత్పత్తి అంటే జిడిపి వృద్ధిరేటు వచ్చే ఆర్థికసంవత్సరంలో 6.8 నుంచి 7.2శాతానికి పెరుగుతుందని ఎర్నెస్ట్ ఎంగ్ ఎకానమీ వాచ్‌నివేదిక విడుదలచేసింది. వికసిత్‌భారత్ లక్ష్యాలు 2047కల్లా సాధించేదిశగా భారత్ జిడిపి ప్రగతిబాటలోకి వెళుతుందని, పన్నులు జిడిపి నిష్పత్తిని పెంచుకోవాలనిచూస్తోంది. పన్నులరంగంలో తెచ్చిన సంస్కరణల కారణంగా ప్రత్యక్ష, పరోక్షపన్నుల వసూళ్లు ఈసారి భారీగా పెరగనున్నట్లు అంచనా. భారత్ వివిధ దేశాలతో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు మరింత దోహదంచేస్తాయని, భారత వాస్తవ జిడిపి వృద్ధి వచ్చే ఏడాది అంటే 2027 ఆర్థికసంవత్సరంలో 6.8 నుంచి 7.2శాతంగా ఉంటుందని ఈవై ఇండియా ప్రధాన పాలసీ అడ్వయిజర్ డికె శ్రీవాస్తవ అన్నారు. కేంద్ర స్థూల పనున రాబడులు బడ్జెట్ అంచనాలకంటే కొంత తగ్గేటట్లు కనిపిస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.